ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 72 పేజీలు : 10+4 వెల : 6.50

సినిమా షూటింగ్‌లో గాయపడిన సంజయ్‌దత్ 5లో

వచ్చే వారమే బైడెన్, సునాక్ భేటీ

| సిఎంలు | (రూ. కోట్లలో) |
|---|---|
| జగన్ | రూ.510 |
| పెమా ఖండూ | రూ.163 |
| పట్నాయక్ | రూ.63 |
| కెసిఆర్ | రూ.23 |
| నితీష్‌కుమార్ | రూ.3 |
| కేజ్రీవాల్ | రూ. 3 |
| ఆదిత్యనాథ్ | రూ.1 |
| విజయన్ | రూ.1 |
| మమత | 15 లక్షలు |

## సంపన్న సిఎంలలో జగన్ టాప్!




### దేశంలో 30 మంది సిఎంల ఆస్తులు వెల్లడించిన ఎడిఆర్
### 30లో 29 మంది కోటీశ్వరులు
### 13 మందిపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** దేశంలోని అత్యంత సంపనన్న ముఖ్యమంత్రుల్లో ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నంబర్‌వన్‌స్థానంలో నిలిచారు. ఆయన ఆస్తుల విలువ 510 కోట్లుగా ఉంది. అసోసియేషన్ ≫2


భారీగా ఎగసిపడుతున్న మంటలు

## ఆత్మీయ సమ్మేళనంలో అపశ్రుతి

### బాణాసంచా పేలుడులో ప్రమాదం
### సిలిండర్ పేలి ఇద్దరు మృతి
### ఏడుగురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం
### దుర్ఘటనపై సిఎం దిగ్భ్రాంతి
### మృతులకు రూ 10లక్షలు, క్షతగాత్రులకు రూ. 2లక్షలు పరిహారం
### మృతదేహాలతో సిపిఎం, సిపిఐ నేతల ఆందోళన

**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 12:** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం చీమలపాడులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాల్లో భాగంగా బుధవారం ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములు ≫2



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

# అన్నిటిలో రాష్ట్రం మేటి

### పెద్ద రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉంది
### దేశం కోసం చివరి దాకా పోరాడి లక్ష్యాన్ని చేరుకుంటాం
### ఎల్‌బి స్టేడియంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో సిఎం కెసిఆర్


హైదరాబాద్‌లో బుధవారం ప్రభుత్వం నిర్వహించిన ఇఫ్తార్ విందులో చిన్నారికి తోఫా అందజేస్తున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్12:** చిత్తశుద్ధితో గట్టి సంకల్పంతో కార్యాన్ని ప్రారంభించినప్పుడు గమ్యాన్ని చేరుకోవడానికి కొన్ని సందర్భాలలో కొంచెం ఆలస్యం అవుతుండవచ్చుగానీ గమ్యాన్ని చేరుకోవడం మాత్రం ఖాయమని బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. తెలంగాణ కోసం పోరాడినట్లుగానే ఉజ్వల భారతదేశం కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి లక్ష్యం చేరుకోవడం తథ్యమని పేర్కొన్నారు.' అల్లా కే ఘర్ మే దేర్ హే లేకిన్ అంధేర్ నహీ హే(దేవుని సన్నిధిని చేరుకోవడం ఆలస్యం కావచ్చు కానీ చేరుకోవడం తథ్యం)' అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం సాయంత్రం ఎల్‌బి స్టేడియంలో నిర్వహించిన ఇఫ్తార్‌విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొన్నారు. ఆయన రాగానే తొలుత అనాధ పిల్లలతో కాసేపు ముచ్చటించారు. వారి యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు,వారి చదువు వివరాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఇంగ్లీష్ భాషలో సంభాషిస్తుంటే ఆనందిస్తూ వారితో ముచ్చటించారు. వారి ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానాన్ని సిఎం అభినందించారు. ఇంకా గొప్పగా చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలని భుజం తట్టారు. వారితో చేయి చేయి కలిపి వారి ఆనందాన్ని పంచుకున్నారు. తర్వాత ఆయన మాట్లాడుతూ తొమ్మిది పదేళ్ల క్రితం మనల్ని వెనుకబడినవారిగా పరిగణించేవారని, కానీ నేడు అల్లాదయతో, అందరి ప్రార్థనలతో తెలంగాణ రాష్ట్రానికి దేశంలోనే పోటీ అనేది లేదని, ఇది తాను చెబుతున్నది కాదని కేంద్రమే పార్లమెంట్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించిందన్నారు. దేశంలోనే మరే రాష్ట్రానికి లేని విధంగా తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,17,115, మహారాష్ట్ర,గుజరాత్,తమిళనాడు,కర్ణాటక వంటి పెద్ద పెద్ద రాష్ట్రాలకంటే మనం ముందంజలో ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తలో తలసరి విద్యుత్ వినియోగం1000..1050 యూనిట్లు ఉండేదని,నేడది రెండింతలు పెరిగి 2100 యూనిట్లకు చేరుకున్నదన్నారు. దేశంలోనే మనం అత్యున్నత స్థానంలో ఉన్నామని,పరిశ్రమలు, ఐటీ రంగంలో పురోగమిస్తున్న తీరును ≫2



### ఒక్కరోజులో దాదాపు 8 వేల కరోనా కేసులు

### మరో 16 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** దేశంలో కరోనా కేసులు భారీ ఎత్తున నమోదయ్యాయి. ఏడునెలలనాటి గరిష్టసంఖ్యలో బుధవారం కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. గడచిన 24 గంటల్లో 7830 మందికి కరోనాసోకినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. 223 రోజుల్లో అత్యధిక సంఖ్యలో తొలిసారి మళ్లీ నమోదయ్యాయి. దీనితో దేశంలోక్రియాశీల కేసుల సంఖ్య 40,215కి చేరింది. అలాగే 16 మంది చనిపోవడంతో మొత్తం మృతుల సంఖ్య 5,31,016కిపెరిగింది. ఢిల్లీ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఇద్దరేసి చొప్పున మృతిచెందితే గుజరాత్; ≫2



## పోలవరం ముంపుపై ఎందుకు చర్చించరు?

### ఎపిపై మరోసారి తెలంగాణ సర్కార్ సీరియస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్12:** పోలవరం ప్రాజెక్టు ముంపు విషయమై కేంద్ర జల సంఘం ఆదేశాలకు అనుగుణంగా సమావేశం నిర్వహించి చర్చించడంలో ఆలస్యం చేసినందుకు ప్రాజెక్టు అథారిటీ, ఆంధ్రప్రదేశ్‌పై తెలంగాణ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈనెల 10వ తేదీన సమావేశం నిర్వహించి ముంపు విషయమై చర్చించాలని పిపిఏను సిడబ్ల్యూసీ ఈనెల 3వ తేదీన ఆదేశించింది. సమావేశం కోసం తమ అభ్యంతరాలు,సమాచారాన్ని తెలంగాణ ప్రభుత్వం ఈనెల 6వ తేదీన ప్రాజెక్టు అథారిటీకి పంపింది. పదో తేదీకి బదులుగా బుధవారం మధ్యాహ్నం వర్చువల్ విధానంలో పిపిఏ సమావేశం నిర్వహించింది. తెలంగాణ,ఏపీ ఇంజనీర్లు సమావేశానికి హాజరయ్యారు. అయితే తెలంగాణ నుంచి వచ్చిన సమాచారాన్ని తమకు పిపిఏ బుధవారం మధ్యాహ్నం పంపిందని,దానికి సమాధానం ఇచ్చేందుకు కొంత సమయం కావాలని ఏపీ ఇంజనీర్లు కోరారు. ఈ పరిణామంపై తెలంగాణ ఇంజనీర్లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ముంపు సంబంధిత సమాచారాన్ని తాము ఇప్పటికే పలు దఫాలుగా పిపిఏకు పంపామని,అథారిటీ కూడా వాటిని ఏపీకి పంపిందని తెలంగాణ ఇంజినీర్లు పేర్కొన్నారు. ఇటువంటి అంశాల్లో జాప్యం తగదని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా నిరసన తెలిపింది. ప్రాజెక్టు అథారిటీ,ఏపీ నిర్లక్ష్యంగా ≫2

# మీ రాష్ట్రాన్ని సరిదిద్దుకోండి..



### మంత్రి హరీష్‌రావుపై ఎపి మంత్రుల ఘాటు విమర్శ
### ఇన్నాళ్లు లేని వ్యాఖ్యలు ఇప్పుడెందుకో: ఎపి మంత్రి బొత్స
### ధనిక రాష్ట్రాన్ని నాశనం చేశారు: మంత్రి కారుమూరి

**అమరావతి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్:** ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డి పాలనపై విమర్శలు చేసిన తెలంగాణ మంత్రి హరీష్‌రావుపై వైఎస్సార్సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అథోగతి చేసింది చాలక ఇప్పుడు ఆంధ్రపై కన్నేస్తున్నారని వారు విమర్శించారు. ఒకసారి ఆంధ్రకు వస్తే ఇక్కడి పరిపాలన ఎంత జనరంజకంగా ఉందో చూపిస్తామని వారు సూచించారు. ఆంధ్ర వలస కార్మికులు తెలంగాణలో ఓటు హక్కు పొందాలని, ఆంధ్రలో ఉన్నదుర్భర పరిస్థితులు తెలంగాణలో లేవని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. ఆంధ్ర తెలంగాణకు భూమికి ఆకాశానికి ఉన్న వ్యత్యాసం ఉందని హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలు ఆంధ్రలో అధికారపార్టీలో కాకరేపాయి. మంత్రులు బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిలు హరీష్‌రావు వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించారు. దేశంలోనే ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కల్వకుంట కుటుంబం దోచుకుంటోందని, చివరకు అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత మూటకట్టుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో చిన్నపాటి వర్షంకురిస్తే ఇళ్లలోకి నీరు చేరి, ప్రజల జీవితాలు అస్తవ్యస్థం అవుతాయని వారు అన్నారు. అక్కడి పాఠశాలలు, ఆంధ్రలో ఉన్న పాఠశాలల పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని వారు చెప్పారు. ముందు తెలంగాణ రాష్ట్రం పరిస్థితులు చక్కదిద్దుకోవాలని వారు సూచించారు. ఏపీ కోసం మాట్లాడటానికి హరీష్‌రావు ఎవరని బొత్స ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఎలా పాలిస్తున్నామో ఇక్కడి ప్రజలకు తెలుసని, అయినా ఇన్నాళ్లు లేనిది ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారని ఆయన నిరసన వ్యక్తం చేశారు. తాము రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా పాలించడంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నామని బొత్స అన్నారు. హరీష్‌రావు దౌర్భాగ్యపు మాటలు మాట్లాడుతున్నారని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే ఏం చేశారో మీకు తెలియదా అని ప్రశ్నించారు. తెలంగాణలో సంక్షేమ పథకాలకు, ఇక్కడి పథకాలకు ఎంత వ్యత్యాసం ఉందో ఒక్కసారి పరిశీలన జరుపుకోవాలని ఆయన హితవు పలికారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నామని, ఒకసారి తమ రాష్ట్రానికి వస్తే వాస్తవాలు తెలుస్తాయని ఆయన చెప్పారు. ముందు తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పథంలో తీసుకురావాలన్న అంశంపై దృష్టిసారించాలని హరీష్‌రావుకు కారుమూరి హితవు పలికారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ హరీష్‌రావు వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని ఎద్దేవా చేశారు. అల్లుడు, కూతురు అందరూ కలిసి తెలంగాణను దోచుకుంటున్నారని, ధనిక రాష్ట్రాన్ని అపప్పుల పాలు చేసి తాము మాత్రం కోట్ల రూపాయలు వెనకేసుకున్నారని ఆయన విమర్శించారు. ఏపీలో సంక్షేమ పథకాలు హరీష్‌రావు కంటికి కనిపించడం లేదా అని ≫2



సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

## కెసిఆర్ అంటే కాలువలు.. చెరువులు.. రిజర్వాయర్లు

### దండగ అన్న వ్యవసాయాన్ని పండుగలా చేశారు
### విద్యార్థులు ఉద్యోగాలు సృష్టించే పారిశ్రామికవేత్తలు కావాలి: మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ విధానం దేశానికి దశదిశ చూపుతోందని కెసిఆర్ అంటేనే కాలువలు...చెరువులు...రిజర్వాయర్లని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామశివారులో బుదవారం వ్యవసాయ కళాశాలను మంత్రి నిరంజన్ రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంబించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ సమైఖ్య రాష్ట్రంలో దండగ అన్న వ్యవసాయంను కాళేశ్వరం సహాఅనేక నీటిప్రాజెక్టలతో స్వరాష్ట్రంలో పండుగగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని పెర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని ≫7

# ఐఎఎస్, ఐపిఎస్ బదలీలపై విచారణ చేపట్టాలి



### తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన కేంద్రం
### జూన్ 5వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం
### పలువురు అధికారుల్లో ఆందోళన

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఐఏఎస్, ఐపీఎస్ బదిలీలకు సంబంధించిన విచారణను అత్యవసరంగా చేపట్టాలని తెలంగాణ హైకోర్టును కేంద్ర ప్రభుత్వం కోరింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 తర్వాత 14 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులపై కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు క్యాట్‌ను ఆశ్రయించారు. దీంతో కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేసి స్టే ఇవ్వడంతో అధికారులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ విధంగానే డీజీపీ అంజనీకుమార్‌తో సహా 12 అధికారులు, ఆంధ్రప్రదేశ్‌లో మరోఇద్దరు అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ఈ మేరకు క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టులో కేంద్రం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరింది. ఈ నేపథ్యంలో దీన్ని స్వీకరించిన ధర్మాసనం విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పటికే తెలంగాణ హైకోర్టు ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్‌కుమార్ ఆ పదవిని కోల్పోయి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సి వచ్చింది. కాగా ఆలిండియా సర్వీస్ అధికారులపై కేంద్రం ప్రత్యేక దృష్టిసారించింది. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోనుంది. తెలంగాణ మాజీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ వ్యవహారంతో రాష్ట్రాల్లో ఆలిండియా సర్వీస్ ≫2




బుధవారం న్యూఢిల్లీలో డిఫెన్స్ ఫైనాన్స్ సదస్సును ప్రారంభిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

## ముంపుపై ఎందుకు చర్చించరు?

>> వ్యవహరిస్తున్నారని తెలంగాణ తీవ్రంగా ఆక్షేపించింది. తమ నుంచి సమాచారాన్ని ఈనెల 14వ తేదీ వరకు పంపుతామని ఏపీ పేర్కొంది. దీంతో ఈనెల 15వ తేదీన ప్రత్యక్షంగా సమావేశాన్ని నిర్వహించాలని కోరిన తెలంగాణ ఇంజినీర్లు వర్షాకాలం ప్రారంభానికి ముందే ఉమ్మడి సర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ప్రజలకు చేరువయ్యేందుకే బిజెపిలో చేరా

## మాజీ సిఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు దగ్గర కాగలననే నమ్మకం కుదిరిన తరువాతనే భారతీయ జనతాపార్టీ (బిజెపి)లో చేరానని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేసారు.అమరావతి రాజధాని అంశంలో పార్టీ నిర్ణయాలు తన శిరోదార్యమనా న్నరు.క్షేత్రస్ధాయి నుంచి భారతీయ జనతాపార్టీని రాష్ట్రంలో బలపర్చేదిశలో పని చేస్తానన్నారు. ఇందు కోసం పార్టీ ఇచ్చే ప్రతి ఆదేశాన్ని పాటిస్తానన్నారు.బిజెపిలో చేరిన తరువాత తొలిసారి రాష్ట్రానికి వచ్చిన ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి గ్రామాలస్ధాయిలో బలపడే దిశలో పార్టీ కార్యచరణ చేపట్టిందన్నారు.తాను రాష్ట్ర విభజన తరువాత కాంగ్రెస్‌కు దూరం గా ఉన్నానన్నారు.అయితే కాంగ్రెస్ వలనపెద్దగా ప్రయోజనం లేదని గుర్తించానన్నారు. ప్రజల మధ్యన నేను ఉండాలా?, లేదా? అని ఆలోచించానన్నారు. కాంగ్రెస్ వల్ల ప్రజలకు చేరువ కాలేనని అర్ధం అయిందన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్ధితులు తీవ్రఆందోళన కలిగించేవిగా ఉన్నాయన్నారు. దాడులు చేసిన సంస్కృతి తాను సీఎంగా ఉన్నప్పుడు లేవన్నారు.ఈ విషయంలో తాను ఏరాజకీయ పార్టీని విమర్శించడంలేదన్నారు.అన్ని ప్రాంతీయ పార్టీలు ఒకేలా ఉన్నాయన్నారు.తాను బిజెపిలో ఎందుకు చేరానో ఇప్పటికే స్పష్టంగా తెలిపానన్నారు.భారతీయ జనతపార్టీలో తాను ఆ పార్టీ గ్రామాభివృద్దికి చేపట్టిన,చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితుడినైన చేరానన్నారు. ఆరవై సంవత్సరాలు పైన తమ కుటుంబం కాంగ్రెస్‌లోనే కొనసాగించామన్నారు. వివిధ పరిణామాలు వల్ల రాష్ట్ర విభజన వ్యతిరేకించి కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చానని పునరుద్ఘాటించారు.

విభజన తరువాత రెండు తెలుగు రాష్ట్రాలకు అనుగుణంగా నడవాలన్నారు.రాజకీయాలకు దూరంగా ఉన్న సమయంలో మళ్ళీ కాంగ్రెస్‌లోనే చేరానని పునరుద్ఘాటించారు.నాయకులు నిర్ణయం తీసుకునే ముందు ఆలోచన చేయాలన్నారు.కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి పని చేయాలని చూసానన్నారు.అక్కడ నిర్ణయాలు ఒక్కో రాష్ట్రంలో పార్టీ దెబ్బతీనే పరిస్ధితి ఉందన్నారు.తనకు రాహుల్ గాంధీకి మధ్య కొన్ని అంశాలపై చర్చ జరిగిందని గుర్తు చేసుకున్నారు.



బుధవారం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించిన సింగరేణి అధికారుల బృందం

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:12/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 657498
2nd Prize Rs.7000/- 95902
3rd Prize Rs.3500/-
00167 21224 21430 32000 43417
43707 43854 61747 96866 97001
4th Prize Rs.200/-
0370 0384 0748 1834 2050 5521 6885
9002 9161 9918
5th Prize Rs.100/-
0466 0852 1183 2386 2534 5294 5316
8842 9133 9153
6th Prize Rs.50/-
0170 2371 3799 4823 5883 7538 9199
0188 2660 3812 4912 6032 7637 9252
0290 2680 3907 5006 6292 8000 9441
0483 2739 3968 5058 6412 8127 9624
0492 2757 4128 5088 6645 8207 9652
0998 2876 4199 5308 6911 8228 9715
1266 3046 4216 5347 7011 8313 9857
1502 3256 4221 5459 7021 8373 9965
1618 3260 4238 5473 7065 8411 9976
1816 3278 4270 5486 7175 8490 9991
1892 3293 4488 5502 7249 8633
2029 3305 4491 5548 7252 8646
2074 3327 4546 5552 7412 8701
2075 3592 4638 5688 7458 8768
2084 3750 4791 5880 7534 9160

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 438953
2nd Prize Rs.7000/- 77672
3rd Prize Rs.3500/-
11982 18014 27395 45408 46593
49758 61800 61934 66308 91057
4th Prize Rs.200/-
0331 2745 3282 3503 5896 6388 8836
9069 9384 9677
5th Prize Rs.100/-
1105 1805 1898 3531 6038 6370 6815
7748 9449 9488
6th Prize Rs.50/-
0055 2587 4399 5966 7312 8139 9265
0093 2720 4491 6032 7332 8161 9284
0265 2845 4563 6093 7341 8210 9324
0276 3019 4568 6283 7389 8426 9465
0354 3040 4731 6287 7477 8485 9530
0502 3043 4750 6343 7493 8605 9609
0836 3263 4761 6376 7643 8678 9617
0893 3604 4819 6469 7817 8683 9679
1153 3697 4919 6548 7845 8817 9731
1562 3869 5177 6763 7848 8966 9917
1660 3936 5283 6800 7856 8995
2036 4036 5369 6854 7889 9022
2350 4080 5581 6909 7909 9119
2442 4204 5642 6921 8018 9210
2556 4262 5860 7035 8060 9245

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:12/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 286561
2nd Prize Rs.7000/- 55398
3rd Prize Rs.3500/-
12548 21596 51597 55215 62268
65296 69019 73337 81579 89175
4th Prize Rs.200/-
0262 3229 3441 4305 4618 5872 6406
8006 8303 9251
5th Prize Rs.100/-
0785 1567 1689 3280 4081 4089 4651
6387 7613 9371
6th Prize Rs.50/-
0442 1830 2847 4373 6212 7590 9432
0472 1900 2921 4403 6308 7648 9468
0748 1922 2981 4593 6324 7656 9580
0755 1938 3070 4826 6395 7755 9590
0899 2093 3147 4873 6592 7797 9633
0993 2149 3329 5017 6611 7843 9678
1064 2168 3331 5179 6667 7919 9719
1182 2170 3472 5310 6704 7979 9833
1252 2186 3603 5637 6805 7984 9909
1473 2444 3719 5699 6817 8076 9964
1520 2495 3790 5721 6964 8078
1562 2661 3792 5860 7031 8118
1680 2693 3940 5903 7039 8280
1730 2792 4191 5947 7351 8568
1788 2828 4196 5971 7373 8721

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 168237
2nd Prize Rs.7000/- 88241
3rd Prize Rs.3500/-
06606 19053 27336 42440 48139
58604 61406 68496 68542 92722
4th Prize Rs.200/-
0930 2293 2445 4040 4562 4568 5600
8386 8464 9145
5th Prize Rs.100/-
0105 0355 1447 5827 6926 7458 7781
8757 8802 9176
6th Prize Rs.50/-
0050 1510 3153 4756 6503 7725 9171
0166 1644 3258 4809 6538 7826 9355
0291 1748 3470 4826 6750 8000 9357
0317 1786 3833 4875 7039 8038 9379
0666 1952 3869 4880 7079 8170 9434
0729 2087 4103 4918 7241 8234 9451
0731 2094 4145 4921 7244 8322 9706
0734 2100 4167 4958 7300 8375 9856
0884 2154 4190 5144 7341 8462 9902
1022 2180 4305 5481 7374 8474 9979
1198 2297 4469 5713 7382 8629
1246 2462 4525 5849 7540 8697
1299 2718 4561 6045 7582 8738
1358 2788 4662 6062 7661 8894
1485 3152 4748 6287 7707 9026

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:12/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 656749
2nd Prize Rs.7000/- 22318
3rd Prize Rs.3500/-
10370 12882 27600 39447 43441
44156 74667 75821 82462 85857
4th Prize Rs.200/-
0349 2205 3720 3962 4447 7313 7854
8010 8103 8932
5th Prize Rs.100/-
0264 0836 2789 3259 5502 5974 7299
7453 8204 9006
6th Prize Rs.50/-
0029 1319 3290 4465 5803 7546 9293
0041 1345 3322 4547 5871 7553 9304
0143 1459 3348 4605 5944 7769 9369
0229 1613 3382 4636 6041 7975 9705
0352 1747 3388 4714 6043 7990 9732
0358 2053 3506 4732 6265 8239 9818
0439 2092 3685 4931 6273 8433 9883
0497 2613 3755 4949 6447 8560 9925
0578 2641 3793 5099 6551 8562 9963
0635 2647 3830 5206 6552 8572 9990
0758 2723 3948 5422 6985 8940
0778 2744 4024 5630 7081 8976
0940 3093 4104 5632 7243 8997
0970 3154 4107 5656 7432 9167
1222 3160 4401 5700 7517 9281

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 823572
2nd Prize Rs.7000/- 24074
3rd Prize Rs.3500/-
01300 02247 17154 27932 37451
43362 53616 59113 62525 67794
4th Prize Rs.200/-
0651 1017 2911 3339 3617 4007 4217
6404 9366 9954
5th Prize Rs.100/-
3512 4222 5300 5462 5721 6686 7367
7376 9854 9995
6th Prize Rs.50/-
0114 1166 2343 3817 5018 6677 7905
0227 1194 2512 3934 5115 6926 8165
0291 1240 2539 3938 5151 6945 8635
0421 1348 2794 4033 5248 6969 8670
0445 1436 2885 4118 5378 7010 8773
0464 1485 2891 4153 5385 7226 8985
0479 1508 2944 4289 5507 7230 9165
0513 1563 3090 4315 5710 7246 9167
0597 1651 3156 4513 5718 7424 9241
0676 1714 3235 4514 5895 7502 9901
0850 1878 3396 4643 5924 7567
0874 1888 3435 4671 6332 7574
0922 2174 3503 4694 6409 7758
1095 2286 3540 4791 6558 7780
1147 2321 3758 5015 6588 7826

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:12/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 463263
2nd Prize Rs.7000/- 05615
3rd Prize Rs.3500/-
12216 17831 22423 47029 53620
55289 55642 58775 82654 86319
4th Prize Rs.200/-
0459 0827 1412 4255 5857 6389 6975
8153 8443 8799
5th Prize Rs.100/-
1491 1566 3721 4302 7474 7891 8111
8750 9403 9770
6th Prize Rs.50/-
0009 1329 3305 5663 7016 8304 9415
0110 1366 3893 5811 7273 8391 9509
0185 1638 3931 5817 7409 8411 9522
0318 1943 3972 5909 7451 8485 9550
0538 1995 4086 5925 7496 8519 9590
0547 2009 4114 6002 7503 8537 9608
0559 2097 4173 6022 7518 8771 9638
0668 2180 4427 6032 7755 8846 9657
0981 2562 4434 6263 7942 8874 9777
1002 2689 4799 6316 7944 8902 9849
1100 2878 4850 6459 7957 8952
1210 2886 4932 6564 8029 9000
1259 2977 5062 6646 8265 9119
1288 3055 5181 6692 8271 9342
1319 3086 5404 6976 8291 9387

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 249484
2nd Prize Rs.7000/- 68974
3rd Prize Rs.3500/-
02409 11170 28568 31308 34307
40182 48439 51709 51841 92213
4th Prize Rs.200/-
3682 4874 5604 5896 6274 6912 7304
8608 9105 9574
5th Prize Rs.100/-
0480 1953 4043 4429 5043 5235 9289
9317 9716 9809
6th Prize Rs.50/-
0071 1685 2969 4203 6076 7186 9243
0322 1760 2975 4296 6077 7220 9259
0328 1773 3192 4478 6129 7486 9404
0339 1853 3203 4497 6135 7497 9568
0489 1949 3271 4730 6192 7605 9691
0580 1985 3355 4750 6212 7760 9706
0810 1991 3560 4939 6287 7860 9764
0838 2229 3602 4963 6393 7869 9906
0880 2328 3639 5182 6460 7941 9965
0979 2340 3826 5228 6515 7997 9978
1123 2417 3863 5466 6941 8278
1164 2497 3943 5676 6990 8409
1323 2725 3985 5688 7008 8833
1366 2875 4036 5808 7087 8871
1543 2897 4093 5880 7153 9102

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:12/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 449926
2nd Prize Rs.7000/- 29335
3rd Prize Rs.3500/-
03074 09568 16964 19109 41645
46087 47683 67213 70314 74024
4th Prize Rs.200/-
1870 2001 3356 3843 5620 6462 6679
6945 7345 9573
5th Prize Rs.100/-
0303 0339 1290 2890 5070 5891 7315
9066 9438 9887
6th Prize Rs.50/-
0114 1643 3410 5039 6926 8254 9153
0215 1689 3468 5265 6936 8285 9234
0248 1830 3606 5314 7053 8406 9236
0285 1895 3778 5441 7180 8416 9339
0645 1938 3996 5463 7228 8509 9402
0702 2074 4122 5621 7240 8510 9437
0842 2356 4183 6209 7289 8525 9469
0894 2498 4222 6356 7334 8617 9475
1033 2603 4469 6450 7519 8647 9768
1041 2730 4495 6507 7667 8709 9849
1127 3002 4513 6807 7891 8738
1256 3261 4524 6847 7894 8765
1273 3279 4546 6891 7994 8944
1478 3345 4695 6894 8101 9117
1583 3399 4976 6924 8151 9127

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 558256
2nd Prize Rs.7000/- 38127
3rd Prize Rs.3500/-
07630 21826 23010 23286 40561
51771 57974 63287 81689 99727
4th Prize Rs.200/-
0179 0546 1102 1449 2007 2928 6021
6451 7496 8325
5th Prize Rs.100/-
0201 1228 1286 3202 5206 6256 6543
6694 7268 9174
6th Prize Rs.50/-
0141 1124 2968 3980 5127 7091 8418
0168 1141 2969 4217 5321 7115 8538
0177 1345 2999 4324 5518 7118 8843
0266 1406 3174 4438 5561 7261 9036
0446 1614 3197 4442 5571 7335 9154
0447 1893 3280 4533 5574 7380 9211
0451 1910 3342 4616 5946 7472 9403
0535 2076 3430 4618 5950 7539 9553
0641 2141 3588 4644 6173 7944 9920
0748 2696 3631 4718 6518 7990 9944
0929 2753 3813 4763 6642 8200
1045 2761 3843 4839 6700 8255
1056 2839 3881 4902 6946 8351
1096 2858 3919 4980 7018 8374
1113 2917 3944 5039 7077 8408

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:12/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 417942
2nd Prize Rs.7000/- 41535
3rd Prize Rs.3500/-
17420 28502 39644 41959 52711
63528 74134 74348 85602 96219
4th Prize Rs.200/-
0279 0848 2478 3298 3793 3875 7277
8105 9039 9049
5th Prize Rs.100/-
0659 1022 1693 2806 6078 6557 7872
8730 8836 9946
6th Prize Rs.50/-
0123 1691 2862 4344 5135 7001 8596
0266 1803 2898 4404 5258 7157 8605
0280 1954 2953 4530 5501 7275 9028
0379 2033 3063 4626 5523 7299 9054
0424 2077 3120 4694 5903 7451 9243
0705 2105 3287 4723 5995 7561 9314
0740 2163 3312 4761 6102 7578 9645
0937 2211 3333 4779 6338 7624 9708
0939 2520 3457 4790 6517 7767 9793
0983 2579 3560 4799 6518 7931 9847
1165 2633 3829 4856 6596 8156
1261 2766 4015 4972 6668 8201
1396 2795 4028 5006 6785 8238
1471 2804 4187 5054 6829 8290
1510 2857 4313 5069 6896 8574

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 795308
2nd Prize Rs.7000/- 16136
3rd Prize Rs.3500/-
16481 27387 38591 49797 51299
51704 62292 73297 84606 95597
4th Prize Rs.200/-
0109 0588 2539 2923 6695 7965 8044
8304 9269 9928
5th Prize Rs.100/-
0676 0908 1466 3838 4820 5701 7188
9354 9486 9824
6th Prize Rs.50/-
0086 1583 2735 4259 5934 8071 9308
0200 1676 3136 4582 6091 8092 9443
0314 1679 3268 4632 6137 8108 9530
0469 1734 3304 4690 6152 8323 9604
0628 1748 3324 4775 6158 8465 9620
0682 1782 3638 4780 6600 8496 9634
0764 1895 3659 4814 6627 8602 9709
0820 2156 3662 4829 6744 8654 9952
0830 2242 3698 4945 7028 8719 9966
1062 2271 3759 5402 7066 8851 9980
1192 2372 3924 5503 7096 8881
1227 2394 3972 5771 7502 8970
1258 2511 4114 5848 7725 9096
1444 2568 4163 5898 7843 9124
1472 2636 4233 5912 7980 9228

# సంపన్న సిఎంలలో జగన్ టాప్!

>> ఫర్‌ఖడెమొక్రటిక్ రిఫామ్స్ విడుదలచేసిన నివేదికలో దేశవ్యాప్తంగా 30 మంది సిఎంల ఆస్తుల వివరాలను అధ్యయనం చేసి నివేదిక విడుదలచేసింది. ఇపుడున్న 30 మంది ముఖ్యమంత్రుల్లో 29 మంది కోటీశ్వరులేనని వీరిలో వైఎస్‌జగన్ టాప్‌లో ఉంటే పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చివరి స్థానంలో ఉన్నారు. ఆమె ఆస్తులు కేవలం రూ.15 లక్షలే అని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక(ఎడిఆర్), ఎన్‌ఇ డబ్ల్యులు వెల్లడించాయి. దేశంలోని 30 మంది ముఖ్యమంత్రుల్లో 97శాతం అంటే 29 మంది కోటీశ్వరులున్నారు. ఒక్కొక్క ముఖ్యమంత్రి సగటు ఆస్థి రూ.33.96 కోట్లుగా ఉంది. రూ.510 కోట్లతో జగన్ మొదటిస్థానంలోను, రూ.163 కోట్లతో అరుణాచల్‌ప్రదేశ్‌ముఖ్యమంత్రిపెమా ఖండూ రెండోస్థానంలోను, రూ.63 కోట్లతో ఒడిశాముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ మూడోస్థానంలో ఉన్నారు. ఇక తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆస్థులు రూ.23 కోట్లు అని ఎడిఆర్, ఎన్‌ఇడబ్ల్యులు వెల్లడించాయి. బెంగాల్ ముఖ్యమంత్రి, టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ఆస్థులు కేవలం 15 లక్షలుమాత్రమేనని తేల్చింది.కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆస్థికోటిరూపాయలు, హర్యానాముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఆస్థికోటిరూపాయల పైనే ఉందని, ఎడిఆర్,ఎన్‌ఇడబ్ల్యు నివేదికలు వెల్లడించాయి.బీహార్‌సిఎం నితీష్‌కుమార్ ఆస్తులు రూ.3 కోట్లు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆస్తులు మూడు కోట్లకుపైగా ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. దేశంలోని అత్యంత పెద్దరాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆస్తులు కోటిరూపాయలకుపైగా మాత్రమే ఉన్నట్లు ఎడిఆర్ఎన్యీడబ్యులు వెల్లడించాయి. జమ్ముకాశ్మీర్‌కు ప్రస్తుతం ముఖ్యమంత్రి లేకపోవడంవల్ల కేవలం 29 రాష్ట్రాల్లోనే అధ్యయనంచేసారు. ఢిల్లీ,పుదుచ్చేరి రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఉన్న సంగతి తెలిసిందే. 30 మందిలో 13 మంది తమపై క్రిమినల్‌కేసులు కూడా ఉన్నట్లు వెల్లడించారు. వాటిలో హత్య, హత్యాయత్నం, కిడ్నాపింగ్, దౌర్జన్యందాడితో భయభ్రాంతులనుచేయడం వంటికేసులున్నాయి. తీవ్రస్థాయి నేరాలు అంటే ఐదేళ్లకుపైబడి జైలుశిక్ష, బెయిల్‌కు పరిధిలోకి రాని కేసులున్నవారు కూడా ఉన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో అపశ్రుతి

>> నాయక్‌లు ఆ గ్రామానికి చేరుకోగా బాణాసంచాతో పార్టీ శ్రేణులు స్వాగతం పలుకుతుండగా ఈ ఘటన జరిగింది. బాణాసంచా మంటలు పక్కనే ఉన్న పూరిగుడిసెకు అంటుకోవడంతో ఆ ఇంటిలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలిన ఈ ఘటనలో ఇరువురు మృతి చెందగా ఏడుగురికి గాయాలయ్యాయి. చీమలపాడుకు చెందిన మంగు, స్టేషన్ చీమలపాడుకు చెందిన రమేష్ మృతి చెందగా క్షతగాత్రులు ఖమ్మంలోని ప్రభుత్వ, ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిలో సందీప్, తేజావత్ భాస్కర్, అంగోత్ కుమార్, ధర్మసోత్ లక్ష్మణ్‌లు ఉన్నారు. గ్యాస్ సిలిండర్ పేలుడు ధాటికి ఇద్దరి కాళ్లు తెగిపోగా మాంసం ముద్దలు చెట్లపై కూడా పడడం ప్రమాద తీవ్రతను తెలియజేస్తుంది. ఊహించని రీతిలో ఒక్కసారిగా సిలిండర్ పేలడంతో భారీ మంటలతో పాటు పొగ కమ్ముకోవడం, క్షతగాత్రుల అరుపులు వెరసి గ్రామంలో ఒక్కసారిగా భీతావాహ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ హఠాత్ ఘటన నుండి తేరుకున్న గ్రామస్తులు అనంతరం మంటలార్పే ప్రయత్నం చేయడంతో పాటు క్షతగాత్రులను బీఆర్ఎస్ నేతల వాహనాల ద్వారా ఖమ్మంకు తరలించారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ ఖమ్మంలోని సంకల్ప, ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు. ఈ ఘటనలో 8మంది తీవ్రంగా గాయపడ్డారని ఇరువురు వైద్య చికిత్స పొందుతూ మృతి చెందారని చెప్పారు. ఈ ఘటనలో ఎ ఆర్ హెడ్‌కానిస్టేబుల్ నవీన్‌కు గాయాలు కాగా, సిపి పరామర్శించారు. మృతి చెందిన ఇరువురుకి పోస్టు మార్టం నిర వ్వహించి చీమలపాడుకు తరలించారు. కాగా మృతుల కుంటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో మృతదేహాల తరలింపును అడ్డుకున్నారు. రెక్కాడితేగాని డొక్కాడని మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుంటుంబాలను ఆదుకోవడంతోపాటు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మృతులు, క్షతగాత్రుల కుటుంబాలకు ఎక్‌గ్రేషియా ప్రకటించారు.చీమలపాడు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ. 10లక్షలు, క్షతగాత్రులకు రూ. 2లక్షలు ఎక్స్‌గ్రేషియాను అందజేయనున్నట్లు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రకటించారు. చీమలపాడు ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ తన వంతుగా మృతుల కుటుంబాలకు రూ. 2లక్షలు, గాయపడిన కుటుంబాలకు రూ లక్ష వంతున ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు.



హైదరాబాద్‌లో బుధవారం ప్రభుత్వం నిర్వహించిన ఇఫ్తార్ విందులో సిఎం కెసిఆర్, సానియ మీర్జా తదితరులు

# అన్నిటిలో రాష్ట్రం మేటి

>> అందరూ గమనిస్తూనే ఉన్నారని తెలిపారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.1200 కోట్లను మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. బిఆర్ఎస్ ఈ పదేళ్ల కాలంలో రూ.12,000 కోట్లు ముస్లింల సంక్షేమం,అభివృద్ధికి ఖర్చు చేసిందని, ఇవీ కాగ్ వెలువరించిన గణాంకాలు, అసెంబ్లీ, సెక్రటేరియట్‌తో పాటు మైనారిటీ వెల్ఫేర్ సైట్‌లో వివరాలు చూడవచ్చని వివరించారు. గతంలో లాగా రైతుల ఆత్మహత్యలు ఇప్పుడు లేవని, జీవన పోరాటంలో భాగంగా బయటి రాష్ట్రాలకు వెళ్లిన రైతులు నేడు వారి వారి ఊళ్లకు తిరిగి వచ్చారని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో 94లక్షల ఎకరాల్లో వరి పంటను పండించుకున్నామని,నేను గర్వంతో చెబుతున్నానన్నారు. మొత్తం దేశంలో సాగు చేసిన 66లక్షల 40 ఎకరాల వరి సాగు విస్తీర్ణం కంటే ఒక తెలంగాణలోనే పండించిన వరి సాగు విస్తీర్ణం చాలా ఎక్కువ అని పేర్కొన్నారు. త్రాగునీరు,కరెంట్ సమస్యలు నేడు లేవని,నిరుద్యోగ సమస్యను కూడా మెల్లమెల్లగా తొలగించుకుంటున్నామన్నారు. మనం ముందుకు కానీ దేశం వెనుకబడిపోతున్నదని, ఈవిషయాన్ని చెప్పేందుకు తానేమీ ఇబ్బంది పడటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రం తీరుగా శ్రమిస్తే దేశ జీడీపి కనీసం మరో 3లక్షల నుంచి 4 లక్షలు పెరిగేదన్నారు. ఈ విషయంలో మనం దెబ్బతిన్నామని, ఈరోజు దేశం అగమ్యగోచర స్థితిలో పయనిస్తున్నదన్నారు. భారతదేశం మనందరిదీ ఎలాంటి పరిస్థితుల్లోనైనా మనం మన దేశాన్ని కాపాడుకోవాలని నేను పెద్దలను,యువతను కోరుతున్నామన్నారు. చిన్న చిన్న కష్టాలు వస్తూనే ఉంటాయని, మీ సహకారం ఉంటే చివరి వరకు పోరాడుతూనే ఉందామన్నారు. ఈ దేశ గంగా జమున సంస్కృతిని,ఆచార,సాంప్రదాయాలను ఎవరూ మార్చలేరు,అలా ప్రయత్నించిన వారు అంతమవుతారని,కానీ దేశం ఎప్పటికీ నిలిచే ఉంటుందని పేర్కొన్నారు. సమయం వచ్చినప్పుడు దేశాన్ని రక్షించుకోవడానికి శక్తిని కాకుండా యుక్తిని ప్రయోగించాలని, ప్రస్తుతం ఉన్న దేశ రాజకీయ పరిస్థితులను మార్చేందుకు తాను దేశ రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఇఫ్తార్ విందులో మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహమూద్ అలీ, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, సత్యవతి రాథోడ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మధుసూధనాచారి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, సుభాష్‌రెడ్డి,కాలేరు వెంకటేశ్, మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎ.కె.ఖాన్, సిఎస్ శాంతికుమారి,డిజిపి అంజనీకుమార్, మైనారిటీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, కమిషనర్ షఫీ ఉల్లా, టెన్నిస్ క్రీడాకారిణి సానియా మిర్జా, బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్,పలువురు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**13-4-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తె రేవతి
అష్టమి రా.12-16; పూర్వాషాఢ ఉ.09-42
వర్జ్యం సా.05-10 ల 06-39
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**వృషభం:** సంతోషంగా గడుపుతారు. ప్రశాంతత లభిస్తుంది.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. కుటుంబ సౌఖ్యం.

**కర్కాటకం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** సామాన్య ధన లాభం. మానసికంగా అలసటకు లోనవుతారు.

**కన్య:** ఆకస్మిక ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ప్రముఖులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**ధనుస్సు:** అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి.

**మకరం:** రుణాలు తీరుస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. స్వల్ప ధన లాభం.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో మీదే విజయం. క్రయ-విక్రయాలు సామాన్యం.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

# సరిదిద్దుకోండి..

>> ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ప్రతి పక్షాలను ఎదుర్కొనే దమ్ములేక ఏపీ గురించి మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. చిన్న చినుకులు పడితే చాలు హైదరాబాద్ నగరంలోని రోడ్లపై పడవల్లో తిరగాల్సిన పరిస్థితి ఉందని ఆయనఅన్నారు. హైదరాబాద్‌ను బాగు చేసుకోలేని వారు ఆంధ్రా గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆయన చెప్పారు. లాభాల్లో ఉన్న సింగరేణిని సర్వనాశనంచేశారని, మేము మౌనంగాఉన్నామని తక్కువ అంచనా వేస్తున్నారని, అది సరికాదని ఎమ్మెల్సీ హెచ్చరించారు.

# కరోనా కేసులు

>> హర్యానా, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మృతిచెందారు. కేరళలో ఐదుగురుచొప్పున మృతిచెందారు. దేశంలోప్రస్తుతం కరోనా బాధితులు 4.47 కోట్లకుపైగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఒక్కరోజులోనే కేసులు 7946కి పెరిగాయి. గత ఏడాది సెప్టెంబరు ఒకటవ తేదీ ఇదే సంఖ్యలోకేసులు నమోదయ్యాయి. మొత్తం క్రియాశీల కేసులు మొత్తం బాధితుల్లో 0.09 శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.72 శాతంగా ఉందని ఆరోగ్య శాఖ బులిటెన్ వెలువరించింది. ఇప్పటివరకూ 4,42,04,771 మంది కోలుకున్నట్లు వెల్లడి కాగా మరణాల రేటు మొత్తం కేసుల్లో 1.19 శాతంగా ఉంది. మంత్రిత్వశాఖ అంచనాలప్రకారం ఇప్పటివరకూ 22.0.66 కోట్ల కరోనా టీకాలువేసినట్లు వెల్లడి అయింది. గత 24 గంటల్లో 4692 మందికోలుకున్నట్లు తేలింది. రోజువారి పాజిటివిటీరేటు 3.65శాతంకాగా వారం ప్రాతిపదికనచూస్తే 3.83శాతంగా ఉంది. ఇప్పటివరకూ 92.32 కోట్లమందికి పరీక్షలునిర్వహించారు. ఒక్కరోజులోనే 2,14, 242 మందికి పరీక్షలునిర్వహిస్తే 7830 మందికి వైరస్ పాజిటివ్ వచ్చింది. ఢిల్లీలో కూడా 980 కొత్తకేసులు 24గంటల్లో నమోదయ్యాయి. ఢిల్లీ పాజిటివిటీరేటు 25.98శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా కొవిడ్ అప్రమత్తతను తెలియజేస్తూ 35రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో మాక్‌డ్రిల్‌నిర్వహించారు. దేశంలో మొత్తం 724 జిల్లాల్లో ఈ మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.

# ఐఎఎస్, ఐపిఎస్ బదలీలపై విచారణ చేపట్టాలి

>> అధికారుల కేటాయింపు తదతర అంశాలపై వివరాల సేకరించింది. వారికి కేటాయించిన రాష్ట్రాల్లో కాకుండా తమకు ఇష్టమైన చోట పనిచేసేందుకు కొందరు అధికారులు దొడ్డిదారిన వ్యవహారాన్ని నడిపించినట్లు గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణతో పాటు, వివిధ రాష్ట్రాల్లో పని చేస్తున్న ఐఎఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ తదితర ఆలిండియా సర్వీస్ అధికారుల విషయమై కేంద్ర నిఘా సంస్థలతో ఆరా తీయించింది. తెలంగాణ తదితర రాష్ట్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇప్పటి వరకూ పనిచేసిన ఐఏఎస్, ఐపీఎస్ తదితర అధికారులు ఏ ఏ శాఖల్లో ఎక్కడెక్కడ పనిచేస్తున్నారు, వారు ఎక్కడ ఏం చేశారు, వారిపై ఆరోపణలు, పనితీరు తదితర అంశాలపై నిఘా సంస్థలు వివరాలను సేకరించినట్లు కూడా సమాచారం. ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయింపులు జరిగినా కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్) స్టేతో తెలంగాణలో కొనసాగుతున్న ఐఎఎస్‌లు, ఐపీఎస్‌లకూ ఇబ్బందులు తప్పకపోవచ్చని ఉన్నతాధికారవర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ప్రధానంగా వాణీప్రసాద్, ఎం ప్రశాంతి, వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, కాటా అమ్రపాలి తదితర ఐఏఎస్‌లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపులు జరిపినా క్యాట్ స్టేతో తెలంగాణలో కొనసాగుతున్నారు. ఇప్పుడు వీరందరి పరిస్థితి ఏమిటనేది అటు ఐఏఎస్ అధికారవర్గాల్లోనూ, మరోపక్క ప్రభుత్వంలోనూ సందిగ్ధత నెలకొంది.

# సైబర్ నేరాల నివారణలో తెలంగాణ పోలీసు దేశానికి ఆదర్శం

## హోం మంత్రి మహమూద్ అలీ వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** సైబర్ నేరాల నివారణలో తెలంగాణ పోలీసు శాఖ దేశానికి ఆదర్శంగా వుందని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. అ యితే మారుతున్న పరిస్థితుల్లో కొత్త పుంతలు తొక్కుతున్న సైబర్ నేరాలను, వీటి వెనుక వున్న నేరగాళ్ల భరతం పట్టేందుకు మరింత అకుంటిత దీక్షతో పోలీసులు పని చేయాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు. బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన హైదరాబాద్ వార్షిక సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సదస్సును హోంమంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నివారణ విషయంలో రాష్ట్ర సర్కారు తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. ఒక్క సైబర్ నేరాలే కాదు అన్ని రకాల నేరాల నివారణలో సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తోందని ఆయన కొనియాడారు. ఈ విషయంలో ఐటి మంత్రి కెటిఆర్ చొరవ కూడా ఎంతగానో వుందన్నారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు పోలీసు శాఖ చేబడుతున్న కార్యక్రమాలు భేషుగ్గా వున్నాయని ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాలు తెలంగాణ పోలీసులు అమలు చేస్తున్న పథకాలను ఆదర్శంగా తీసుకుని వాటిని తమ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని హోం మంత్రి తెలిపారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ సిటీ కొత్వాల్ అయిన సి.వి ఆ నంద్ మాట్లాడుతూ సిటీ పోలీసు విభాగంలో పనిచేస్తున్న హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ అనేక అంశాలకు ప్రాధాన్య ఇస్తోందన్నారు. ఇందులో మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కలిగించడం, మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించడం, ప్రజలకు నిరంతరం భద్రత కల్పించడం వంటివి వున్నాయన్నారు. హైదరాబాద్ నగరాన్ని మాదకద్రవ్యాల నుంచి పూర్తిగా విముక్తి చేయాలన్న సర్కారు లక్ష్యాన్ని నెరవేర్చేందుకు పోలీసు శాఖ తమ వంతుగా నిరంతరం పోరాడుతోందని ఆయన తెలిపారు. ఇప్పటికే అనేక మంది అంతర్జాతీయ స్మగ్లర్లతో పాటు దేశ వ్యాప్తంగా పేరు మోసిన మాదకద్రవ్యాల స్మగ్లర్లను అరెస్టు చేశామని, ఇందులో అనేక మందిపై పిడి నమోదు చేశామని ఆనంద్ తెలిపారు. ఇదే సమయంలో మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారిలో మార్పు తెచ్చేం దుకు వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, పునరావాస కేంద్రాలకు పంపడం వంటి కార్యక్రమాలు చేబడుతున్నామని, వీటివల్ల మంచి ఫలితాలు సాధించామని ఆయన తెలిపారు. హద్దులు లేని స్నేహాల వల్ల అనేకసార్లు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆనంద్ అన్నారు. ప్రస్తుతం 18 రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయని ఆనంద్ వెల్లడించారు. తెలియని వారితో స్నేహాలు అంత మంచిది కాదని ఆయన తెలిపారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ వార్షిక సై బర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సదస్సు తరహాలో త్వరలోనే మహిళల భద్రత, మాదకద్రవ్యాలను నివారించడం వంటి అంశాలపై సదస్సులు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. కాగా ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు సైబర్‌నేరాలపై తమ అనుభవాలను వెల్లడించారు. సైబర్ నేరాలను పోలీసు శాఖ తీవ్రంగా పరిగణించా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐపిఎస్ అధి కారి సంజయ్ సహాయ్, పద్మశ్రీ డాక్టర్ వి.మోహన్‌రెడ్డి, ప్రముఖ బ్యాట్మింటన్ క్రీడాకారిణి గుత్తాజ్వాల పాల్గొన్నారు.



హైదరాబాద్ వార్షిక సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న హోం మంత్రి మహమూద్ అలీ. చిత్రంలో సిటీ కొత్వాల్ ఆనంద్ తదితరులున్నారు

**ఈజీగా వచ్చే డబ్బుకోసం మోసపోతున్నారు:రాజమౌళి**

కాగా ఇదే సదస్సులో మాట్లాడిన ప్రముఖ సినీ దర్శకుడు రాజమౌళి తనదైన శైలిలో సైబర్ నేరాల గురించి చెప్పారు. డబ్బులపై దురాశతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని, ఇదే సమయం లో ఈజీగా వచ్చే డబ్బుల కోసం అమాయకులు మోసపోతు న్నారని ఆయన అన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో పూర్తిగా అవగాహన లేక పోవడం వల్లే 80 శాతం నేరాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రత్యక్ష యుద్ధం పోయి సైబర్ యుద్ధం జరుగు తోందని ఆయన తెలిపారు. తన అనుచరుడికి ఎదురైన అనుభవం గురించి రాజమౌళి చెబుతూ షూటింగ్ సెట్‌లో వుండగా ఓ వ్యక్తికి సైబర్ కాల్ వచ్చిందని, బ్యాంక్ మేనేజర్‌గా పరిచయం చేసుకుని ఓటిపి చెప్పాలని కోరాడని, ఇది నిజమని నమ్మిన తన అనుచరుడు ఓటిపి చెప్పగానే ఖాతాలోని పది నెలల జీతం కొట్టేశారని ఆయన తెలిపారు. సైబర్ నేరాల విషయంలో అన్ని వర్గాల వారు నిరంతరం అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు.

# 18 యేళ్ల నుంచి తప్పించుకు తిరుగుతున్న నేరగాడి అరెస్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** అతడి పేరు క్షీర సాగర్. వయస్సు 72 సంవత్సరాలు ఒకప్పుడు ముంబాయి లోని దాదార్‌లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్‌లో బ్రాంచి మేనేజర్‌గా పనిచేశాడు. అయితే ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని కొత్తూరులో గల నందిగాంలో ఏర్పాటైన వాణి మెటాస్పిన్ స్టీల్ లిమిటెడ్ (శ్వేతా అలాయిస్ లిమిటెడ్) అనే కంపెనీలో జరిగిన గోల్‌మాల్‌లో నేరగాళ్లతో చేతులు కలిపినందుకు 2005లో ఇతగాడు అరెస్టయి బెయిలుపై వచ్చి అప్పటి నుంచి పరారీలో వుండగా ఇతగాడిని సిఐడి పోలీసులు 18 ఏళ్ల తరువాత తాజా గా అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ బుధవారం మీడియాకు వెల్లడించారు. వాణి మెటాస్పిన్ స్టీల్ లిమిటెడ్ (శ్వేతా అలాయిస్ లిమిటెడ్) అనే కంపెనీ 1995లో ప్రారంభం కాగా ఆ తరువాత కొన్నేళ్లకు పబ్లిక్ ఇష్యూకు వెళ్లింది. ఈ సందర్భంగా ప్రజల నుంచి షేర్ల రూపంలో నాలుగు కోట్ల మూడు లక్షల 61 వేల రూపాయలు ఈ కంపెనీ వసూలు చేసింది. అయితే దీని తరువాత కంపెనీలోని తొమ్మి ది మంది డైరెక్టర్లలో దుర్బుద్ధి పుట్టుకొచ్చి మోసానికి తెరలేపారు. ఇందులో మెజారిటీ షేర్లను రాంప్రతాప్ తయాల్ అనే డైరెక్టర్ అతని కుటుంబ సభ్యుల పేరిట మార్చు కున్నారు. ఈ వ్యవహారం అంతా ముంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్, సెబీ కార్యాలయంలో కూడా రికార్డయ్యింది. అయితే దీని తరువాత రాంప్రతాప్ తయాల్‌తో పాటు ఇతర డైరెక్టర్లు మోసానికి తెరలేపి ముంబాయిలోని దాదార్‌లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్‌లో బ్రాంచి మేనేజర్‌గా పనిచేస్తున్న క్షీరసాగర్‌ను కలుపుకుని మొత్తం షేర్లను డ్రా చేసుకుని ప్రజలను నిండా ముంచారు. ఇందు లో తయాల్ ఒక్కడే మూడు కోట్ల 71 లక్షల రూపా యల షేర్లను సొమ్ముచేసుకున్నాడు. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో 2005లో కేసు నమోద య్యింది. ఈ కేసులో నిందితులు అరెస్టయ్యారు. ఈ కేసులో కమీషన్‌కు కక్కుర్తి పడ్డ ముంబాయిలోని దాదార్‌లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్‌లో బ్రాంచి మేనేజర్ క్షీర సాగర్ అరెస్టయి బెయిలుపై వచ్చి పరారీలో వుండగా అతన్ని 18 ఏళ్ల తరువాత సిఐడి అధికారులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ కేసును సిఐడి ఎస్‌పి రాంరెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం విచారిస్తోంది.



అరెస్టయిన క్షీరసాగర్

# బఠిండా మిలిటరీ స్టేషన్‌లో దాడి



**ఛండీగఢ్, ఏప్రిల్ 12:** పంజాబ్‌లో ఓ సైనిక శిబిరంలో కాల్పులు జరగడం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. బుధవారం తెల్లవారుజామున 4.35 గంటల ప్రాంతంలో బఠిండాలోని మిలిటరీ స్టేషన్‌లో ఆగంతకులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా, పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. కాల్పులు వినిపించగానే స్టేషన్‌లోని క్విక్ రియాక్షన్ బృందాలు అప్రమత్తమై ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకొని గాలింపు చేపట్టాయి. దీంతో నిందితులు అక్కడి నుంచి పారిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారి కోసం వేట కొనసాగుతోంది. మిలిటరీ స్టేషన్‌ను మూసివేసి కార్డన్ సెర్చ్ చేపట్టినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఈ ఘటన సైనిక స్థావరంలోని శతఘ్ని యూనిట్‌లో చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. అక్కడ ఉన్న ఓ ఆఫీసర్స్ మెస్‌లో ఇది జరిగినట్లు భావిస్తున్నారు. మృతులను నిర్ధారించారు. ఆ ప్రదేశంలోనే సైనికుల కుటుంబాలు కూడా నివసిస్తున్నాయి. పౌర దుస్తుల్లో వచ్చిన ఇద్దరు వ్యక్తులు కాల్పులకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. రెండు రోజుల క్రితమే ఈ సైనిక స్థావరంలో ఒక ఇన్సాస్ రైఫిల్, 28 తూటాలు అదృశ్యమయ్యాయి. ఈ ఘటనలో వీటిని వాడి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన సమాచారం అందగానే పంజాబ్ పోలీసులు మిలిటరీ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. అయితే ఆ ప్రాంతాన్ని ఆర్మీ అధికారులు తమ అధీనంలోకి తీసుకోవడంతో వారిని లోపలికి అనుమతించలేదని బఠిండా సీనియర్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ వెల్లడించారు. కాగా కాల్పుల ఘటనలో ఉగ్రకోణం ఉండే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. బఠిండా వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన సైనిక స్థావరం. ఇక్కడ కీలకమైన 10వ కోర్ కమాండ్‌కు చెందిన దళాలు ఉన్నాయి. జైపూర్ కేంద్రంగా పనిచేసే సౌత్-వెస్టర్న్ కమాండ్ ఆధీనంలో ఈ స్థావరం పనిచేస్తుంది. బఠిండాలో పెద్ద సంఖ్యలో ఆపరేషనల్ ఆర్మీ యూనిట్లు, ఇతర కీలక పరికరాలు ఉన్నాయి.

# బర్డ్‌ఫ్లూతో ప్రపంచంలోనే తొలి మరణం..

**బీజింగ్, ఏప్రిల్ 12:** అత్యంతఅరుదైన హెచ్3ఎన్8 బర్డ్‌ఫ్లూ రకం వైరస్‌తో ప్రపంచంలోనే తొలి మరనం నమోదైంది. చైనాలోని గ్వాంగ్‌డాంగ్ రాష్ట్రానికి చెందిన 56యేళ్ల మహిళ ఈ బర్డ్‌ఫ్లూ కారణంగా చనిపోయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారికంగా వెల్లడించింది. ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా ఉపరకమైన హెచ్3ఎన్8 సోనిక మూడో వ్యక్తి ఈమే అని పేర్కొంది. ఈ మూడు కేసులు చైనాలో నమోదుకావడం విశేషం. గతేడాది ఇద్దరు ఈ వ్యాధి బారిన పడగా, ఇప్పుడు ఈ మహిళ దీని బారినపడి చనిపోయింది. హెచ్3ఎన్8 పక్షుల్లో సాధారణంగానే కనిపిస్తుందని, కానీ మనుషులకు ఇది వ్యాపించడం అత్యంత అరుదని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం ఈ బర్డ్‌ఫ్లూ రకం మనుషుల నుంచి మనుషులకు సోకే అవకాశమే లేదని చెప్పింది. అందుకే దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది.




# ఉత్తర కొరియా మరింత 'అణు' దూకుడు



**సియోల్, ఏప్రిల్ 12:** అణు పాటవాన్ని మరింతగా పెంచుకుంటామని ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ ప్రకటించారు. కొరియా ద్వీపకల్పంలో నానాటికీ పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశ అత్యున్నత సైనికాధికారులతో ఆయన సమావేశమయ్యారు. అమెరికా, దక్షిణ కొరియా సంయుక్త సైనిక విన్యాసాలకు దీటుగా రక్షణ సామర్థ్యాన్ని యుద్ధ సన్నద్ధతను పెంచుకోవడంపై భేటీలో లోతుగా చర్చ జరిగినట్లు అధికార కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. అణ్వాయుధ సామర్థ్యాన్ని భారీగా పెంచాలని ఈ సందర్భంగా అధికారులను కిమ్ ఆదేశించారు. దక్షిణ కొరియాతో మిలిటరీ హాట్‌లైన్ చర్చలకు కూడా అయిదు రోజులుగా ఉత్తర కొరియా ముందుకు రాకపోవడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. బహుశా ప్రస్తుత ఉద్రిక్తతలను బూచిగా చూపుతూ దూకుడు చర్యలకు దిగేందుకు ఉత్తర కొరియా యోచిస్తుండవచ్చని దక్షిణ కొరియా అనుమానిస్తోంది. 2023లో ఉత్తర కొరియా ఇప్పటికే 30కిపైగా క్షిపణి పరీక్షలు నిర్వహించింది. వీటిలో ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు కూడా ఉన్నాయి. 2022లో కూడా రికార్డు స్థాయిలో 70కి పైగా క్షిపణి పరీక్షలుజరిపింది. తమను అణ్వాయుధ దేశంగా అంగీకరించేలా, ఆర్థిక ఆంక్షలను సడలించేలా అమెరికాపై ఒత్తిడి పెంచడమే వీటి ఉద్దేశమని భావిస్తున్నారు. ఇరు దేశాల మధ్య అణుచర్చల్లో 2019 నుంచి ప్రతిష్టంభన నెలకొంది. ఉత్తర కొరియా 2017లో తొలిసారి అణుపరీక్షలు నిర్వహించింది.

# నిప్పులపై నడిచిన బిజెపి సీనియర్ నేత

భువనేశ్వర్, ఏప్రిల్ 12: బిజెపి అధికారి ప్రతినిధి సంబిత్ పాత్రా ఒడిశాలోని పూరి జిల్లాలో జరిగిన జాతరలో పాల్గొన్నారు. గ్రామదేవత దులన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో భాగంగా పది మీటర్ల వరకు ఏర్పాటు చేసిన అగ్నిగుండంపై నడిచారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన ట్విటర్ వేదికగా పంచుకున్నారు. ప్రజల శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. పూరి జిల్లాలోని రెబాటి రామన్ గ్రామంలో జరిగిన ఝూము జాతరలో పాల్గొన్నారు. నిప్పులపై నడిచి అమ్మవారిని పూజించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వారి శ్రేయస్సుకోసం అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. అగ్నిగుండంపై నడిచి అమ్మవారి దీవెనలు పొందడం వల్ల పుణ్యం పొందాను అని ఆయన ట్వీట్ చేశారు. ఝూము జాతరలో కోరికలు నెరవేరాలని అమ్మవారు దులన్‌ను ప్రసన్నం చేసుకోవడానికి భక్తులు నిప్పుల మీద నడవడం ఇక్కడ సంప్రదాయం. ఒడిశాకు చెందిన సంబిత్ పాత్రా 2010లో భారతీయ జనతా పార్టీలో చేరి తన రాజకీయ జీవితాన్ని మొదలుపెట్టారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో పాత్రా చురుకుగా పాల్గొనడంతో పార్టీ ఆయన్ను బిజెపి జాతీయ అధికార ప్రతినిధిగా నియమించింది. 2017లో అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆయన్ను ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కి నాన్ అఫీషియల్ డైరెక్టర్‌గా నియమించింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన పూరి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. కానీ బిజూ జనతాదళ్ అభ్యర్థి పినాకి మిశ్రాతో తలపడి ఓడిపోయారు. ప్రస్తుతం ఇండియన్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.



తెలంగాణ ప్రభుత్వం
పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం
మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా
'ఇ' - ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
1) నెం. E1/360/2022-23 తేది: 12.04.2023. 2) పనుల సంఖ్య: 4 (సివిల్ పనులు). 3) అంచనా ధర : రూ. 22.00 లక్షలు. 4) బిడ్ దాఖలు ప్రారంభ తేది: 13.04.2023 సా.4.00గం. 5) బిడ్స్ దాఖలుకు చివరి తేది: 18.04.2023 సా.4.00గం. వరకు. 6) బిడ్స్ తెరచుట: 18.04.2023 సా.4.30గం. వద్ద. 7) తదుపరి వివరాలకు : 9391019636, 7337557261, 9701425844 సంప్రదించవచ్చు. మరియు http://tender.eprocurement.gov.in చూడండి.
సం/-. కమిషనర్, పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్.
DIPR.No.253-PP/CL/Advt/1/2023-24 తేది: 12.04.2023

# మిస్టర్ 420 సుఖేష్ మరో సంచలన లేఖ

## బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితతో చాటింగ్ చేసినట్లు వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మనీలాండరింగ్‌తో పాటు అనేక చీటింగ్ కేసుల్లో అరెస్టయి తీహార్ జైల్లో వున్న మిస్టర్ 420 సుఖేష్ చంద్రశేఖర్ తాజాగా మరో సంచలన లేఖ విడుదల చేశాడు. ఈసారి ఇతగాడు విడుదల చేసిన లేఖ బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితతో చాటింగ్ చేసినట్లుగా వుంది. ఈ లేఖను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు ఈడీకి పంపడం గమనార్హం. దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో వచ్చిన డబ్బులను హవాలా రూపంలో హైదరాబాద్ నుంచి విదేశాలకు తాను మళ్లించానని అతను తెలిపాడు. ఇందులో కేజ్రీవాల్. సత్యేంద్ర జైన్, కవిత పాత్ర వుందని అతను తన లేఖలో తెలిపాడు. కవితతో తాను వాట్సాప్ చాటింగ్ చేసినట్లు కూడా అతను తెలిపాడు. బిఆర్ఎస్ కార్యాలయంలో తాను ఇచ్చిన 15 కోట్ల రూపాయల గురించి కవితకు చెప్పానని, ఈ విషయమై అరుణ్ రామచంద్ర పిళ్లైతో మాట్లాడాలని కవిత తనకు సూచించినట్లు సుఖేష్ తెలిపాడు. తాను సిస్టర్‌గా సంబోధించే మహిళ కవితేనని సుఖేష్ తెలిపాడు. కాగా సుఖేష్ మాటలను బిఆర్ఎస్ శ్రేణులు నమ్మడంలేదు. తెలుగు మాటలు రాని ఇతను తెలుగులో ఎలా చాటింగ్ చేశాడని వారు అనుమానం వ్యక్తం చేయసాగారు. కాగా సుఖేష్ చాట్‌లో మొదట కవితతో వున్నట్లుగా ఉంది. తరువాతి చాట్‌లో ఎకె బ్రో గా వుండగా దీనిని అరవింద్ కేజ్రీవాల్‌గా చెబుతున్నారు. మూడవ చాట్‌లో ఎస్‌కె బ్రో అంటే సత్యేంద్ర జైన్‌గా చెబుతున్నారు. ఆ తరువాతి చాట్‌లో మనీష్‌గా వుండగా అనంతరం అరుణ్‌గా వుంది. నాకు ఆప్ నేతలకు మధ్య జరిగిన 703 చాట్‌లలో ఇవి కొన్ని మాత్రమేనని సుఖేష్ తన లేఖలో వెల్లడించాడు.

### దిశ నిందితుల ఎన్‌కౌంటర్ కేసు విచారణ

## జస్టిస్ సిర్పూర్కర్ కమిషన్ నివేదికపై హైకోర్టులో పోలీసు అధికారుల సంఘం పిటిషన్

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన దిశ నిందితుల ఎన్‌కౌంటర్ కేసుపై జస్టిస్ సిర్పూర్కర్ కమిషన్ నివేదికపై తెలంగాణ పోలీసు అధికారుల సంఘం బుధవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈకేసు హైకోర్టులో విచారణ సాగుతుండడం తెలిసిందే. ఈ కేసులో సిర్పూర్కర్ కమిషన్ పోలీసు అధికారుల పాత్రను సవాల్ చేయడం తెలిసిందే. దీనిపై తెలంగాణ పోలీసు అధికారుల సంఘం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ ఈ కేసులో పోలీసుల పాత్రను శంకించడం తగదని పేర్కొంది. ఈ పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ ఉజ్జల్‌భూయాన్, జస్టిస తుకారాంజీల ధర్మాసనం విచారణకు స్వీకరించింది. పోలీసు అధికారుల సంఘం తరపున వాదించిన న్యాయవాది నిరంజన్ రెడ్డి కమిషనర్ల నివేదికలు క్రిమినల్ కేసుల్లో వర్తించవని తెలిపారు. సిఆర్‌పిసి ప్రకారం నడచుకోవాలని ఆయన వాదించారు. జస్టిస్ సిర్పూర్కర్ కమిషన్‌ను నిజనిర్ధారణ కోసం సర్కారు ఏర్పాటు చేసిందని, అంతమాత్రాన ఈ కమిషన్ చెప్పిందంతా వేదంకాదని ఆయన అన్నారు. కమిషన్‌సూచనల ప్రకారం పోలీసులపై చర్యలు తీసుకోవద్దని ఆయన కోరారు. కాగా జస్టిస్ సిర్పూర్కర్ కమిషన్ దర్యాప్తుకు సంబంధంచిన అనేక అంశాలను తన పరిధిని దాటి నివేదికలో కామెంట్ చేసిందని, ఇది చట్టరీత్యా చెల్లదని న్యాయవాది తెలిపారు. కాగా దీనిపై విచారించిన హైకోర్టు తదుపరి విచారణను జూన్ 21తేదీకివాయిదా వేసింది.

# కెసిఆర్ కుటుంబం స్వార్థానికి హైదరాబాద్ బలి

- అనుమతి లేని చోట 21 అంతస్తుల భవనానికి అనుమతి
- రూ.100కోట్ల విలువైన ఆస్తి రూ.17కోట్లకే కొట్టేసిన కెసిఆర్
- 2704 గజాల భూమిని అప్పనంగా పొందిన దామోదర్‌రావు
- విధ్వంసానికి కారణమైన డి9 గ్యాంగును వదిలే ప్రసక్తేలేదు
- గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మీడియా సమావేశం



**హైదరాబాద్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ కుటుంబం తమ స్వార్థానికి హైదరాబాద్ నగరాన్ని బలి చేస్తున్నారని, తొమ్మిది సంవత్సరాల పాలనలో హైదరాబాద్ నగరం విధ్వంసానికి గురైందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ తెచ్చుకున్నది కెసిఆర్ కుటుంబం కోసమా? అని ప్రశ్నించారు. తాను చేస్తున్నది రాజకీయ విమర్శలు కాదని, నగర భవిష్యత్తు కోసమేనని చెప్పారు. నిజాం కూడా హైదరాబాద్ నగరంలో ఇంత విధ్వంసం సృష్టించలేదని పేర్కొన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భూ దోపిడిలో భాగంగా రూ.100కోట్ల విలువైన ఆస్తిని రూ.17కోట్లకు కెసిఆర్ కుటుంబం కొట్టేసిన వైనాన్ని మీడియాకు వెల్లడించారు. బంజారాహిల్స్, జుబ్లిహిల్స్ ప్రాంతాల్లో నిర్మాణాలకు ప్రత్యేక నిబందనలు ఉన్నాయని, కెబిఆర్ పార్కు దగ్గర నిర్మాణాలకు కూడా ప్రత్యేక నిబంధనలు ఉన్నాయని తెలిపారు. అయితే ఎత్తయిన ప్రదేశాలు కావడంతో విమానాల రాకపోకలకు అడ్డూరాకుండా నిర్మాణాల కోసం ఎయిర్‌పోర్టు అథారిటీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని, అయితే నేషనల్ పార్కు అయిన కెబిఆర్ పార్కు చుట్టూ అక్రమ నిర్మాణాలఅ కోసం నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. కెబిఆర్ పార్కు సమీపంలో గతంలో వాణిజ్య కాంప్లెక్స్‌లు, నిర్మాణాలు ఈ స్థాయిలో లేవని, జుబ్లిహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాలలో ఇళ్ల నిర్మాణానికి మూడు అంతస్తులు, వాణిజ్య భవనాలకు ఐదు అంతస్తులకు మాత్రమే అనుమతులు ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే పెరిగాయని పేర్కొన్నారు. కెబిఆర్ పార్కు నుంచి క్యాన్సర్ ఆసుపత్రికి వెళ్లే దారిలో బిసి స్టడీ సర్కిల్ సమీపంలో నిజాం నవాబుకు సంబందించి భవనం ఉందని, ఈ భవనాన్ని కుర్ర శ్రీనివాస్‌రావుకు చెందిన కెఎస్ అండ్ సిఎస్ డెవలపర్స్ అనే సంస్థ కొనుగోలు చేసిందని, దాన్ని నిబంధనలకు విరుద్దంగా కూలగొట్టారని ఆరోపించారు. ఈ విషయాన్ని తమ శాసనసభ్యుడు సంపత్‌కుమార్ అసెంబ్లీలో మున్సిపల్ చట్టంపై చర్చ సందర్భంగా లేవనెత్తితే కెసిఆర్ దబాయించే ప్రయత్నం చేశారన్నారు. ఆక్కడ భారీ అపార్ట్‌మెంట్ కట్టేందుకు అనుమతి ఇచ్చారని, ఇందుకోసం ప్రతిఫలంగా ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు దామోదరరావు 2700 గజాల భూమిని స్థలాన్ని అప్పనంగా తన పేరు మీద రాయించుకున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మొత్తం 7415 గజాలు, 500 గజాలరోడ్డు వెడల్పు పోగా 6900 గజాలు మిగిలిందన్నారు. ఇందులో 1200 గజాలు గ్రీన్ బెల్ట్, మిగిలిన 5800 గజాలకు 60వేల చదరపు అడుగులకు మాత్రమే అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని, కానీ దానికి విరుద్ధంగా 2016లో అనుమతి పొందారని తెలిపారు. 2019లో రెండోసారి ప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీనివాస్‌రావు ఆస్తిని బదలాయించుకున్నారని, ప్రతిఫలంగా నిబంధనలకు విరుద్ధంగా ఐదు అంతస్తుల భవనానికి అనుమతి లేని చోట 21 అంతస్తులకు అనుమతి ఇచ్చారన్నారు. మూడు వేల గజాల స్థలంలో 21 అంతస్తులకు ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. భారీగా జరిగిన ఈ భూదోపిడిలో రూ.100కోట్ల విలువైన 2704 గజాల భూమిని రూ.17కోట్లకే కెసిఆర్ కొట్టేసారని ఆరోపించారు. గురువారం ఉదయం 11గంటలకు ఆ భవనం వద్దకు తీసుకుని వెళ్లి చూపిస్తానన్నారు. కెసిఆర్, కెటిఆర్, సోమేష్‌కుమార్, అరవింద్‌కుమార్, జయేష్‌రంజన్, రంగారెడ్డి, హైదరాబాద్ కలెక్టర్లు, మరో ఇద్దరు ఐఏఎస్‌లు కలిసి డి9(దావుద్ 9) గ్యాంగ్ తెలంగాణలో విధ్వంసం సృష్టిస్తున్నారని, ఎవ్వరిని వదిలే ప్రసక్తి లేదన్నారు. 20 శాతం భూమిని రాసిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు అనుమతులు ఇచ్చేస్తున్నారని రేవంత్ దుయ్యబట్టారు. ఈ భూ దందా వెనకున్న ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మల్లు రవి, ఉపాధ్యక్షులు చామల కిరణ్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్, మల్‌రెడ్డి రాంరెడ్డి, మెట్టు సాయికుమార్, గౌరిశంకర్, చరణ్‌లుపాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన మహారాష్ట్ర నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్12:** బిఆర్ఎస్ పార్టీలోకి చేరికల జోరు కొనసాగుతున్నది. బిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న పథకాలతో పురోగామి రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిన తీరుతో స్ఫూర్తి పొంది... వేర్వేరు రాష్ట్రాల్లోని పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న తీరు సమకాలీన రాజకీయాలను ప్రభావితం చేస్తున్నది. మహారాష్ట్రలోని పల్లె పల్లెకు విస్తరిస్తామన్న బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రకటనకు అనుగుణంగానే మహారాష్ట్ర నుంచి బిఆర్ఎస్‌లోకి వలసలు శరవేగంగా సాగుతున్నాయి. బుధవారం హైదరాబాద్ లోపలువురు రాజకీయ నాయకులతో పాటు రంగాలకు చెందిన వృత్తి నిపుణులు, ప్రముఖులు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నాసిక్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మణ్ సబలే, అర్థోపెడిక్ డాక్టర్ బిలాల్ షేక్, అడ్వకేట్ ఎన్‌కె. మహాజన్, క్రిస్టియన్ ట్రైబల్ కమ్యూనిటీ స్టేట్ ప్రెసిడెంట్ సందీప్ దేవ్రే, లాథూర్‌లోని దేన్నీ కార్పొరేటర్ సూర్యవంశి అమిత్ విజయ్ ప్రకాశ్, భుసావల్‌కు చెందిన నితిన్ తయాడే, స్వాభిమాని షెట్కారీ సంఘటన్ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సోమ్‌నాథ్ బోరడే, గంగాఖేడ్ మున్సిపాలిటీ కార్పొరేటర్లు తుకారం తాండడే, బాలా సాహెబ్ రేక్, పాలం మున్సిపాలిటి కార్పొరేటర్లు బబ్లూ సైయద్, చాంద్ పఠాన్, బీడ్ కో ఆపరేటీవ్ బ్యాంక్ మెంబర్ శివాజీ రావ్ ఘోడకే, స్వాభిమాని పక్ష్ జిల్లా అధ్యక్షుడు కుల్దీప్ కర్పే తదితరులు చేరారు.

# మల్లాపూర్ పారిశ్రామిక వాడలో భారీ అగ్నిప్రమాదం

## వరుసగా మూడు కంపెనీలకు మంటలు, భారీగా ఆస్తినష్టం





కంపెనీ నుంచి ఎగిసిపడుతున్న మంటలు, అగ్నిప్రమాదం ఘటన గురించి స్థానికులతో మాట్లాడుతున్న రాచకొండ సీపీ చౌహాన్, డీసీసీ జానకి తదితరులు

**హైదరాబాద్ (నాచారం), ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ పారాశ్రామిక వాడంలో బుధవారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. మల్లాపూర్ రోడ్ నెం.1లో ఉన్న జీపీ ఇండస్ట్రీస్ పేయింటింగ్స్ తయారీ కంపెనీలో ప్రమాదం సంభవించగా పక్కనే ఉన్న వాసవి డిస్ట్రిబూటర్ కంపెనీ(చిప్స్, అల్దిరామ్ గోదాం)తో పాటు మరో కంపెనీకి కూడా మంటలంటుకు న్నాయి. రసయానాల డబ్బాలు, పెంయింట్స్ ఉండటంతో మం టలు ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. పేయింట్స్ కంపెలో మల్టి కలర్స్‌ను తయారు చేసే ప్రక్రియలో భాగంగా యంత్రం వద్ద అకస్మాత్తుగా విద్యుత్ షాక్ షార్ట్ షర్క్యూట్ సంభవించిందని తెలిసింది. వరుసగా మూడు కంపెనీలకు మంటలు అంటుకోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. పక్కపక్కనే ఉన్న కంపెనీలకు భారీగా మంటలంటుకోవడంతో మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. భారీగా మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో స్థానికులు, కంపెనీల వారు భయంతో ఉరుకులు పరుగులు తీశారు. ఘటనాస్థలానికి ఫైరింజన్లు చేరుకొని మంటలను ఆర్పేప్రయత్నం చేసినా అదుపులోకి రాలేదు. దట్టమైన పొగ కమ్మివేయడంతో మంటలను ఆర్పేందుకు సిబ్బందికి ఇబ్బందిగా మారింది. రాత్రి వరకు మంటలు అదుపులోకి రాలేదు. ఈ ప్రమాదంతో భారీ ఆస్తీ నష్టం వాటిల్లినప్పటికి ఎంపెనీలో కార్మికులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మంటలు ఆర్పేందుకు మౌలాలి, నాచారం, చర్లపల్లి తధిత అగ్నిమాపక సిబ్బంది సుమారు 10 శకటాలతో మంటలను ఆర్పిందుకు ప్రయత్నించారు. అయినా మంటలు అదుపులోకి రాలేదు. ఘటనా స్థలానికి రాచకొండ సీపీ చౌహాన్, డిసీపీ జానకితో పాటు పలువురు పోలీస్ అధికారులు చేరుకున్నారు. ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. నాచారం పోలీసులు ప్రమాదంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వార్త

తన ఆర్థికస్థితిని మించి జీవించేవాడు ఆటుపోట్లకు గురవుతాడు.

-అడిసన్

# ఆర్భాటమే తప్ప ఆరాటమేది?

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం,ఆవశ్యకత గురించి అందరు పెద్దలు పదేపదే చెబుతూనే ఉంటారు.అమ్మ భాషలోని ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదనే విషయం తెలియనివారు లేరు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడం, విద్యా రూపంలో అందించే ప్రయత్నాలు చేయకపోవడంతో కాలగర్భంలో కలిసిపోతున్నాయి. రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగుభాష పరిస్థితి కూడా అంత ఆశాజనకంగా లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్శీ, ఉర్దూ, పోర్చుగీస్, ఆంగ్లంతోసహా అనేక భాషల ప్రభావాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగు ప్రస్తుతం నిరాదరణకు లోనవుతున్నదేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై రెండు రాష్ట్రాల్లోనూ పాలకులకు అభిమానం, ప్రేమ, వాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటి చెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ప్రపంచ మహాసభల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. భాషకోసం ఒక మహాసభను ఏర్పాటు చేయడం దేశంలోనూ మొదటిసారిగా 1975లో తెలుగుకోసమే ప్రారంభమైంది. ఆ తర్వాతనే పొరుగునున్న తమిళులు తమ భాష కోసం సభలు ఏర్పాటు చేయడం ఆరంభించారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2017 తెలుగు మహాసభలను పెద్దఎత్తున నిర్వహించింది. ఇదంతా తెలుగు భాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగువెలుగులను నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే. మరొకపక్క తెలుగురాష్ట్రాల్లోనూ క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులోపడి తెలుగుకు అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం.తెలుగుభాషకు జరుగుతున్న ద్రోహం, అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గూర్చి పరిశీలిస్తే ఆవేదన కలగకతప్పదు. ఇదంతా పరాయిప్రభువులో మరెవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారినమాట వాస్తవమే కావచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు,తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారున్నారు. అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే. అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవాల్సిందే. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానాన్ని పెంచుకోవడం తప్పుకాదు. మాతృభాషగా విశేషస్థానాన్ని కలిగిన తెలుగును బలిపెట్టి మరోభాషకు అగ్రతాంబూలం ఇవ్వడం క్షమించరాని నేరం. ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాల్లో అధికశాతం దేశాలు ఉన్నత విద్యతోసహా సాంకేతిక విద్యతోపాటు అన్ని తమతమ మాతృభాషల్లోనే బోధన చేస్తున్నారు. సాంకేతిక శాస్త్రం, వైద్యవిద్యశాస్త్రంతోపాటు అన్నీ తమతమ భాషల్లో తర్జుమా చేసుకుంటున్నారు. కానీ భారత్‌లో ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ఆంగ్లభాష మోజులో పడి తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయింది.ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది పాలకులనే. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలుచేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. పేరుకు అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల్లో ఏర్పడిన తర్వాత రెండు అధికార భాషా సంఘాలు ఏర్పడ్డాయి. ఏదోనామ మాత్రపు అధికారాలు తప్ప కనీసం కార్యాలయాల్లో తెలుగును అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలనైనా కట్టబెట్టలేదు. గతంలో పనిచేసిన అధికారభాషా సంఘం అధ్యక్షులు జిల్లాల్లో పర్యటించి ఏమేరకు అమలు చేస్తున్నారో, చేయకపోతే ఎందుకు చేయలేదంటూ సమీక్షలు,సమావేశాలు పెట్టి అధికారులకు నోటీసులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు. అవి అలంకారప్రాయంగా తయారైపోయాయి. ఇక ఎట్టకేలకు దశాబ్దాల పోరాటం తర్వాత తెలుగుభాషకు ప్రాచీనహోదా వచ్చింది. తెలుగుభాషాభిమానులు న్యాయస్థానాలను ఆశ్రయించి పొరుగునున్న తమిళనాడులో తమిళ భాష గుర్తింపుపొందిన తర్వాత కొన్నేళ్లకు కానీ తెలుగుకు ప్రాచీన హోదా లభించలేదు. వాస్తవంగా చూస్తే తెలుగు భాషకు సుదీర్ఘచరిత్ర ఉంది. క్రీ.పూ కూడా తెలుగుజాతి ఉన్నట్లు ఆధారాలు స్పష్టంగా ఉన్నాయి. క్రీ.పూ రెండు వందల సంవత్సరాల నుంచి తెలుగు ఉనికినిచాటే ఎన్నో శాసనాలున్నాయని మన పరిశోధకుల వాదన.ఆంధ్రప్రదేశ్‌లోని కడపజిల్లా, కులమల్ల, ఎర్రగుడిపాడువద్ద లభించిన శాసనాలు క్రీ.శ 575కు సంబంధించినవి. వీటిని చోళవంశానికి చెందిన రాజు ఎరికల్ ముదిరాజ్ ధనుంజయుడు చెక్కించారని చరిత్ర చెబుతున్నది. అంతకుముందు శాతవాహన రాజుహాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించిన గాథా, సప్తశతిలోఎన్నో తెలుగుపదాలున్నట్లు చరిత్రకారులు స్పష్టం చేస్తు న్నారు. అలాగే తెలంగాణలోని ఆదిలాబాద్,కరీంనగర్, వరంగల్ తదితర జిల్లాల్లో ఎన్నో ఆధారాలు లభించాయి. ఏ కోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేల ఏళ్లకుపైగా చరిత్రఉన్నట్లు తెలుస్తున్నది. మాతృభాష పరిరక్షణ కు ఇంటినుంచే శ్రీకారం చుట్టాలి. ఆ తర్వాత బడిలో, గుడిలో ప్రాధాన్యత పెంచాలి. అందుకు పార్టీలకు అతీ తంగా నేతలు త్రికరణ శుద్ధిగా కృషిజరగాలి. అన్నింటికంటే ముందుగా ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలవుతుంది.

# దక్షిణ రాష్ట్రాలపై ఉత్తరాది కుట్ర

**పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గకుండా ఉండేందుకు దక్షిణాది రాష్ట్రాలంతా ఒక్కటై కేంద్రంతో పోరాడాల్సిన అవశ్యకత ఏర్పడింది. పోరాడకుంటే ఉత్తరాది పార్టీ ఆధిపత్యం కలిగిన కేంద్ర ప్రభుత్వం వినిపించుకునే పరిస్థితి లేదు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించినట్లు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడినట్లు ప్రత్యేక కార్యాచరణను రూపొందించుకోవాల్సిన అవసరమున్నది. దీనికోసం ముందుగా ప్రాంతీయపార్టీలను బతికించుకోవాల్సిన అవసరమున్నది. దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ఉత్తరాది పార్టీలు పాగావేస్తే హైకమాండ్ అంటూ ఇక్కడి నేతలు నోరువిప్పే అవకాశముండదు. అందకు ప్రధాన జాతీయ పార్టీలను సమాన దూరంలో ఉంచుతూ ప్రాంతీయపార్టీలను ఆదరించాల్సిన అవసరమున్నది. అప్పుడేకేంద్రాన్ని ప్రశ్నించే, నిలదీసే అవకాశముంటుంది.**



ఫిరోజ్‌ఖాన్

నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై చూపుతున్న వివక్ష స్పష్టంగా అర్థమవుతున్నది. దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి చెల్లిస్తున్న పన్నుల్లో 20 నుంచి 50 శాతం మాత్రమే తిరిగి పొందుతుండగా, అదే బీహార్, యూపి వంటి ఉత్తరాది రాష్ట్రాలు తాము చెల్లించిన పన్నుల్లో ఐదు నుంచి పదిహేనురెట్లు ఎక్కువగా పొందుతున్నాయి. ఈ అన్యాయంపై దక్షిణాది రాష్ట్రాలు గళమెత్తుతున్నా, కేంద్రంలో పట్టించుకునే వారు లేరు. అయితే ఇప్పుడు ఆ గళాన్ని కూడా అణచివేసే కుట్ర జరుగుతున్నది. 2026లో జరిగే పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే ప్రమాదముంది. 2011 లేదా 2021 జనాభా లెక్కల పునర్విభజన జరిగితే సీట్లసంఖ్య 888 నుంచి వెయ్యి వరకు పెరగొచ్చు. అయితే ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలు ఎంతో లాభపడుతుండగా, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదమున్నది.ఈ అన్యాయాన్ని ఎలా సరిచేస్తామో చెప్పేందుకు సైతం కేంద్రం సిద్ధంకావడం లేదు. జనాభా నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించి, అభివృద్ధిలో దూసుకెళ్లడమే దక్షిణాది రాష్ట్రాలకు శిక్షగా మారుతున్నది. దేశంలో ప్రస్తుతం 545 పార్లమెంటు నియోజకవర్గాలు (లోక్‌సభ) ఉన్నాయి. వీటిలో 543 మంది ప్రత్యక్షంగా ఎన్నికల ద్వారా లోక్‌సభలో అడుగుపెడతారు. అయితే 1951-52లో దేశ జనాభా 36కోట్లు. అప్పుడు లోక్‌సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశజనాభా 54 కోట్లు.అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో ఎమర్జెన్సీ సమయంలో లోక్‌సభ సీట్లసంఖ్యకు మరో 25ఏళ్లపాటు 1971 జనాభాలెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా అప్పట్లో ప్రధానిగా ఉన్నా వాజ్‌పేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ స్థానాల సంఖ్యనుపెంచకుండా పునర్ వ్యవస్థీకరణచేశారు. కొన్ని జనరల్ స్థానాలను ఎస్సీ,ఎస్టీ వర్గాలకు కేటాయించి వారి ప్రాతినిధ్యం పెంచారు. లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మరోసారి అధికారంలోకి వస్తే 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని బిజెపి భావిస్తున్నది.కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వచ్చినా ఆ పని చేయక తప్పే పరిస్థితులులేవు. ప్రస్తుతం 2011 సెన్సెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కరోనా కారణంగా 2021 జనగణనను వాయిదా వేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నందున 2021లో చేపట్టాల్సిన జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా అనేది అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నపార్టీ నిర్ణయం తీసుకోనున్నది. ఉత్తర ప్రదేశ్‌లో ప్రస్తుతం సీట్లసంఖ్య 80, పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్లసంఖ్య 160కిపైగా పెరిగే అవకాశముంది. అంటే సీట్ల సంఖ్య దాదాపు రెట్టింపు అవుతుంది. ఆ రాష్ట్ర ప్రాతినిధ్యం 14.7 శాతం నుంచి 16 శాతానికి పెరుగుతుంది. రాజస్థాన్‌లో ప్రస్తుతం 25 ఎంపి సీట్లు ఉండగా, అవికూడా 52కి పెరుగుతాయని అంచనా. ఇక్కడకూడా సీట్లు రెట్టింపు అవుతున్నాయి. అలాగే బీహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లోసీట్లు కూడా గణనీయంగా పెరిగే అవకాశాలున్నాయి. తెలంగాణ లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 39కి పెరిగే అవకాశముంది. దీనిద్వారా పార్లమెంటులో తెలంగాణ ప్రాతినిధ్యం 3.1శాతం నుంచి 3.3 శాతానికి చేరుకుంటుంది. అదే ఆంధ్రప్రదేశ్‌ను తీసుకుంటే సీట్లసంఖ్య 25నుంచి 52కు పెరుగుతుండగా ఎపి వాటామాత్రం 4.6 శాతంనుంచి 4.3 శాతానికి పడిపోయింది.



తమిళనాడులో 28శాతం సీట్లు పెరగనుండగా కేరళలో కేవలం ఒక్క శాతం మాత్రమే సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇలా అయితే పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యం 7.2 శాతం నుంచి 6.4 శాతానికి, కేరళ ప్రాతినిధ్యం3.7శాతం నుంచి 2.9 శాతానికి పడిపోతుంది. 1967లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టినప్పుడు దక్షిణ భారత రాష్ట్రాలు కొన్ని లోక్‌సభ స్థానాలను కోల్పోయాయి. 1962లో తీసుకొచ్చిన నియోజకవర్గాల పునర్విభజన చట్టం కింద లోక్‌సభ స్థానాల సంఖ్య 505 నుంచి 502కి పెరిగింది. అయితే సభలో తమిళనాడు స్థానాలసంఖ్యను 41నుంచి 39కి తగ్గించారు. ఉమ్మడి ఎపి సీట్లు కూడా 43 నుంచి 41కి తగ్గాయి.(1977లో 42కి పెరిగాయి).విభిన్న ప్రాంతాలు,రాష్ట్రాలు ఉన్న మన దేశంలో సభ్యుల సంఖ్య పెంచడంలో ఏమాత్రం తేడావచ్చినా రాజకీయంగా తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది.జనాభా తక్కువ ఉన్న రాష్ట్రాలు పార్లమెంటులో తమ ప్రాతినిధ్యం తగ్గడానికి ఏమాత్రంఒప్పుకోవు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల సీట్లసంఖ్యపరంగా చాలా నష్టపోతాయి.అంతేకాకుండా బిజెపి, కాంగ్రెస్ వంటి పార్టీలు బలంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో సీట్లు పెరుగుతాయి. దీంతో కేవలం నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటగలిగిన పార్టీలు కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకునే అవకాశాలున్నాయి. సమాఖ్యవ్యవస్థ కలిగిన భారతదేశంలో పన్నులవ్యవస్థ అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రెండింటి చేతిలో ఉంది. జిఎస్టీ అనంతరం ఏ పన్ను అయినా సగం నేరుగా కేంద్రానికి వెళ్లనుంది. పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గితే రాబోయే రోజుల్లో దక్షిణాది నుంచి కేంద్రానికి వెళ్లిన ఆ డబ్బులు ఇక తిరిగిరాకపోవచ్చనే భయం దక్షిణాది రాష్ట్రాల నుంచి వ్యక్తమవుతున్నది.అంతేకాకుండా దేశంలో మొదటి నుంచి ఉత్తరాది ఆధిపత్యమే ఎక్కువ. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని నెత్తిన రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. హిందీరాని వారిని అంటే దక్షిణాది వారిని దేశంలో రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారనే విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి. పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గితే కేంద్రం నుంచి ఇలాంటి ఒత్తిళ్లు మరింత పెరిగే ప్రమాదముంది. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన సీట్లతో అవసరం లేకుండా ఉత్తరాది వారే ప్రధానికావచ్చు. దక్షిణరాష్ట్రాల ప్రజల నిరసనలకు, వినతులకు విలువిచ్చే అవకాశముండదు. 2026లో లేటెస్ట్ సెన్సెస్ ప్రకారం నియోజకవర్గాల విభజన జరిగితే దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం శాశ్వతం అయ్యే ప్రమాదముంది. ఇది రాజకీయంగా, భాష, సంస్కృతిపరంగా, నిధులపంపకం. ఇలా అన్ని రంగాల్లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు కేంద్ర ప్రభుత్వం చాలా కసరత్తు చేయాల్సిన అవసరమున్నదని రాజకీయ విశ్లేషకులు, మేధావులు అభిప్రాయపడుతున్నారు. ముందుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని పేర్కొంటున్నారు. ప్రజాభిప్రాయాన్ని సేకరించాకే, దానికి అనుగుణంగా నియోజకవర్గాల పునర్విభజనకు ముందడుగులు వేయాల్సిఉన్నది. అంతేకాకుండా తమిళనాడులో గతంలో నియోజకవర్గాలను తగ్గించడంపై మద్రాస్ హైకోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు పంపింది. రాష్ట్రాలకు ప్రాతినిధ్యం పునరుద్ధరించాలని, లేకుంటే తగిన ద్రవ్య పరిహారం చెల్లించాలని స్పష్టం చేసింది. లేదా సీట్ల సంఖ్య తగ్గినా రెండు రాష్ట్రాలకు అధిక రాజ్యసభ స్థానాలను ఇవ్వడం ద్వారా ఆ నష్టం ఎందుకు పూడ్చకూడదని ప్రశ్నించింది. జనాభా మార్పుతో సంబంధం లేకుండా అదే సంఖ్యలో లోక్‌సభ నియోజకవర్గాలను ప్రకటించేందుకు అవసరమైతే రాజ్యాంగంలోని 81వ అధికరణను సవరించడానికి వీలుందోలేదో కేంద్రం పరిశీలించాలని సూచించింది. మద్రాస్ హైకోర్టుతోపాటు రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్న పరిష్కార మార్గాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటే బాగుంటుంది. అంతేకాకుండా ప్రత్యేక కమిటీవేసి అన్నిరాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి ఆ తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన గురించి ఆలోచిస్తే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభించే అవకాశముంటుంది. పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గకుండా ఉండేందుకు దక్షిణాది రాష్ట్రాలంతా ఒక్కటై కేంద్రంతో పోరాడాల్సిన అవశ్యకత ఏర్పడింది. పోరాడకుంటే ఉత్తరాది పార్టీ ఆధిపత్యం కలిగిన కేంద్ర ప్రభుత్వం వినిపించుకునే పరిస్థితి లేదు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించినట్లు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడినట్లు ప్రత్యేక కార్యాచరణను రూపొందించుకోవాల్సిన అవసరమున్నది. దీనికోసం ముందుగా ప్రాంతీయపార్టీలను బతికించుకోవాల్సిన అవసరమున్నది. దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ఉత్తరాది పార్టీలు పాగా వేస్తే హైకమాండ్ అంటూ ఇక్కడి నేతలు నోరువిప్పే అవకాశముండదు. అందకు ప్రధాన జాతీయ పార్టీలను సమాన దూరంలో ఉంచుతూ ప్రాంతీయపార్టీలను ఆదరించాల్సిన అవసరమున్నది.అప్పుడేకేంద్రాన్ని ప్రశ్నించే,నిలదీసే అవకాశ ముంటుంది. ఉద్యమాలను నిర్మించేందుకు ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవశ్యకత ఉన్నది. లేకుంటే భారతదేశంలో దక్షిణాది ప్రజలు రెండో శ్రేణిపౌరులుగా మిగిలిపోయే ప్రమాదముంది.●

గుణానికి మనకంటే ఎక్కువ వాళ్లతోనూ, ధనానికి మనకంటే తక్కువ వాళ్లతోనూ పోల్చుకోవాలి.



మాతృశ్రీ అనసూయాదేవి

గడ్డిపోచలోని గాంభీర్యాన్నిగాని, పుష్పంలోని సౌందర్యాన్ని గాని తిరిగి తీసుకురాలేము. అందుకే ఆవేదన అనవసరం.



వర్డ్స్‌వర్త్

# ప్రజావాక్కు



## పెరిగిన పులుల సంఖ్య

**ఇటీవల** ప్రధానమంత్రి దేశంలోని పులుల గణాంకాలను విడుదల చేశారు. దేశంలో ఐదేళ్ల క్రితం 2,226గా ఉన్న పులుల సంఖ్య 3,167కు పెరిగింది. జీవ వైవిధ్యాన్ని కాపాడడంలో పర్యావరణాన్ని పరిరక్షించడంలో జంతుజాలం ఎనలేని ప్రాధాన్యతను కలిగిఉంది. పులుల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ద్వారా పులుల సంఖ్య పెరిగిందనడంలో సందేహం లేదు. అయితే యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన పడమటి కనుమలలో పులుల సంఖ్య 981 నుంచి 824కితగ్గడం ఆందోళన కలిగిస్తుంది. దేశంలో పులుల సంఖ్య పెరగడానికి టైగర్ ప్రాజెక్టు పథకం ఎంతగానో దోహదం చేసింది. ప్రపంచంలోని పులులలో 70 శాతం మనదేశంలోనే ఉండడం సంతోషకరమే అయినా వేటగాళ్ల బారి నుంచి పులులను పరిరక్షించడం ఎంతో అవసరం. అలాగే అభివృద్ధి పేరిట అడవులను నాశనం చేయడం ఎన్నో జీవజాతుల మనుగడకు ఆటంకంగా మారింది.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఇది మరీ విడ్డూరం

**తాను** కోర్టుకు వస్తే ట్రాఫిక్ సమస్య వస్తుందని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉంది. ట్రాఫిక్ సమస్య వస్తుందని ఏ కార్యక్రమమైనామానుకున్నారా?అధికారిక కార్యక్రమాలే కాకుండా వివాహాలు, మరణించిన వారి నేతల కుటుంబాలను పరామర్శించడానికి, చివరకు పీఠాధిపతుల దగ్గరకు పోవడానికి రాని ట్రాఫిక్‌సమస్యలు కోర్టువాయిదాకు వస్తుందా? న్యాయవ్యవస్థ అంటే అంత చులకన భావనా? అసలు ఆ కోడికత్తి కేసు మీదే ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయి. నిందితుని ప్రాణాలకు కూడా ముప్పు ఉందని సామాజిక మాధ్యమాల్లో కథనాలు వస్తున్నాయి. ఇప్పటికే కేసు విచారణ చాలా ఆలస్యం అయింది. త్వరగా పరిష్కారం కావడానికి అందరూ సహకరించాల్సిన అవసరం ఉంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## రుణాల ఉచ్చులో యువత

**తెలుగు** రాష్ట్రాలలో సులభ లోన్‌యాప్‌లహవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువ వడ్డీ, ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలో క్షణాలలో రుణాల మంజూరువంటికారణాల వలన యువతసులభంగా ఈ యాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు. మొబైల్‌ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా అంగీకారం తెలపడంతో యువత మరీ తొందరపాటు ప్రదర్శిస్తున్నారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

## డిఎస్సీ నియామకాల్లో రిజర్వేషన్లు!

**ఇటీవల** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లను మినిమమ్ టైం స్కేల్ కింద తీసుకుంటూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా సీనియారిటీ జాబితాలను తయారు చేసి అభ్యర్థుల నియామకాలు చేపట్టడానికి సిద్ధమైంది. దీని కారణంగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీ అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఇప్పటికే రిజర్వేషన్స్ పాటించకుండా ఎంపిక జాబితాలను తయారు చేసిన నేపథ్యంలో ఆ జాబితాలను రిజర్వేషన్లు పాటిస్తూ సవరించాల్సినదిగా కోరుతూ విద్యాశాఖ అధికారులను పలుఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.కాబట్టిరాష్ట్రవ్యాప్తంగా ఇవ్వబోతున్న 1998 డిఎస్సీ నియామకాల్లో రాజ్యాంగపరంగా అమలు చేయాల్సిన ఎస్సీ,ఎస్టీ, బిసి,వికలాంగుల రిజర్వేషన్లు అమలుచేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఇవ్వనున్న 4072పోస్టులలో ఎస్సీ15శాతం, ఎస్టీ ఆరు శాతం, బిసి 27 శాతం, వికలాంగులు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే డిఎస్సీ 1998 నియామకాలు చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

## తెలంగాణకు అప్రతిష్ట

**పదవ** తరతి పరీక్ష పేపర్ల లీకేజీలో బిజెపి నాయకుల పాత్ర ఉందేమో. తెరవెనుక ఉండి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నారనే అనుమానంకలుగుతోంది.ఎందుకంటే ఇదంతా ఒకపథకం ప్రకారం కావాలని ఎవరో చేస్తున్నట్టుగా ఉంది. వారు బిజెపి నాయకులే కావచ్చు. అనుమానించకపోవడానికి బిజెపి నాయకులు సచరితులు నిజాయితీపరులుకాదు.రౌడీయిజం, గుండా యిజం చేసి జైలుశిక్షలు అనుభవించినవారు అధికారం కోసం ఎంతకైనా తెగించేవారు. ఇంటివారు సమస్యలను సృష్టించగల రు.వీటిని తీవ్రతరం చేయగలరు. తెలంగాణ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసి ఎన్నికల్లో లబ్ధిపొందాలన్నదే వారి ముందున్న లక్ష్యం.

-కౌండిన్య, హైదరాబాద్

## కుల సంఘాలు వద్దు

**ఇటీవల**మనదేశంలో కుల సంఘాలు ఎక్కువైపోయినాయి. కొన్ని రాజకీయపార్టీలు వీటికి వంతపాడుతున్నారు. కులం కూడుపెట్టదు, మతం మంచినీళ్లు పోయదు. అనే సామెత మనం గుర్తుంచుకోవాలి. మనదేశంలో అన్ని కులాలు, మతాలు సమానమే.ఒకరినొకరు సహకరించుకోవాలి. అంతే కాని ఇలా కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టే కొన్ని రాజకీయ పార్టీలు కొంతమంది వ్యక్తులున్నారు. వారి విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తైవాన్‌పై డ్రాగన్ పంజా,ఆందోళనలో ప్రపంచ దేశాలు



పిన్నింటి బాలాజీరావు

చైనా-తైవాన్ మధ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. తైవాన్ అధ్యక్షురాలి అమెరికా పర్యటనపై కన్నెర్ర చేసిన చైనా ఆ దేశాన్ని అన్నివైపుల నుంచి దిగ్బంధం చేస్తోంది. భారీగా యుద్ధనౌకలు, ఫైటర్ జెట్లను తైవాన్ వైపు మోహరించింది. డ్రాగన్ మోహరింపు యుద్ధానికి ముందస్తు చర్యలుగా కనిపిస్తున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో ఆర్థిక మాంద్యం అంచున నిలిచిన ప్రపంచ దేశాలకు ఇప్పుడు తైవాన్, చైనా రణవివాదం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. తైవాన్ ఐక్యరాజ్యసమితి గుర్తింపుపొందని, చైనాలోని అంతర్భాగంగా ప్రపంచంలో గుర్తించబడుతున్న పసిఫిక్ మహాసముద్రంలోని ఒక దీవి. తైవాన్ చైనా నుండి స్వాతంత్ర్యం ప్రకటించుకుంది. వాస్తవ నియంత్రణాధికారం దీనిపై చైనాకు లేదు. ప్రజల భాష చైనీసు. చైనా ముందు నుంచి తైవాన్‌ను తమదేశం నుంచి విడిపోయిన ప్రావిన్స్‌గానే పరిగణిస్తోంది.చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ సైతం పలు సందర్భాల్లో చైనాలో తైవాన్ విలీనం జరిగి తీరుతుందని ఉద్ఘాటించారు. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా 100వ వార్షికోత్సవం జరగనున్న 2049నాటికి ప్రపంచంలోనే చైనాను అతిపెద్ద శక్తిగా నిలిపేందుకు జిన్‌పింగ్ ప్రణాళికలు రూపొందించారు. టిబెట్ హాంకాంగ్‌ను విలీనం చేసుకున్న చైనాకు తైవాన్ ఇప్పటికీ కొరకురాని కొయ్యగా మిగిలిపోయింది.ఆ ఒక్కటీ కలిస్తే గ్రేటర్ చైనాగా దేశాన్ని విస్తరించవచ్చనేది జిన్‌పింగ్ వ్యూహంగా తెలుస్తోంది. ఒకవేళ తైవాన్‌పై పట్టు సాధించుకుంటే టిబెట్, షిన్జియాంగ్ ప్రాంతాలో వేర్పాటు ఉద్యమాలు పెరిగే ప్రమాదముందని చైనా ఆందోళన చెందుతోంది. తైవాన్ ప్రత్యేక దేశంగా మనుగడ సాగించగలిగితే చైనా అధ్యక్షుడు బలహీనడవుతారు. ఇప్పటికే ఆర్థికంగా అమెరికా తరువాతి స్థానాన్ని అందుకున్న చైనా అంతర్జాతీయ ప్రతిష్ట మసకబారుతుంది. దాన్ని నివారించడానికై చైనా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. తైవాన్ సమీపంలో యుద్ధ విన్యాసాలు జరుపుతోంది. కానీ దుందుడుకు చర్యలతో చేటు జరిగే అవకాశం ఉంది. వన్ చైనా విధానంలో తైవాన్ భాగం అని చైనా సార్వభౌమాధికారం కిందకు తైవాన్ వస్తుందని డ్రాగన్ కంట్రీ వాదిస్తోంది. అయితే తైవాన్ మాత్రం తాము స్వతంత్ర దేశం అని చెబుతోంది. ఈ నేపథ్యంలో చైనా తన సైనిక శక్తితో తైవాన్‌ను భయపెట్టి లొంగదీసుకోవాలని చూస్తోంది.1993లో చైనా, తైవాన్‌పై మూడో శ్వేతపత్రంలో, 2012లో అధ్యక్షుడిగా షి జిన్‌పింగ్ పగ్గాలు చేపట్టిన తర్వాత తైవాన్ ద్వీపాన్ని తమ ఆధీనంలోకి తీసుకునేందుకు సైనిక చర్యలకు కూడా వెనుకాడనని ప్రకటించారు. అయితే చైనాకు వ్యతిరేకంగా తైవాన్‌కు అమెరికా అండగా నిలుస్తోంది. చైనాలో 1949 అంతర్యుద్ధంలో ఓడిపోయిన కొమింటాంగ్ పార్టీ సమీపంలోని ఫార్మోజా దీవికు పారిపోయి రిపబ్లిక్ ఆఫ్ చైనా పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. చైనా ప్రధాన భూభాగంలో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాను కమ్యూనిస్టుపార్టీ స్థాపించింది.చైనా,తైవాన్ వేరుకావని, అవి ఒకే దేశమని కమ్యూనిస్టుపార్టీ చెబుతోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 15 రాజ్యాలే తైవాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నాయి. ఒకే చైనా విధానాన్ని భారత్, అమెరికాలతోసహా అత్యధిక దేశాలు ఆమోదిస్తున్నాయి. చైనా, తైవాన్‌ల ఏకీకరణల బలప్రయోగంతో కాకుండా పరస్పర అంగీకారంతో జరగాలని అగ్రరాజ్యం స్పష్టం చేస్తోంది. ●

# మరచిపోలేని చీకటి దినం జలియన్‌వాలాబాగ్



రామకిష్టయ్య సంగన భట్ల

పంతొమ్మిది వందల పంతొమ్మిది ఏప్రిల్ 13 భారత దేశ చరిత్రలో దుర్దినం. బ్రిటిష్ పాలకుల దమనకాండకు పరాకాష్ఠగా చరిత్ర సాక్ష్యంగా నిలిచిన చీకటి దినం. భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటన జలియన్ వాలాబాగ్ ఉదంతం. నాటి బ్రిటిష్ పాలకుల చర్యలు వందలాది మంది అమాయకుల ప్రాణాలు కోల్పోయిన నేపథ్యం. శతాబ్ద కాలం గడిచినా చెరగని నెత్తుటి మరకల జ్ఞాపకం. పంజాబ్, బెంగాల్‌లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులుతున్న అసంతృప్తి మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి ఎస్ సిడ్నీరౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి బ్రిటిష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది.ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణచివేయడానికి వైస్రాయ్‌లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. ప్రెస్‌నోళ్లను కట్టేయడానికి, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటుదారులుగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టంపై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919 ఏప్రిల్ 13వ పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లోగల స్వర్ణదేవాలయం పక్కనే ఉన్న జలియన్‌వాలాబాగ్ తోటలో దాదాపు 20వేల మంది ప్రజలు సమావేశమయ్యారు. అది వైశాఖ మాసం. సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశమవడానికి ముఖ్య కారణం ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనను వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం కింద సత్యపాల్, సైపుద్దీన్, కిచ్లూలను అక్రమంగా నిర్బంధించడాన్ని వారికి ప్రాంత బహిష్కరణ శిక్ష విధించడానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసి సార్వజనీన సమావేశం. వివిధ విభాగాలకు చెందిన 90మంది సైనికులు (ఇండియన్ ఆర్మీ) వారితోబాటు రెండు ఆయుధాలతో కూడిన సురక్షిత వాహనాలు అక్కడికి వచ్చాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేకపోయాయి. జలియన్‌వాలా బాగ్ అన్ని పక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది.



ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసి ఉన్నాయి.ఏప్రిల్ 13, 1919న బ్రిటిష్ సైనికుల జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధలైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు.ఈ కాల్పులు పదినిమిషాల పాటు కొనసాగాయి. కాల్పుల కారణంగా వందలాది మంది మరణించారు. అప్పటి ఆంగ్ల ప్రభుత్వం లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ వెయ్యికిపైగా మరణించారు. రెండువేల మందికిపైగా గాయపడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆస్పత్రులకు తీసుకొని వెళ్లడం సాధ్యంకాలేదు. పంజాబ్, అమృత్‌సర్‌లోని 1919 ఏప్రిల్ 3న జలియన్‌వాలా బాగ్‌లో శాంతియుతంగా వేలమంది సామాన్యపౌరులు సమావేశమై ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. తన ఆఫీసులో బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం అతనికి తిరుగుబాటు విప్లవకారుల సేన ఎదురైనందున కాల్పులు జరపవలసి వచ్చింది. డయ్యర్‌కు పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ ఓడ్వయర్ ఇచ్చిన టెలిగ్రామ్‌లో 'నీ చర్య సరైనదే' దానిని లెఫ్టినెంట్ గవర్నర్ సమర్థిస్తున్నాడు అని రాసి ఉంది. ఈ ఉదంతంపై విచారణ జరపడానికి 1919లో హంటర్ కమిషన్ ఏర్పరచారు. ఆ కమిషన్ సమక్షంలో డయ్యర్ తనకు ఆ మీటింగ్ గురించి 12.40 తెలిసిందనీ, దానిని నిలపడానికి తానేవిధమైన ప్రయత్నం చేయలేదనీ, అక్కడ సమావేశమైన గుంపు కనుక కనిపిస్తే కాల్పులు జరపాలనే ఉద్దేశంతోనే తాను అక్కడికి వెళ్లాననీ చెప్పాడు. బహుశా కాల్పులు జరపకుండా గుంపును చెదరగొట్టడం సాధ్యం అయ్యుండవచ్చునని నేను భావిస్తున్నాను. కానీవాళ్లంతా మళ్లీ తిరిగి వచ్చి నన్ను అవహేళన చేసేవారు. నేను చేతగానివాడినయ్యుండేవాడిని' అని హంటర్ కమిషన్ సమక్షంలో డయ్యర్ పేర్కొన్నాడు. అంతేకాకుండా ఆ స్థలంలోనికి వాహనాలు వెళ్లగలిగితే తాను మెషిన్ గన్లతో కాల్పులు జరిపించి ఉండేవాడినని, కాని ఇరుకైన సందులలోకి సాయుధ వాహనాలు వెళ్లడం కుదరలేదని చెప్పాడు.జనం చెల్లాచెదురైనా గాని కాల్పులు ఆపలేదని, కొద్దిపాటి కాల్పుల వల్ల ప్రయోజనం లేదని జనం అంతా వెళ్లిపోయేదాకా కాల్పులు జరపడం తన బాధ్యత అని చెప్పాడు. గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించడం తన బాధ్యత కాదు. గనుక అలాంటి ప్రయత్నమేమీ చేయలేదని,ఆస్పత్రులు తెరచి ఉన్నందున వారే వెళ్లవచ్చునని కూడా అన్నాడు. భారతదేశంలో దీనికి ప్రతీగ తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి.పంజాబ్‌లో జరుగుతున్న స్వాతంత్ర్యోద్యమానికి మరింత ఆజ్యంపోసింది. 1920లో గాంధీజీ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించడానికి నాంది పలికింది. భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కూడా ఈ సంఘటనే కారణం.విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, బ్రిటిష్ ప్రభుత్వం తనకిచ్చిన సర్ బిరుదును ఇంగ్లాండు ప్రభువుకు తిరిగి ఇచ్చివేశాడు. మొత్తంమీద ఈ సంఘటన స్వాతంత్ర్యోద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చి వేగవంతం చేసింది. ●

# మాకు సాయం చేయండి: భారత్ ప్రధానికి జెలెన్‌స్కీ లేఖ

**ఢిల్లీ, ఏప్రిల్ 12:** అదనపు మానవతా సాయం కోరుతూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ భారత్ ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు.



రష్యా దాడితో సంక్షోభంలో చిక్కుకుపోయిన ఉక్రెయిన్ ఈ మేరకు అభ్యర్థన చేసింది. ఈ లేఖ గురించి భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. యేడాదికిపైగా ఉక్రెయిన్ దేశం రష్యా దురాక్రమణను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ఆ దేశ విదేశాంగ ఉపమంత్రి ఎమినే జపరోవా భారత్‌లో పర్యటిస్తున్నారు. ప్రధాని మోడీని ఉద్దేశించి జెలెన్‌స్కీ రాసిన లేఖను ఆమె విదేశాంగ శాఖకు అందించారు. వైద్య సామాగ్రి వంటి అదనపు మానవతా సాయం అందించాలని అందులో కోరాఉ. అందుకు భారత్ ముందుకు వచ్చిందని వెల్లడిస్తూ మన విదేశాంగ సహాయ మంత్రి మీనాక్షి లేః ట్విట్టర్‌లో స్పందించారు. అలాగే ఉక్రెయిన్ పునర్నిర్మాణం భారత సంస్థలకు ఓ అవకాశమని జపరోవా తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు సోమవారం భారత్ నుంచి ఆమె మరింత సహకారాన్ని కోరారు. మోడీ, ఇతర ఉన్నతాధికారులు తమ దేశంలో పర్యటించాలని అభ్యర్థించారు. అయితే ఇతర దేశాలతో భారత్‌కున్న సంబంధాల విషయంలో సూచనలు చేసే స్థితిలో తమ దేశం లేదన్నారు.

రష్యా నుంచి భారత్ భారీ స్థాయిలో చమురు దిగుమతి చేసుకుంటోన్న విషయం విదితమే. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఈ దిగుమతులు పెరిగాయి. యుద్ధం తర్వాత మొదటిసారి భారత్‌లో పర్యటిస్తోన్న ఆమె, మనదేశంపై ప్రశంసలు కురిపించారు. భారత్ ఒక గ్లోబల్ ప్లేయర్, విశ్వ గురువు అని నేను భావిస్తున్నాను అని అన్నారు.

# సవాళ్లు ఎదురవుతున్నా నా కార్యక్రమంలో పాల్గొన్నారు
## రాజస్థాన్ సిఎం గెహ్లాత్‌కు ప్రధాని మోడీ ప్రశంసలు

**జైపూర్, ఏప్రిల్ 12:** రాష్ట్రంలో రాజకీయ సమస్యలు సవాళ్లు ఎదుర్కొంటున్నా రాజస్థాన్‌ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాత్ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారని ప్రధానిమోడీ ప్రశంసలు కురిపించారు. ఒక కాంగ్రెస్ ముఖ్యమంత్రిని ఎన్‌డిఎ ప్రధాని మోడీ ప్రశంసించడం ఇపుడు దేశ వ్యాప్తంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎన్నో సవాళ్లు, సమస్యలు ఎదుర వుతున్నప్పటికీ ముఖ్యమంత్రి గెహ్లాత్‌జీ అభివృద్ధి కార్య క్రమాల్లో పాల్గొన్నారని, తాను ప్రారంభిస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారని, హృదయపూర్వకంగా స్వాగిస్తున్నట్లు మోడీ వెల్లడించారు. జైపూర్ జంక్షన్ రైల్వేస్టేషన్‌లో రాజస్థాన్‌కు కేటాయించినమొట్టమొదటి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, రాజస్థాన్ గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా తదితరులుకూడా హాజరయ్యారు. రైల్వేబోర్డుఛైర్మన్; రైల్వే మంత్రి ఇద్దరూ కూడా రాజస్థాన్‌నుంచి వచ్చినవారేనని, గెహ్లాత్‌జీచేతుల్లో రెండు లడ్డూలు ఉన్నాయని వీరిద్దరినీ ప్రస్తావిస్తూ సంభోదించారు. ఒకరు రైల్వే మంత్రి అయితే మరొకరు రైల్వేబోర్డుఛైర్మన్ ఇద్దరూ మీరాష్ట్రం వారేనని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత వేగంగా జరగని పనులు ఇపుడు సత్వరమే జరుగుతున్నాయని, మీకు నాపై ఎంతో నమ్మకం ఉందని, అందువల్లనే ఆపనులను నాముందు ప్రస్తావించారన్నారు. మీనమ్మకం, మీ విశ్వాసం మీతోనా స్నేహానికిశక్తినిచ్చిందన్నారు. మీస్నేహంలో నాపై ఉన్న నమ్మకానికి ఎంతో కృతజ్ఞుడనని మోడీ ప్రశంసించారు. రాజస్థాన్‌లో సచిన్‌పైలట్ నుంచి అశోక్‌గెహ్లాత్ మళ్లీ అంతర్గత పోరును ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. వసుంధరరాజే సింధియా ప్రభుత్వంలో వెల్లువెత్తిన అవినీతిపై విచారణకు గెహ్లాత్‌జీ జంకుతున్నారంటూ పైలట్ ఒకరోజు నిరసనదీక్షను నిర్వహించి హైకమాండ్ ఆగ్రహానికి కూడా గురయ్యారు. ఈనేపథ్యంలోనే బుధవారం రాజస్థాన్‌లో ప్రారంభించిన వందేభారత్‌రైల్ ప్రారంభోత్సవంలో ప్రధానిమోడీ ముఖ్యమంత్రి గెహ్లాత్‌ను ప్రశంసలతో ముంచెత్తారు.

# ప్రపంచదేశాల్లో 68.52కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు
## 68.39 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, ఏప్రిల్ 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. బుధవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 68.52కోట్లమందికికరోనాసోకి వారిలో 68.39 లోలమందిచనిపోయారు. మరో 39,613మందిపరిస్థితి విష మించింది. రికవరీలు 65.78 కోట్లకుపైగా ఉన్నా మరో 2.03 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.82 కోట్లమందికి కరోనాసోకి 20.33 లక్షలమందిచనిపోయారు. మరో 6416 మందిపరిస్థితి ఆందో ళనగా ఉంది. రికవరీలు 24.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 16.24 లక్షలమందిచనిపోయారు. మరో 6880 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.08 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.58 కోట్లకుపైగా నమోదుకాగా 15.42 లక్షలమందిచనిపోయారు. మరో 15,526 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.01 కోట్లకుపైగా నమోదుకాగామరో 1.41 కోట్లమంది ఇప్పటికీ ఆందోళనకరపరిస్థితుల్లో కొట్టు మిట్టాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,170 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,67,769 మందిపరిస్థితి విషమించినట్లు తెలుస్తోంది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కేసులురాగా 2,58,672 మరణాలు సంభవించాయి. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,73,817 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 26,824 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా ఉన్నాయి. వీరుకాకుండా 1,50,408 మందిఇప్పటికీ ఆసుపత్రుల్లో చేరి వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ఆదేశాలు హెల్త్ బులిటెన్లు వెలువరించాయి.

# వచ్చేవారమే బైడెన్ సునాక్‌ల భేటీ - ఉత్తర ఐర్లాండ్ సరిహద్దుల్లో పర్యటన

లండన్, ఏప్రిల్ 12: బ్రిటన్‌ప్రధానమంత్రి రిషిసునక్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌లు వచ్చేవారం భేటీ కానున్నారు. ఉత్తర ఐర్లాండ్‌లో వీరి భేటీ జరుగుతుందని, ఐరిష్ సరిహద్దును వీరిద్దరూ కలిసి సందర్శిస్తారని అంచనా.




ప్రస్తుతం ఉత్తర ఐర్లాండ్‌లోనెలకొన్న రాజకీయ అనిశ్చితిని సర్దుబాటుచేసుకునేందుకు కూడా వీరి భేటీ మేలుచేస్తుందని పరిశీలకులు చెపుతున్నారు. గుడ్‌ఫ్రైడే శాంతి ఒప్పందంలోభాగంగా 25వ వార్షికోత్సవంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పాల్గొంటారని అంచనా. ఆనాడు అమెరికా దౌత్యంతోనే 1998లో ఒప్పందం జరిగింది. ఉత్తర ఐర్లాండ్ రాజకీయాల్లో శాంతిని నెలకొల్పడంతోపాటు బ్రిటన్‌యూరోపియన్ యూనియన్‌నుంచి వైదొలగడంపై వచ్చిన ఉద్రిక్తతలు బైడెన్ రాకతో సద్దుమణుగుతాయని అంచనా. సునక్ బైడెన్‌ను ఎయిర్‌ఫోర్స్ వన్‌లో వచ్చే బైడెన్‌ను గ్రీట్‌చేస్తారు. ఇద్దరూ కలిసి ఐర్లాండ్ సరిహద్దుల్లో పర్యటిస్తారు. బైడెన్ తరచూ తన ఐరిష్‌మూలాలగురించి ప్రస్తావిస్తూ ఉంటారు ఐరిష్ రిపబ్లిక్‌లో తన పర్యటనలో కొంత సమయం వెచ్చిస్తారని అంచనా. తమ కుటుంబీకులు ఉన్న ప్రాచీన ఇళ్లను కూడా సందర్శించడంతోపాటు రాజధాని డబ్లిన్‌నగరంలో కూడా ఎక్కువసేపు గడుపుతారు. ఆనాడు యుద్ధవాతావరణం నెలకొన్నప్రాంతాల్లో అమెరిక ఆజోక్యంతోనే శాంతి ఒప్పందం జరిగింది. తదనంతరం మళ్లీ బ్రెగ్జిట్ సందర్భంగా ఉత్తర ఐర్లాండ్ ఐర్లాండ్ బ్రిటన్‌ను వ్యతిరేకించింది. ఒకదశలో జోబైడెన్‌సైతంబ్రిటన్ బ్రెగ్జిట్ వాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. అయినా కూడా రిఫరెండమ్ కారణంగా బ్రెగ్జిట్ అమోదం జరపాల్సి వచ్చింది. ఫలితంగానే ముగ్గురుప్రధానమంత్రులు మారారు. ప్రస్తుతం రిషిసునక్ ఆధ్వర్యంలో అయినా ఐర్లాండ్‌లోశాంతిభద్రతలు నెలకొని బ్రిటన్‌తో సహవాసం చేస్తుందన్న ఆశలు అక్కడ నెలకొంటున్నాయి.

# ఐసిస్ ఉగ్రవాదులకంటే హీనంగా రష్యా దళాలు
## కత్తితో ఉక్రెయిన్ యుద్ధఖైదీల తలలు తెగనరుకుతున్న విడియోల విడుదల

**క్యీవ్, ఏప్రిల్ 12:** రష్యా దళాల్లోని సైనికులు యుద్ధ నేరాలకు పాల్పడుతున్నారని, పట్టు బడిన ఉక్రెయిన్ సైనికుల తలలను నరికివేయడంచూస్తుంటే వారు ఐసిస్ ఉగ్రవాదులకంటే హీనంగా ఉన్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్‌జెలెన్‌స్కీ ఆరోపించారు. రష్యా అనుసరిస్తున్న యుద్ధనేరాలపై విచారణ తప్పదని, ఎప్పటికైనా ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సిం దేనని ఆయన పేర్కొన్నారు. రెండురోజుల నుంచి ఇంటర్నెట్‌లో రష్యాసైనికులు ఒక వ్యక్తిని పట్టుకుని కత్తితో కోసి ఒక సైనికుడి తలను వేరుచేస్తున్నట్లు విడియో విడుదలయింది. ఆ సైనికుడి చేతికి పసుపురంగు బ్యాండ్ ఉంది. వాటిని కేవలం ఉక్రెయిన్‌సైనికులు మాత్రమే ధరిస్తారు. దీన్నిబట్టిచూస్తే రష్యా సైనికబలగాలు తాము ఆక్రమించుకున్న ప్రాంతాల్లో యుద్ధనేరాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ మృగాలు ఉక్రెయిన్‌పౌరులను ఎలా చంపుతున్నారనడానికి ఇదే నిదర్శనమని ఉక్రెయిన్ అధ్యక్షుడుపేర్కొన్నారు. చట్ట బద్ధమైన బాధ్యత వహించి తీరాల్సిం దేనని, ఉగ్రవాదాన్ని జయిస్తామని తెలిపారు. ఉక్రెయిన్ విదేశాంగమంత్రి డిమిత్రో కులేబా మాట్లాడుతూ రష్యాదళాలు ఉక్రెయిన్ యుద్ధఖైదీని ఎలా చంపుతున్నదీ ప్రత్యక్షంగా విడియో పంపించి ప్రజలను, ఉక్రెయిన్‌సైనికులను మరింతగా భయభ్రాంతులకు గురిచేసే కుట్రలకు తెరతీసారని ఆరోపించారు. ఐసిస్ కంటే అధ్వానంగా రష్యా మారిందని అందులోనూ ఇపుడు ఐక్యరాజ్యసమితి భద్రతామండలికి అధ్యక్షస్థానంలో ఉందని రష్యా ఉగ్రవాదులను ఉక్రెయిన్‌నుంచి పారద్రోలుతామని, ఐక్యరాజ్యసమితి ఈ యుద్ధనేరాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని జెలెన్‌స్కీ తెలిపారు. 2014:2017 మధ్యకాలంలో ఐసిస్ మిలిటెంట్లు ఇలాంటి అకృత్యాలకు పాల్పడుతున్న విడియోలను విడుదల చేస్తుండే వారు. ఇపుడు రష్యా దళాలు ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నాయని ఉక్రెయిన్ నేతలు ఆరోపిస్తున్నారు. ఆదేశ సెక్యూ రిటీ ఏజెన్సీ ఈ విడియోపై విచారణ జరుపుతున్నామని యుద్ధనేరం కిందనే పరిగణిస్తున్నట్లు వెలలడించింది. ఉక్రెయిన్‌లో రష్యా ఆక్రమిత ప్రాంతాల్లో ఆ దళాలు మృగాల్లాగా వ్యవహరిస్తున్నాయని జెలెన్‌స్కీ ధ్వజమెత్తారు.


# సొంత పౌరులపై సైనిక ప్రభుత్వం వైమానిక దాడి - చిన్నారులు సహా 100 మంది మృతి

**మయన్మార్, ఏప్రిల్ 12:** మయన్మార్‌లో పాలక సైన్యం దారుణానికి తెగబడింది. సొంత పౌరులపై వైమానిక దాడి జరిపింది. సైనిక పాలనకు వ్యతిరేకించే ఓ వర్గంపై ఆర్మీ ఎయిర్ స్ట్రైక్ చేసింది. ఈ భీకర దాడిలో 100 మందికిపైగా చనిపోయారు. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నారు. కాగా సగయింగ్ ప్రాంతంలోని పాజిగై గ్రామంలో సైనిక పాలనను వ్యతిరేకించే ప్రతిపక్షం పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది హాజరయ్యారు. సరిగ్గా అదే సమయంలో మయన్మార్ సైన్యం ఆ గ్రామంపై ఫైటర్ జెట్‌తో బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 100 మందికిపైగా మరణించగా, మృతుల్లో మహిళలు, 20 నుంచి 30మంది చిన్నారులు, స్థానికంగా ఏర్పడిన ప్రభుత్వం వ్యతిరేక సాయుధ గ్రూపులు, ఇతర ప్రతిపక్ష సంస్థల నాయకులు కూడా ఉన్నారని ప్రత్యక్ష సాక్షి ఒకరు మీడియాతో వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. అయితే మయన్మార్ సైన్యం వివరాలను బయటకు పొక్కనీయకపోవడంతో కచ్చితమైన మృతుల సంఖ్య తెలియడం లేదు. ఇక ఈ దాడి తామే చేసినట్లు అక్కడి సైనిక



ప్రభుత్వం జుంటా ప్రకటించింది. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నందున పాజిగై గ్రామంపై అటాక్ చేశామని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ధృవీకరించారు. ఈ ఘటనను ఐక్యరాజ్యసమితి తీవ్రంగా ఖండించింది. మయన్మార్ మిలిటరీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి జనరల్ ఆంటోనియో గుటెరెస్ ప్రతినిధి స్టెఫాన్ దుజారిక్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా అమాయక పౌరులపై సాయుధ దళాల దాడిని ఉగ్రవాద సైన్యం జరిపిన హేయమైన చర్యగా ప్రతిపక్ష నేషనల్ యూనిటీ ప్రభుత్వం పేర్కొంది. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 2021లో ప్రజాస్వామ్య ప్రభుత్వం నుంచి సైన్యం దేశ అధికారాన్ని లాక్కుంది.

# విపక్ష ఐక్యకూటమి కోసం కార్యాచరణ షురూ



## ఖర్గే రాహుల్‌తో బీహార్ సిఎం నితీష్, డిప్యూటీసిఎంల భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన డిప్యూటి తేజస్వియాదవ్‌తోకలిసి రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేలతో భేటీ కావడం దేశ రాజకీయాల్లో సంచలనం కలిగించింది. అంతేకాకుండా విపక్ష పార్టీలన్నింటినీ ఒకే వేదికపైకి తెచ్చి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేయాలని వారునిర్ణయించారు. భేటీ తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ ప్రతిపక్షం మొత్తం రాజ్యాంగపరిరక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని, దేశానికి సరికొత్త దిశా నిర్దేశంచేసేందుకు విపక్ష కూటమి గురుతర బాధ్యతతో పనిచేస్తుందన్నారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ దేశానికి సరికొత్త దిక్సూచిని రూపొందించేందుకు ప్రతిపక్షాల ఐక్యకూటమి పటిష్టంగా పనిచేస్తుందని, వీటిని ప్రజలముందు ఉంచుతామని ప్రజలే నిర్ణయిస్తారని ఆయన అన్నారు. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మొట్టమొదటిసారి రెండు విపక్షాలు వచ్చి కాంగ్రెస్‌తో చేతులుకలిపాయి. మరిన్ని పార్టీలు ఈ వేదికపైకి ఖచ్చితంగా వస్తాయన్న ఆశాభావం వారు వ్యక్తంచేసారు. భేటీలో పాల్గొన్న నేతలందరూ కలిసి ఒకే లక్ష్యంతో పోరాడేందుకు సిద్ధం అయ్యారని ఆదిశగానే కార్యాచరణ షురూ అవుతుందని రాహుల్ వెల్లడించారు. అంతేకాకుండా విపక్ష ఐక్యతకు ఇదొక చారిత్రాత్మక అడుగు అని పేర్కొన్నారు. సంస్థలపైనా, రాజ్యాంగ వ్యవస్థపైనా, దేశంపైనా జరుగుతున్న దాడిని సమైక్యంగా ఎదుర్కొంటామని, అందులోభాగంగా ఒక కీలకమైన అడుగు ఈరోజు వేసినట్లు రాహుల్ అభివర్ణించారు. ఖర్గే నివాసంలోజరిగిన ఈ భేటీకి రానున్నరోజుల్లో మరికొందరు వస్తారన్న ఆశాభావం నాయకులు వ్యక్తంచేసారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మాట్లాడుతూ మరిన్ని ప్రతిపక్ష పార్టీలను ఈ వేదికపైకి తెచ్చేందుకు నిరంతరం కృషిచేస్తామని అన్నారు. ఈరోజు జరిగిన చర్చల తర్వాత ముందు ప్రతిపక్షాల ఐక్యతపై ముందుకువెళుతున్నామని నితీష్‌కుమార్ చెప్పారు. ఖర్గే నివాసంలోనేనేతలందరూ విందులో పాల్గొన్నారు. జెడియు అధ్యక్షుడు లలన్‌సింగ్; బీహార్‌కాంగ్రెస్ చీఫ్ అఃలేష్‌ప్రసాద్‌సింగ్; కాంగ్రెస్‌నేత సల్మాన్‌ఖుర్షీద్, ఆర్జేడి నేత మనోజ్‌ఝా తదితరులు పాల్గొన్నారు .జనతాదళ్‌యునైటెడ్, రాష్ట్రీయజనతాదళ్, కాంగ్రెస్ పార్టీలు ఇప్పటికే బీహార్‌లోసంకీర్ణ ప్రభుత్వం కొనసాగిస్తున్నాయి. ఈ మూడుపార్టీలే ఇపుడు ఇతర అన్ని పార్టీలను ఒకేవేదికపై తీసుకువచ్చే గురుతరబాధ్యతలను తీసుకున్నాయి. ముందురోజే బీహార్‌సిఎం ఢిల్లీకిచేరుకన్నారు. కాంగ్రెస్‌తోపాటు మరికొందరుప్రతిపక్ష పార్టీలనాయకులను కలుసుకునేందుకు చర్చలుజరుపుతున్నారు. ఆయనతోపాటే తేజస్వియాదవ్‌కూడా ఢిల్లీలోనే ఉన్నారు. ఉందురోజు ఆయనపై నమోదయిన మనీలాండరింగ్‌కేసుకు సంబంధించి తేజస్వి ఇడి విచారణకు హాజరయిన సంగతి తెలిసిందే. భేటీలోనే ఖర్గే అనేకమంది ప్రనతిపక్ష నాయకులతో మాట్లాడారు. తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్, శివసేన నేత ఉద్ధవ్‌థాకరేలతోకూడా చర్చలుజరిపారు. భావసారూప్యత కలిగిన పార్టీలన్నీ ఒకేవేదికపైకి వస్తే బిజెపికి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చెక్‌పెట్టవచ్చని చర్చల్లో వీరు పలు పార్టీలనాయకులకు సూచించినట్లు తెలిసింది. రానున్న రోజుల్లో మరికొందరు ప్రతిపక్ష ముఖ్యనేతలతో వీరు సంప్రదింపులు జరుపుతారని అంచనా.

# కర్ణాటక అభ్యర్థుల ఎంపికలో కొత్త ట్విస్ట్
## సీనియర్లను దూరం పెట్టిన బిజెపి!

**బెంగళూరు, ఏప్రిల్ 12:** కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల వేళ బిజెపి సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపిక చేసిన లిస్టులో 52 మంది కొత్త అభ్యర్థులను బరిలోకి దించుతున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో కర్ణాటకలో పలువురు సీనియర్లకు బిజెపి అధిష్టానం హ్యాండిచ్చింది. కాగా 224 అసెంబ్లీ స్థానాలకు గాను 189 మంది అభ్యర్థులతో బిజెపి మొదటి జాబితాను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సిటి రవి అభ్యర్థుల ఎంపికపై కీలక ప్రకటన చేశారు. తాను చిక్‌మంగళూరు నుంచి బరిలోకి దిగుతున్నట్లు స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో గ్రౌండ్ లెవల్ నుంచి పార్టీ బలంగా ఉందన్నారు. ఏప్రిల్ 20వ తేదీన రెండో లిస్టులో మిగతా అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలిపారు. బిజెపి ఎప్పుడూ ప్రయోగాలు చేసేందుకు సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే 52 మంది కొత్త అభ్యర్థులకు ఎన్నికల్లో అవకాశం ఇచ్చినట్లు వెల్లడించారు. తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించినందుకు పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇక, బిజెపి అభ్యర్థులపై అరుణ్ సింగ్‌స్పందించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ 52 మంది కొత్త అభ్యర్థులకు అవకాశం కల్పించాము. వారిలో8 మంది మహిళలు, 9 మంది డాక్టర్లు, అయిదుగురులాయర్లు, రిటైర్డ్ ఐపిఎస్‌అధికారి , ముగ్గురు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఎనిమిది మంది సామాజిక కార్యకర్తలు ఉన్నారని స్పష్టం చేశారు. కాగా కర్ణాటక మాజీ సిఎం యడియూరప్ప కుమారుడు బివై విజేంద్రన్‌కు టికెట్ ఇచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మాజీ బెంగుళూరు పోలీస్‌కమీషనర్ భాస్కర్‌రావు చామరాజ్‌పేట్ నుంచి పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్ర మంత్రులైన శశికళజోలాయి, ఆర్‌అశోక్, ప్రభో చౌహాన్, శంకర్ మునియాకప్ప, మునిరత్న, ఎస్టీ సోమశేఖర్, విసి పాటిల్, వర్సిటీ వాసురాజ్, ముర్గేష్ నిరాణి, సిసిపాటిల్, సునీల్‌కుమార్, శివరామ్ హెబ్బార్‌లకు టిక్కెట్లు ఇచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ విశ్వసర్ హెగ్డేకు





కూడా టికెట్ దక్కింది. ఇక, మొదటిలిస్ట్ అభ్యర్థుల్లోలింగాయత్ 51, వొక్కలింగ 41, కుర్బా 7, ఎస్సీ30, ఎస్టీ 16, ఒబిసి సామాజికవర్గం నుంచి 32 మందికి టిక్కెట్లు ఇచ్చారు. ఇదిలా ఉండగా రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోతనకు టికెట్ నిరాకరించడంతో బెలగావి నార్త్‌లోని సిట్టింగ్ బిజెపి ఎమ్మెల్యే అనిల్ బెనకే మద్దతు దారులు నిరసనకు దిగారు. అలాగే అలాగే ఎమ్మెల్యే మహదేవప్ప యాదవ్‌కు టిక్కెట్ నిరాకరించడంపై బెళగావిలోని రామ్‌దుర్గ్ నియోజకవర్గంలో ఆయన మద్దతుదారులు నిరసన తెలిపారు. ఈ నియోజకవర్గం నుంచి ఇటీవల బిజెపిలో చేరిన చిక్క రేవణ్ణకు టికెట్ దక్కింది. కర్ణాటక మాజీ ముఖ్యమంనరతి జగదీష్ షెట్లర్ తిరుగుబాటు ధోరణిని ప్రదర్శించడంతో బిజెపి అధిష్టానం ఆయనను ఢిల్లీకి పిలిచి మాట్లాతున్నట్లు సమాచారం.

# కెడి సినిమా షూటింగ్‌లో సంజయ్‌దత్‌కు గాయాలు

**బెంగళూరు, ఏప్రిల్ 12:** బాలివుడ్‌అగ్రశ్రేణి నటుడు సంజయ్‌దత్‌కు అనూహ్యంగా ప్రమాదం తప్పింది. కన్నడ చిత్రం కెడి షూటింగ్‌లో బాంబు పేలుడు దృశ్యాల్లో నటిస్తున్న సంజయ్‌దత్‌కు షూటింగ్‌లోనే గాయాల య్యాయి. బెంగ



లూరులో ఈ చిత్రం షూటింగ్‌జరుగుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. సంజయ్‌దత్‌కు ముఖంపైనా, చేతులు, భుజంపైనా గాయాలయినట్లు సిబ్బంది తెలిపారు. బాంబుపేలుడుతో అద్దం ముక్కలు ఎగిరిపడి సంజయ్‌దత్‌కు గుచ్చుకోవడంతో ఈ గాయాలయ్యాయి. ప్రాథమిక చికిత్సఅనంతరం ఆయన ముంబయికి తిరిగి వెళ్లిపోయారు. ఈ సంఘటనతో కొంతసేపు షూటింగ్ నిలిచిపోయింది. ప్రమాదానికి కల అసలు కారణం తెలియరాలేదు. బెంగళూరులోని మగదిరోడ్‌లో ఈ ప్రమాదంజరిగింది. గాయాలనుంచిసంజయ్‌దత్ కోలుకుంటున్నట్లు చిత్రం యూనిట్ తెలిపింది. హీరో పాత్రలతో విలన్లతోపోరాడే పాత్రలు ఎన్నింటిలో సంజయ్‌దత్‌చేసారు. నాలుగు దశాబ్దాల హిందీ సినిమా కెరీర్‌తర్వాత ఇపుడు కన్నడసినిమాల్లోనే విలన్ పాత్రలకు వచ్యాచరు. తాజాగా వస్తున్న కెడి సినిమాలో ఆయన విలన్‌పాత్రలో కనిపిస్తున్నారు. బెంగ లూరులో 1970లో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈచిత్రా న్ని నిర్మిస్తున్నారు. యాక్షన్ హీరో ధృవల సర్జా .విరవి చంద్రన్, శిల్పాశెట్టికుంద్రా, సంజయ్‌దత్ వంటి అగ్రశ్రేణి నటులు నటిస్తున్నారు. కెజిఎఫ్ ఫ్రాంచైజీ ఈ చిత్రాని నిర్మిస్తోంది. కెడి చిత్రాన్ని ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్నారు. శిల్పాశెట్టి కూడా కీలక పాత్రపోషిస్తోంది. తమిళం, కన్నడ, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదలవుతుంది. పాన్‌ఇండియా స్థాయిలో నిర్మిస్తుండటంతో సంజయ్‌దత్‌ఃను ఎంపికచేసినట్లు తెలుస్తోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 7825, మృతులు 11
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,76,002

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7825కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,76,002కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,04,771మంది కోలుకోగా 40,215మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,016కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,51,176కి చేరగా, 79,97,840మంది వరకు కోలుకున్నారు. 1,48,461మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,54,020కి చేరింది. అందులో 67,67,854మంది కోలుకున్నారు. 71,660మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,80,212కి చేరింది. అందులో 40,38,308 మంది కోలుకున్నారు. 40,332మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,99,805కి చేరింది. అందులో 35,59,452 మంది కోలుకున్నారు. 38,052 మంది మర ణించారు.

# టికెట్ కోసం పెద్దల చుట్టూ తిరిగి అడుక్కోను!
## బిజెపి సీనియర్ నాయకుడు లక్ష్మణ్‌సవది రాజీనామా

**బెంగళూరు, ఏప్రిల్ 12:** ఎన్నికల్లో మంచి అనుభవం సీనియారిటీ ఉన్న తనకు టికెట్ తిరస్కరించారని, తానేమీ టికెట్‌కోసం పెద్దలచుట్టూ తిరుగుతూ అడుక్కొనేవాడినికాదని కర్ణాటక సీనియర్ నాయకుడులక్ష్మణ్ సవది పేర్కొన్నారు. బుధవారం ఆయన బిజెపికి రాజీనామాచేసారు. అంతేకాకుండా కాంగ్రెస్‌నుంచి ఆయనకు ఫోన్లు రావడంతో సంప్రదింపులు కూడా జరుపుతున్నారు. త్వరలోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆయన సన్నిహితులు స్పష్టంచేసారు. టికెట్ల కేటాయింపుపై బిజెపిలో అంతర్గత ముసలం ముదిరింది. పార్టీ మొదటి జాబితాలో కొందరికి టికెట్లు కేటాయించకపోవడంపైనే రుసరుసలు పెరిగాయి. వచ్చేనెలలోనేజరగనున్న ఎన్నికలకు ఆశావహులంతా ఎంతో నమ్మకంతో ఉంటే పార్టీ హైకమాండ్ వారి ఆశలపై నీళ్లు చల్లుతోందన్న విమర్శలున్నాయి. బిజెపి మాజీ ఎమ్మెల్యే దొడ్డప్పగౌడ పాటిల్ నారిబోల్ కూడా తాను పార్టీనుంచి వైదొలుగుతున్నట్లు తెలిపారు. మరోమంత్రి ఎస్ అంగర కూడా రాజీనామా హెచ్చరికలుచేసారు. ఈ ముగ్గురికీ హైకమాండ్ టికెట్లు నిరాకరించింది. అడ్డుకునే చిప్పపట్టుకుని యాచించేవాడిని కాదని, అందువల్లనే పార్టీనుంచి దూరం కావాలని నిర్ణయించుకున్నట్లు సవది వెల్లడించారు. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డికె శివకుమార్ మాట్లాడుతూ తనతో ఎవ్వరూ బిజెపినేతలు ఇప్పటివరకూ సంప్రదింపులు జరపలేదని, నాకు టచ్‌లోకి కూడా రాలేదని స్పష్టంచేసారు. లక్ష్మణ్‌సవది మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యెడియూరప్పకు అత్యంత విధేయునిగా కొనసాగారు. అంతేకాకుండా లింగాయత్ నాయకుల్లో అత్యంతశక్తివంతమైన నాయకుడిగాపేరొంది. అలాగే సంస్థాగత నైపుణ్యంలో అందెవేసిన చేయి అని ఇప్పటికీ పార్టీనాయకులు చెపుతారు. 2018 ఎన్నికల్లో ఆయనపై పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి మహేష్ కుమాథహళ్లి గెలిచారు. అథని నియోజకవర్గంనుంచి లక్ష్మణ్‌పోటీచేసి ఓటమి చవిచూసారు. ఏడాది తర్వాత కాంగ్రెస్,.జనతాదళ్‌ఎస్ ప్రభుత్వంలో సామూహిక ఫిరాయింపులు జరిపిన సంఘటనలో లక్ష్మణ్ సవది పాత్రపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తాయి. 2012లో తీవ్రస్థాయి వివాదం చెలరేగినా ఆయన అసెంబ్లీలో పోర్న్‌విడియోచూస్తున్నట్లుకనిపించినా నెట్టుకుని రాగలిగారు. మహేశ్ కుమతహళ్లి కూడా ఆనాడు ఫిరాయింపు నేతల్లో ఒకరుగా



ఉన్నారు. ఆనాడు పార్టీ ఫిరాయించి వచ్చిన అనేకమందికి టికెట్లు ఇచ్చారు. వారంతా ఇపుడు ఎమ్మెల్యేలుగా కూడా కొనసాగుతున్నారని లక్ష్మణ్‌సవది చెపుతున్నారు. ఇప్పటికే మాజీ సీఎం జగదీష్‌షెట్టార్ కూడా టికెట్ కేటాయింపుల్లో తనకు రిక్తహస్తంచూపించడంపై మండిపడుతున్నారు. నాయకత్వంతో చర్చించేందుకు ఆయన ఢిల్లీలోనే మకాం వేసారు. అయితే ఆయనకు ఎంతమాత్రం ఫలితం ఉండదని కూడా చెపుతున్నారు. యెడియూరప్ప మాత్రం షెట్టార్‌కు 99శాతం టికెట్ లభించే అవకాశం ఉందన్నారు. టికెట్‌రానిపక్షంలో తాను స్వతంత్ర అభ్యర్థిగా కూడా పోటీచేస్తానని హైకమాండ్‌ను షెట్టార్ హెచ్చరించారు. జాబితా వెల్లడికాకముందే సీనియర్ నాయకుడు మంత్రి కెఎస్ ఈశ్వరప్ప తాను ఎన్నికల రాజకీయాలనుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అంతకుముందే తనకు టికెట్ ఇవ్వకపోవచ్చన్న సంకేతాలు రావడంతో ముందే గౌరవప్రదంగా తప్పుకున్నారు. మొత్తం 189 మంది అభ్యర్థులతో తొలిజాబితాను బిజెపి ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న అనేక మంది ఎమ్మెల్యేలను జాబితానుంచి తప్పించారు. కాంగ్రెస్‌నుంచి వచ్చి బిజెపిలో చేరినవారికి టికెట్లు ఇచ్చారని ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. మొదటిజాబితాలో 52 మంది కొత్త అభ్యర్థులున్నారు.

# ఈశాన్య రాష్ట్రాలపై ప్రధాని మోడీ ఫుల్ ఫోకస్
## అసోంలో రూ.14,300 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

**డిస్పూర్, ఏప్రిల్ 12:** ఢిల్లీకి ఈశాన్య రాష్ట్రాలు భౌగోళికంగా దూరం కావొచ్చు. కానీ నా మనస్సుకు మాత్రం దగ్గరే అంటూ గతంలో వ్యాఖ్యానించిన ప్రధాని మోడీ వారి ఆశలను సాకారం చేసేందుకు ముందుకొచ్చారు. ఈ క్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఏప్రిల్ 14న అస్సాంలో పర్యటించనుండడం, వేలాది కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనుండడం విశేషం. ఈ పర్యటనలో ప్రధాని మోడీ దాదాపు రూ.14,300 కోట్లతో నిర్మించిన ఎయిమ్స్, మూడు మెడికల్ కాలేజీలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. ఈ పర్యటనలో ఇతర ప్రాజెక్టులతో పాటు, పలాష్‌బరి–సువల్‌కుచిని కలుపుతూ బ్రహ్మపుత్ర నదిపై వంతెనకు శంకుస్థాపన చేయనున్నారు. దీంతో పాటు రంగ్‌ఘర్, శివసాగ సందరీకరణ కార్యక్రమాన్ని కూడా మోడీ ప్రారంభిస్తారని పిఎంఓ ప్రకటనలో తెలిపింది. 10వేల మందికిపైగా ప్రదర్శకులు పాల్గొనే మెగా బిహు నృత్య కార్యక్రమంలో కూడా ప్రధాని మోడీ పాల్గొననున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాన మంత్రి మోడీ, గౌహతిలోని ఎయిమ్స్‌కు చేరుకుని, కొత్తగా నిర్మించిన క్యాంపస్‌ని జాతికి అంకితం చేస్తారు.

అస్సోం అడ్వాన్స్‌డ్ హెల్త్ కేర్ ఇన్నోవేషన్ ఇన్‌స్టిట్యూట్‌కి శంకుస్థాపన చేస్తారు. అర్హులైన లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కార్డులను పంపిణీ చేయనున్నారు.



బుధవారం హుస్నాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

## కమ్యూనిస్టులపై కేంద్రం కక్షసాధింపు

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్,ఏప్రిల్12,ప్రభాతవార్త:** కమ్యూనిస్టులపై కేంద్ర ప్రభుత్వం కక్షసా ధింపులకు పాల్పడుతుందని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీకి జాతీయ హోదాను రద్దు చేయించిందని ఆరోపిం చారు. కమ్యూనిస్టు పార్టీకి జాతీయ హోదా పోతే కేటీఆరం పడిపోయిందేదీలేదన్నారు.దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ 29 రాష్ట్రాల్లో ఉందని ప్రజలు గుర్తించా లన్నారు. దేశంలోని సహజ వనరులను కేంద్రం కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని మండిపడ్డారు.కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ,సిబిఐ,ఐటి వంటి సంస్థలను దుర్వినియోగం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలను కూలగొట్టేందుకు మోడీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశాన్ని పాలించే పాలకులే నేర చరిత్ర కలిగి ఉన్నారని అలాంటి వారివల్ల ప్రజాస్వామ్యానికే తలవంపు అన్నారు.ఇక తెలంగాణ రాష్ట్రం విషయానికి వస్తే వీఆర్‌ఏ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయడంను సగం వరకైనా కొనసాగించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పలుమార్లు సూచించామన్నారు. ఈ నెల 16వ తేదీ నుండి పల్లె పల్లెకు సిపిఐ,గడప, గడపకు సిపిఐ పేరిట అన్ని గ్రామాల్లో తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజలకు ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యం చేయడానికే ఈ ప్రజా చైతన్య యాత్రను చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్ర మంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి,వేల్పుల బాలమల్లు,ఎడల వనేష్,శంకర్,లక్ష్మన్,అశోక్,బన్నీ లాల్, భూమయ్య, ప్రతాప్‌రెడ్డి, సంజీ వరెడ్డి, ప్రజానంఘాల బాధ్యులు సుదర్శన్‌చారి,పద్మ,రజిని,మమత, జెరిపోతుల జనా ర్దన్,వేల్పులశ్రీనివాస్,శంకర్,సంగెం మధుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్థిక సంఘానికి చైర్మన్, సభ్యులను నియమించాలి

### గవర్నర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఖాళీగా ఉన్న తెలంగాణ రెండవ ఆర్థిక సంఘం చైర్మన్, సభ్యులను నియమించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విజ్ఞప్తి చేసింది. అలాగే తొలి ఆర్థిక సంఘం 2020 అక్టోబరులో ఇచ్చిన నివేదికపై చర్యలు తీసుకుని, దాన్ని శాసనసభ ముందు ఉంచాలని కోరింది. ఈ మేరకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి బుధవారం గవర్నర్ తమిళ సై సౌందరరాజన్‌కు ఒక లేఖ రాశారు. కేంద్ర ఆర్థిక సంఘం పార్లమెంట్‌కు సమర్పించిన ఒక నివేదికలో రాష్ట్రాల్లో సంబంధిత రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసులపై చర్యలు తీసుకోవాలని, అలాగే ఆర్థిక సంఘం పనిచేయకున్నా మార్చి 2024 నుండి కేంద్రం నుండి వచ్చే నిధులు నిలిపివేయడం జరుగుతుందని స్పష్టంగా పేర్కొందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదికపై చర్యలు తీసుకోకపోవడం, అలాగే రెండో ఆర్థిక సంఘానికి చైర్మన్, సభ్యులను నియమించ పోవడం వల్ల కేంద్రం నుండి వచ్చే నిధులు నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే పన్నుల ఆదాయంలో తెలంగాణలోని పంచాయితీలు ఇవ్వాల్సిన వాటా తోపాటు, గ్రాంట్ ఇన్ఎయిడ్‌కు ఆవాంతరాలు ఏర్పడతాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గవర్నర్ తగిన చర్యలు తీసుకోవాలని పద్మనాభరెడ్డి కోరారు.

## పాలమూరులో కల్తీ కల్లు కల్లోలం

### చికిత్స పొందుతూ ఇద్దరు మృత్యువాత, మరో ఇద్దరి పరిస్థితి విషమం

#### కల్తీ కల్లు కారణం కాదు: ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** పాలమూరులో కల్తీ కల్లు కల్లోలం సృష్టిస్తున్నది. 40మందికి పైగా జనరల్ దవాఖానాలో అడ్మిట్ కాగా అందులో ఆదివారం అశన్న అనే వ్యక్తి మృతిచెందగా, బుధవారం మరో యువకుడు ప్రాణం వదలగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన విష్ణుప్రకాశ్ (27)



బుధవారం ఆసుపత్రిలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. చిన్నతనంలో తల్లి చనిపో యింది. తండ్రి పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేస్తూ కొంతకాలం కిందట మృతిచెందాడు. బతుకుదెరువు లేకపోవ దంతో తండ్రి ఉద్యోగంలో చేరాడు. నిత్యం డ్యూటీ అయిపోయాక సాయంత్రం దొడ్డలోనిపల్లి వద్ద ఉన్న కల్లు దుకాణంలో కల్లు తాగేవాడు. శుక్రవారం కూడా కల్లు తాగి ఇంటికి చేరుకు న్నాడు. అస్వస్థతకు గురికావడంతో శనివారం ఉదయం బంధువులు మహబూ బ్ నగర్ జనరల్ దవాఖానలో అడ్మిట్ చేశారు. మూడు రోజుల చికిత్స అనంతరం బుధవారం తెల్లవారుజామున పరిస్థితి విషమించి విష్ణుప్రకాశ్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారణ చేశారు. బుధవారం ఉదయం మరణవార్త తెలియడంతో మీడియాను దవాఖానలోనికి అనుమతించకపోవడం తో కొంత గందరగోళ పరిస్థితి నెలకొన్నది. జనరల్ దవాఖానలో కల్తీకల్లుతో ఇద్దరు చనిపోయారంటూ మీడియా చానళ్లలో వార్త వచ్చిన నేపథ్యంలో ఎక్సైజ్, పర్యాటక మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చిన తర్వాత మృతుల మరణాలకు కారణాలు తెలుస్తాయని మంత్రి తెలిపారు. ఎవరైనా కల్తీకల్లువల్ల చనిపోయారని తెలిస్తే కఠిన చర్యలు తీసుకుం టామన్నారు.

**ప్రభుత్వ వైఫల్యమే: డీకే అరుణ:** ఇదిలాఉండగా కల్తీ కల్లు వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని, ఎక్సైజ్ శాఖ మంత్రి అందుకు బాధ్యత వహించి రాజీనామా చేయాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ డిమాండ్ చేశారు.బుధవారం మహబూబ్‌నగర్‌జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలుతీసుకోవాలని, మృతులు కుటుంబాలకు రూ. కోటి,బాధితులకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

## బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయకుండా కేంద్రం కుట్ర: పువ్వాడ అజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్12:** విశాఖ స్టీల్ ప్లాంట్ వెనుక కుట్ర జరుగుతోందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ ఆరోపిం చారు. చత్తీస్‌గఢ్‌లోని బైలదిల్లా గనులను కేంద్ర ప్రభుత్వం అదానీ పరం చేస్తోందని ఆయన ఆరోపించారు. బుధవారం బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు క్యాప్టివ్ గనులు లేకుండా చేసి దాన్ని మూసివేసేందుకు యత్నిస్తున్నారు. బైలదిల్లా నుంచి ఐరన్ ఓర్‌ను ముంద్రాకు తరలించేందుకు కుట్ర చేస్తున్నారు. ఆ గనులను బయ్యారానికి కేటాయించకుండా గుజరాత్‌కు తరలిస్తున్నారని, అదానీ కోసమే బైలదిల్లా నుంచి 1800 కి.మీ.దూరంలోని ముంద్రాకు తరలిస్తున్నారని పేర్కొ న్నారు. బయ్యారంలో ఎప్పటికీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు జరగకుండా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బయ్యారంలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రం ముందుకొస్తే మౌలిక వసతుల్లో 50శాతం ఖర్చు పెట్టేం దుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడాప్రాంగణాలు

### సుమారు 13కోట్ల రూపాయలతో వివిధ క్రీడలహాల్స్‌ను ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

**శామీర్‌పేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌ను అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర క్రీడల, యువజన,ఆబ్కారీ శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నూతన క్రీడా విధానాన్ని ప్రకటించను న్నట్లు ఆయన తెలిపారు. బుధవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రాంగణంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో 13కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ హాల్, వెయిట్ లిఫ్టింగ్ హాల్, రోయింగ్ హాల్, ఫిజియోథెరఫీ హాల్, స్ట్రెంత్ అండ్ కండిషన్ హాల్, 4.58.మీ.గ్రాస్ ట్రాక్‌లను మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ వాణీదేవిలు కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడు తూ భవిష్యత్‌లో ఇక్కడి నుంచి క్రీడా పరికరాలు సమకూర్చి అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు నగద ప్రోత్సా హకాలతోపాటు ఉద్యోగాలలో కూడా 2శాతం అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలి పారు. రాష్ట్రంలోనూ క్రీడాకారులను ప్రోత్సహించటానికి రాష్ట్రంలో సుమారు 15వేల తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు మంచి గుర్తింపు ఉందన్నారు. సుమారు 200ఎకరాల్లో ఈ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు జరిగిందని, తెలంగాణ వచ్చాక క్రీడారంగానికి ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడారంగంలో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రీడలకు సహకరించటం లేదని మంత్రి మల్లారెడ్డి ఎద్దేవా చేశారు. ఈ



హకీంపేట తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో వివిధ క్రీడల హాల్స్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్,పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి,స్పోర్ట్స్‌సంస్థ చైర్మన్ ఆంజనేయులుగౌడ్, తదితరులు

కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణీదేవి, రాష్ట్ర క్రీడల సాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులుగౌడ్, క్రీడాశాఖల ఓ.ఎస్‌డి డాక్టర్ హరికృష్ణ, స్పోర్ట్స్ ఉన్నతాధికారులు సుజాత, మనోహర్, తూంకుంట మున్సిపాల్టీ వైస్‌చైర్మన్ పి. వాణీవీరారెడ్డి, కౌన్సిలర్లు పి.నర్సింగరావుగౌడ్,ఇ.ఉమశ్రీనివాస్, బి.రాజు యాదవ్, సురేశ్, హరిబాబు, మరి కొందరు కౌన్సిలర్లు, రామాలయ ఆలయ చైర్మన్ సుధాకర్‌రెడ్డి,మాజీఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, తూంకుంట మున్సి పాల్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్ బ్యూరో అధికారులతో డిజిపి వీడియో కాన్ఫరెన్స్

### కేసుల విచారణలో వేలిముద్రలు కీలకమని వెల్లడి



ఫింగర్ ప్రింట్ విభాగం వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన డిజిపి అంజనీ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సిఐడి చీఫ్ మహేష్ భగవత్. చిత్రంలో ఎస్పి నారాయణ తదితరులున్నారు

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** కీలకమైన కేసుల దర్యాప్తులో వేలిముద్రల విభాగం ప్రాధాన్యత ఎంతో ముఖ్యమైనదని డిజిపి అంజనీ కుమార్ తెలిపారు. ముఖ్యంగా గుర్తు తెలియని మృతదేహాల విషయంలో వేలిముద్రలు మరింత కీలకంగా వుంటాయని ఆయన అన్నారు. బుధవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా గల ఫింగర్ ప్రిం ట్ బ్యూరో అధికారులతో డిజిపి అంజనీ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా వేలిముద్రల యూనిట్ అధికారులకు డిజిపి దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమైన కేసుల్లో నేరగాళ్ల పట్టివేత, ఆధారాలు లభించడానికి వేలి ముద్రలు ఎంతగానో ఉపయోగపడతాయని అయన అన్నారు. ఈ క్రమంలోనే హైదరాబా ద్, రాచకొండచ సైబరాబాద్, ములుగులో ఐదు ఫింగర్ ప్రింట్ యూనిట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సిఐడి ఆధ్వర్యంలో ఫింగర్ ప్రింట్ యూనిట్లు సమర్థవంతంగా పనిచేస్తున్నా యని ఆయన కొనియాడారు. సిఐడి చీఫ్ మహేష్ భగవత్ మాట్లాడుతూ వేలిముద్రల విభాగం అధికారులు విధి నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని కోరారు. ఈ సందర్భంగా కీలక మైన కేసుల్లో సమర్థవంతంగా వ్యవహరించిన వారిని ఆయన అభినం దించారు. ఈ సమావేశంలో సిఐడి పరిపాలనా విభాగం ఎస్పి నారాయణ, ఫింగర్ ప్రింట్‌విభాగండైరక్టర్ తాతారావు, డిఎస్పి నందకుమార్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల ప్రారంభం

### ప్రారంభించిన మంత్రులు కెటిఆర్, నిరంజన్‌రెడ్డి, శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

**తంగళపల్లి, ప్రభాతవార్త:** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాల యానికి అను బంధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళపల్లి మండలం జిల్లెల్ల శివారులో నిర్మిస్తున్న వ్యవసాయ కళాశాల భవనాన్ని బుధవారం మంత్రులు కేటిఆర్, నిరంజన్‌రెడ్డి, శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారం భించారు. ఈ మేరకు జిల్లెల్ల శివారులో 35 ఎకరాల విస్తీర్ణంలో 69.30 కోట్లతో ప్రభుత్వం కళాశాలను నిర్మించింది. 16 ఎకరాల్లో జీ ప్లస్ 2 పద్ధతిలో కళాశాల భవనం, విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరు హాస్టళ్లు, 19 ఎకరాల్లో వ్యవసాయ పరిశోధనా క్షేత్రం, ఫాంలాండ్స్‌ను, అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రయోగశాల, సెమి నార్ రూమ్‌లు, అధ్యాపకుల గదులు, అసోసియేట్ డీన్ చాంబర్ ఆధునిక లైబ్రరీ ఏర్పాటు చేశారు. ఈ వ్యవసాయ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. కళాశాలలో వివిధ విభాగాలు వాటి పనితీరును మంత్రులు, శాసనసభాపతి పరిశీలించారు. అంతకు ముందు కోల్డ్ స్టోరేజ్ సెంటర్ రాష్ట్ర మంత్రులు కేటిఆర్ నిరంజన్‌రెడ్డి, శాసనసభాపతి, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం అధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, తెలం గాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, ఎమ్మెల్యేలు చెన్నమనేని రమేష్‌బాబు, సంకె రవిశంకర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఇంచార్జి వైస్ ఛాన్స్‌లర్ రఘునందన్‌రావు, రిజిస్ట్రార్ డాక్టర్ సుధీర్‌బాబు, ప్రవీణ్‌రావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎన్.ఖీమ్యానాయక్, రాష్ట్ర పవర్‌లూం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, రాష్ట్ర



బుధవారం వ్యవసాయ కళాశాల ప్రారంభిస్తున్నమంత్రులు, సభాపతి తదితరులు

గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం చక్రపాణి, రామతీర్థపు మాధవి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతుబంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, ఎంపీపీ పడగల మానస, జడ్పీటీసీ పూర్మాని మంజుల, ఆర్డీవో టి.శ్రీనివా సరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి క్వింటా రూ.24,500

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఐటీవల తగ్గిన మిర్చి ధరలు మళ్లీ పుంజుకున్నాయి. సీజను ప్రారంభం నుండి మార్కెట్లో మిర్చికి మంచి డిమాండ్ ఉంది. దీంతో రైతులకు గిట్టుబాటు ధరలు దక్కుతున్నాయి. రాష్ట్రంలోని ఖమ్మం తదితర ప్రాంతాల మిర్చికి ఇతర దేశాల్లోనూ డిమాండ్ ఉండటంతో సరాసరిగా క్వింటా 20 వేల రూపాయలకు పైగా ధర దక్కు తోంది. రాష్ట్రంలోని ఖమ్మం తదితర మార్కెట్లలో ప్రస్తుతం క్వింటా తేజా రకం మిర్చిని 24,500 రూపాయలుగా జెండా పాట ధరకు వ్యాపారులు కొనుగోలు చేశారు. ఐటీవల తేజా రకం మిర్చికి రికార్డు స్థాయిలో 25 వేల రూపాయల చొప్పున ధర పలికినా, ఆ తర్వాత డిమాండ్ కొంత తగ్గడంతో ధరలు పడిపోతూ వచ్చాయి. ఈ క్రమంలో కొన్ని రోజులుగా క్వింటా 20 వేల నుండి 21,500 రూపాయల వరకూ రైతుల వద్ద నుండి వ్యాపా రులు కొనుగోలు చేశారు. ప్రస్తుతం మళ్లీ విదేశాలకు ఆర్డర్లు పెరగడంతో మిర్చి ధరలు పెరిగాయి.

## సిసిఎస్ బకాయిలు జమ చేయండి

### ఆర్టీసీ యాజమాన్యానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) ఉద్యోగులకు సంబంధించిన సీసీఎస్ బకాయిలను జమ చేయాలని సం స్థ యాజమాన్యాన్ని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఆర్టీసీ ఉద్యోగుల వేతనాల నుండి తీసుకున్న సొమ్మును ఉద్యోగుల సహకార సంఘానికి (సీసీఎస్) జమ చేయాల్సిందేనని స్పష్టం చేసింది. సీసీఎస్ నిమిత్తం కోత పెడుతున్న ఉద్యోగుల సొమ్మును ఎట్టి పరిస్థితుల్లోనూ వాడుకోవద్దని తేలి చ్చెప్పింది. సీసీఎస్‌కు జమ చేయకుండా ఉద్యోగుల నుండి కోత పెట్టిన సొమ్మును సంస్థ యాజమాన్యం వాడుకోవడంతో వడ్డీతో సహా దాదాపు 900 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉంది. దీనిపై హైకోర్టులో పిటీషన్ దాఖలు చేయడంతో విచారించిన ధర్మాసనం దీనిపై స్పష్టతనిచ్చింది.

## అంబేద్కర్ జయంతి రోజు మొక్కలు నాటండి: గ్రీన్ ఇండియా ఛాలెంజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్12:** మనుషుల్లో సమానత్వం-ప్రకృతి సమతూల్యత' రెండు ఉండాలని రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ భీమారావ్ రామ్‌జీ అంబేద్కర్ పేర్కొన్నట్లు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నిర్వాహ కులు తెలిపారు. అంబేద్కర్ కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తాను కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు తనను కలవాలనుకునే వారు ఒక్క మొక్కను నాటిన తర్వాతే తనను కలిసేందుకు రావాలని అంబేద్కర్ ఆనాడే పిలుపునిచ్చారని పేర్కొన్నారు. మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాల పట్ల వారి దూరదృష్టికి ఇదొక మచ్చు తునక అని పేర్కొన్నారు. మనం రాజ్యాంగాన్ని ఎలాగైతే మార్గదర్శకంగా భావిస్తున్నామో,అలాగే అంబేద్కర్ చెప్పిన మొక్కలను నాటాలనే స్ఫూర్తిని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా కొన సాగించాలని పిలుపునిసున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 14న అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని బాబా సాహెబ్ అంబేద్కర్ 125అడుగుల విగ్ర హాన్ని ఆవిష్కరించుకుంటున్న సందర్భంలో వారి ఆశయాన్ని కొనసాగిస్తూ ఒక్కో మొక్కను నాటాని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## వ్యవసాయానికి ఖర్చుకాని బడ్జెట్ కేటాయింపులు

### రైతు స్వరాజ్య వేదిక వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో కేటాం యిపులు జరుపుతున్నా వాటిని ఖర్చు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని రైతు స్వరాజ్యవేదిక కన్వీనర్ కన్నెగంటి రవి ఆం దోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో 2018-19, 2022-23 ఆర్థిక సంవత్సరాల మధ్య రాష్ట్ర బడ్జెట్‌లో రైతులకు పంట రుణాల మాఫీ కోసం 16,108 కోట్ల రూపాయలను కేటాయించినా, కేవలం 17 శాతం మాత్రమే ఖర్చు చేసిందని, 83 శాతం మేర 13,418 కోట్ల రూపా యలను ఖర్చు చేయనే లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాగే 2020-21, 2021-22లో వ్యవసాయ విశ్వవిద్యాలయానికి కేటాయించిన నిధుల్లో 75 శాతం ఖర్చు చేయనే లేదని తెలిపారు. ఉద్యాన విశ్వ విద్యాలయానికి సంబంధించి 2018-19లో 50 శాతం, 2019-20లో 61 శాతం, 2020-21లో 75 శాతం, 2021-22లో 75 శాతం నిధులు ఖర్చు చేయకుండా మిగిల్చిందని చెప్పారు. ఇక పంటల బీమా పథకం నిధుల కేటాయింపునకు సంబంధించి 2017-18లో 53 శాతం, 2018-19లో 80 శాతం నిధులు ఖర్చు చేయలేదని వెల్లడించింది.అయితే 2020నుండి పంటల బీమా పథకా నికి నిలిపివేసినా, 2021-22లో 169 కోట్ల రూపాయలు, 2022- 23లో 171కోట్లరూపాయలు, 2023-24లో 171కోట్ల రూపాయలను కేటాయిం చడం విచిత్రమన్నారు. కాగా వ్యవసాయంలో యాంత్రీకరణ కోసం బడ్జెట లో నిధుల కేటాయింపులు చేస్తున్నా ఖర్చుచేయడం లేదని విమర్శించారు. 2017-18 నుండి వరుసగా 63 శాతం, 83.7 శాతం ఖర్చు చేయకపోగా, 2020-21లో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకపోవడం విచిత్రమన్నారు. అలాగే 2021-22లో 99.43శాతం నిధులు ఖర్చు చేయలేదని,ఇది ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందని రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ రవి అన్నారు.

# సిఎం కెసిఆర్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

### ప్రతిపక్షాల మాటలను తిప్పికొట్టాలి, బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ తరహా పథకాలేవి?

### మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పార్టీ మారడం ఖాయం: ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** ప్రతిపక్ష పార్టీల మాటలు విని ప్రజలు తమ బ్రతుకులను ఆగం చేసుకో వద్దని, వాటిని తిప్పికొట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు.నిర్మల్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా ఇంచార్జి గంగాధర్‌గౌడ్‌లు ముఖ్య అతి థులుగా హాజరై మాట్లాడారు. గత తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి మంత్రి వివరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకా లను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మరే రాష్ట్రంలో లేని అభివృద్ధి, ఉమ్మడి పాలనలో సాగునీటి కొరత కారణం గా రైతులు వర్షాధార పంటలు సాగుచేసే వారని, అయితే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం సాగునీటి రంగానికి పెద్దపీట వేసిందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు మరమ్మత్తులు, కాలువల ఆధునీకీకరణ, మిషన్ కాకతీయ పథకంలో భాగంగా చెరువులను బాగు చేశారన్నారు. దీంతో రైతులకు సరిపడా రెండు పంటలకు సాగునీరందుతుందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతు భీమా, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, మిషన్ భగీరథ పథకం




బుధవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

ద్వారా ఇంటింటికి మంచినీళ్లు, 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఊరు వాడ వాడల రహదారుల నిర్మా ణం ఇలాంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తో తెలంగాణ ప్రజల బతుకులు బాగుపడ్డాయని, ప్రతిపక్ష పారక్ట నేతల కళ్లబొల్లి మాటలు నమ్మి బ్రతుకులు ఆగం చేసుకోవద్దని కోరారు. మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఎక్కడ ఉన్నావో తెలిసిందా? అని పండ్లు, పూలు పెట్టుకున్నారు, పుస్తె కట్టడం మాత్రమే మిగిలి ఉందని, గతంలో మహేశ్వర్‌రెడ్డి గురించి తాను చేసిన వ్యాఖ్యలు నిజమయ్యాయని, ఆయన నేపో, రేపో బీజేపీ పార్టీలో చేరడం ఖాయమని స్పష్టంచేశారు. ఉమ్మడి పాలనలో వెనుకబాటుకు గురైన తెలంగాణ ప్రాంతం ఇప్పుడు అన్ని రంగాల్లో ముందంజలో ఉందని అన్నారు. రైతుల కోసం అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ అమలు కావడంలేదన్నారు. పొరుగు రాష్ట్రా లు సైతం తెలంగాణ పథకాలు, పాలనవైపు చూస్తున్నా యన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్ జిల్లా కేంద్రంలో విద్యా,వైద్య, ఆరోగ్య రంగాలలో గణనీయ మైన ప్రగతి సాధించగలిగామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, ప్రతిపక్షాల మాటలను తిప్పికొ ట్టాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతీ గడప గడపకు తీసు కువెళ్లాలని పెట్రోల్, డీజిల్ ధరలనువిపరీతంగా పెంచారని, రూ.400 ఉన్న వంట గ్యాస్ ఏకంగా రూ.1200 లకు పెంచారని మండిపడ్డారు. దేశానికి అన్నంపెట్టే రైతన్నల కడుపుకొట్టిందిమోదీ ప్రభుత్వం కాదాని అని నిలదీశారు. సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతు న్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని,ఎన్నికల సమయంలో బీజేపికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో బీఆర్ఎస్ నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల పేరుతో పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు పెడుతూ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి

**హైదరాబాద్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల పేరుతో పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు చేస్తున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం జిల్లా చీమల పాడులో ఈ ఆత్మీయ సమ్మేళనాల్లో బిఆర్ఎస్ శ్రేణులు బాణా సంచాల కాల్చడం వల్ల భారీ అగ్నిన ప్రమాదం జరిగిందన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, గాయపడిన వారికి రూ.25లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఎంకెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు దీనిపై సమీక్ష జరపాలని, ఆత్మీయ సమ్మేళనాల పేరుతో పేదల జీవితాలతో ఆడలాడవద్దన్నారు.

## ఢిల్లీకి వెళ్లిన బండి సంజయ్, చేరికలపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్12:** బిజెపి అధిష్ఠానం నుంచి పిలుపు రావడంతో రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఢిల్లీ చేరుకున్నారు. ఆయన హుటాహుటిన ఢిల్లీకి వెళ్లడంతో రాష్ట్ర రాజకీయ పరిణామాలపై కీలక నిర్ణయాలు ఉండే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే దేశ రాజధానిలో పార్టీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ ఢిల్లీలో ఉన్నారు. తాజాగా బండి సంజయ్ వెళ్లడంపై సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరణకు గురైన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలనను పార్టీలో చేర్చుకునేందుకు చర్చించే అవకాశం ఉంది. బండి సంజయ్‌ను అరెస్ట్ చేసిన విధానంపై కూడా పార్లమెంట్ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## కెసిఆర్ అంటే కాలువలు.. చెరువులు.. రిజర్వాయర్లు

>> విదంగా వ్యవసాయ కళాశాలను ఇక్కడ నిర్మించుకున్నామని దేశానికి దిశానిర్దేశం చేసే వ్యవసాయ శాస్త్ర వేత్తలుగా జిల్లెల్ల కళాశాలలోని విద్యార్థులు తయారు కావాలని అకాంక్షించారు. సిఎం కెసిఆర్ ఆశీస్సులతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో గతంలో ఎన్నడు లేని విదంగా వ్యవసాయ విస్తరణ జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో ఒక్క ఎకరానికి కూడ నీల్లు రావడం లేదని కొందరు మాట్లాడడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు తెలిసి మాట్లాడుతున్నారా..తెలియక మాట్లాడుతున్నారా అర్థం కావడం లేదన్నారు. హెలిక్యాప్టర్‌లో వస్తున్నపుడు వరుసగా ఉన్న కొండ పోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్, మద్యమానే జలాశయంలో నీల్లు నిండి కళకళాలాడుతుంటే ఎంతో సంబురంగా అనిపించిందని మంత్రి తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఏ ఒక్క రిజర్వాయర్ లేదని తెలంగాణలో కొత్తగా చేపట్టిన రిజర్వాయర్‌ల ద్వారా భూగర్భ జలమట్టం పెరిగి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కెసిఆర్ అంటనే కాలువలు,చెరువులు, రిజర్వాయర్‌లని మంత్రి స్పష్టం చేశారు. కెసిఆర్ అంటేనే రైతుబంధు అని దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ చేశారని కొనియాడారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నపుడు వ్యవసాయ కళాశాలతో పాటుగా పాలిటెక్నిక్ కళాశాల కూడ మంజూరైందన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు సృష్టించే పారిశ్రామికవేత్తలుగా, ఎంటర్ ప్రెన్యూర్‌గా ఎదగాలన్నారు.

స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలు, అధునా తన సాంకేతిక పద్ధతులతో కూడిన వ్యవసాయ కళాశాల దేశంలోనే అత్యుత్తమ కళాశాలగా నిలుస్తోందన్నారు. తాను చిన్న, పెద్ద నాయకులను ఎందరినో చూశానని తనదైన ప్రత్యేక పనితీరు, డైనమిజంతో ప్రపంచంలోనే పేరుగాంచిన వ్యక్తి మంత్రి కెటిఆర్ అని కొనియాడారు. మేము తమ నియోజకవర్గంలో 47 సం వత్సరాలలో చేసిన అభివృద్ధి కంటే మిన్నగా సిరిసిల్లను తొమ్మిది ఏండ్లలో కెటిఆర్ అభివృద్ధి చేశారని ప్రశంసించారు. ఉబికి వచ్చిన భూగర్భ జలాలలో దేశంలోనే రాజన్న సిరిసిల్ల జిల్లా నంబర్‌వన్‌గా నిలిచి అఖిల భారత సర్వీస్ అధికారులకు పాఠంగా మారడం సిఎం కెసిఆర్ ఘనతని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో పడిన దాన్యమే కరువు ప్రాంతాలలో ప్రజలకు ఆహారంగా పంపిణీ అవుతుండడం మనందరికి గర్వకామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన కొత్తల్లోఓ ఒక కోటి 8 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా కెసిఆర్ ప్రత్యేక చొరవతో అది రెండు కోట్ల 30 లక్షలకు పెరిగిందన్నారు. అలాగే మంత్రి కెటిఆర్ చొరవతో ఐటీ రంగంలో 10 లక్షల మందికి ఉపాధి లబించిందన్నారు. తెలంగాణ పథకాలను మహారాష్ట్ర సహా పొరుగున ఉన్న రాష్ట్రాల ప్రజలు కొనియాడుతున్నారని తమ రాష్ట్రంలో కూడ ఇలాంటి పథకాలు అమలు చేయాలని ఆయా ప్రభుత్వాలను ప్రజలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నేటి తరానికి మార్గదర్శకత్వం వహిస్తూనే రేపటి తరానికి నాయకత్వం వహించే దక్షత ఉన్న నాయకుడు మంత్రి కెటిఆర్ అని పెర్కొన్నారు. భూగర్భ జలమట్టం పెరగడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కేవలం 700లోపే వ్యవసాయ కళాశాలలు ఉన్నాయని వాటి ప్రాధాన్యతను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ కళాశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతాంగ సంక్షేమ, అభివృద్ధికి సిఎం కెసిఆర్ ఇప్పటి వరకు వివిధ రూపేణా నాలుగు లక్షల 50 వేల కోట్లను ఖర్చు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందన్నారు. దేశం మొత్తంలో 95 లక్షల ఎకరాలలో వరి సాగు అయితే ఒక తెలంగాణలో 56 లక్షల ఎకరాలకు పైగా వరి సాగు అవుతుందని నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, ఎమ్మెల్యేలు చెన్నమనేని రమేష్‌బాబు, సుంకె రవిశంకర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఇంచార్జి వైస్ చాన్సలర్ రఘునందన్‌రావు, రిజిష్టార్ డాక్టర్ సుదీర్‌బాబు, ప్రవీన్ రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖ్యానాయక్, రాష్ట్ర పవర్‌లూం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాదవి, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠభరితంగా సిఎస్కె వర్సెస్ రాజస్థాన్ రాయల్స్

# 3 పరుగుల తేడాతో రాయల్స్ విక్టరీ

చెన్నై: ఐపిఎల్ 2023 సీజన్‌లో 17వ మ్యాచ్‌గాజరిగిన చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్‌రాయల్స్ మధ్య జరిగిన పోరు ఉత్కంఠ భరితంగా చివరిబంతివరకూ కొనసాగింది. చిట్టచివరి బంతికి ఐదు పరుగులు అవసరం కాగా చెన్నై సొంతస్టేడియంలో చేతులెత్తేయడంతో రాజస్థాన్ రాయల్స్ మూడు పరుగుల తేడాతో విజయాన్ని సొంతంచేసుకుంది తొలుత బ్యాటింగ్‌చేసిన రాజస్థాన్ రాయల్స్ జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 20 ఓవర్లలో 175 పరుగులుచేసి చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుకు 176 పరుగుల లక్ష్యం విధించింది. అయితే లక్ష్యసాధనలో చివరికంటూ పోరాడినా చివరకు ఫలితంచేజారింది. ఆరు వికెట్ల నష్టానికి 172 పరుగులు మాత్రమే చేయడంతో రాజస్థాన్ జట్టు మూడు పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన రాయల్స్ జట్టు ఒక వికెట్‌నష్టానికే 88 పరుగులవరకూ చేరడంతో ఆజట్టును స్పిన్నర్ రవీంద్రజడేజా ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి దెబ్బకొట్టాడు. తర్వాతక్రమం తప్పకుండా వికెట్లు పోతూ వచ్చాయి. రాజస్థాన్ రాయల్స్ చివరకు అతికష్టంపై 175వరరకూ నెట్టుకొచ్చింది. ధీటుగా ఆడిన జోస్ బట్లర్ 52 పరుగులుచేసాడు. 36 బంతుల్లో ఒకఫోర్, మూడు సిక్స్‌లు కూడా సాధించాడు. దేవ్‌దత్‌పడిక్కల్ 38 పరుగులు చేసాడు. రవిచంద్రన్ అశ్విన్ 30 పరుగులు చేసాడు. చివరిలో హెట్‌మేయర్ 30 పరుగులుచేసి జట్టుకు గణనీయంగా స్కోరును పెంచారు. టాస్ గెలిచిన ధోనీ ముందు రాజస్థాన్ రాయల్స్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. చెన్నై బౌలర్లలో రవీంద్రజడేజా రెండు,




ఆకాష్‌సింగ్ రెండు, తుషార్‌దేశ్‌పాండే రెండు వికెట్లుతీసారు. స్పిన్నర్ మొయిన్ ఆలీ ఒకవికెట్‌తీసి చెన్నై జట్టు ఫీల్డింగ్‌లో చెలరేగింది. ఐపిఎల్‌లో చెన్నై జట్టు ఇప్పటికే రెండు విజయాలునమోదుచేసింది. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌లో ధోనీ సేనకు ఛేజింగ్ కష్టం కాకపోయినా చివరివరకూ ఉత్కంఠగానే సాగిన మ్యాచ్‌లో చివరకు రాజస్థాన్‌కు విజయం కట్టబెట్టింది. చెన్నై జట్టులో డేవాన్ కాన్వే 38 బంతుల్లో 50 పరుగులు చేసాడు. అజింక్య రహానే 19 బంతుల్లో 31పరుగులుచేసి రాణించారు. చివరిలో మహీంద్రసింగ్‌ధోనీ 17 బంతుల్లో 32పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. జడేజా 15 బంతుల్లో 24పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రాజస్థాన్‌రాయల్స్ బౌలర్లలో అశ్విన్, చాహల్ చెరోరెండు వికెట్లుతీసారు. ఆడమ్‌జంపా, సందీప్‌శర్మ చెరోవికెట్ పడగొట్టారు. సిఎస్కె జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. సూపర్ ఫామ్‌లో ఉన్న రుతురాజ్ గైక్వాడ్ ఎనిమిదిపరుగులు మాత్రమేచేసి సందీప్‌శర్మ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.పదిపరుగులవద్దనే వికెట్‌కోల్పోయింది. తర్వాత వచ్చిన అజింక్య రహానే మరో ఓపెనర్ డేవాన్‌కాన్వేతోకలిసి స్కోరు ముందుకునడిపించాడు. రెండో వికెట్‌కు ఈ జోడీ 50 పరుగులు భాగస్వామ్యం జోడించారు.

అజింక్యా రహానె రవిచంద్రన్ బౌలింగ్‌లో ఎల్బీగా క్రీజును వీడాడు. తర్వాత కాసేపటికే శివమ్‌దూబే కూడాను కూడా ఔట్‌చేసి సిఎస్‌కెకు ఒత్తిడినిపెంచాడు. ఏడు పరుగులుచేసిన మొయిన్ ఆలీన ఇజంపా ఔట్‌చేసాడు. ఒక్కపరుగుమాత్రమే చేసినరాయుడు చాహల్ బౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. డేవాన్‌కాన్వే అర్థసెంచరీచేసిన వెంటనే చాహల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 113 పరుగులకే సిఎస్కె ఆరు వికెట్లునష్టపోయింది. చివరిలో ధోనీ,జడేజా మెరుపులు మెరిపించారు. ఇద్దరుఫోర్లు,సిక్సర్లతో రెచ్చిపోవడంతో రాజస్థాన్‌లో ఆందోళన మొదలయింది. చివరి ఓవర్‌లో చెన్నై విజయానికి 21 పరుగులు అవసరం కాగా ధోనీ వరుస సిక్సర్లు బాదినా చివరిలో సందీప్‌శర్మ కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసి రాజస్థాన్‌కు విక్టరీని తెచ్చాడు.

# కళాకారుల 'మొర' వినేదెవరు 'గోవిందా'!

## జీతాలు రాక అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల ఆవేదన




**పభాతవార్తప్రతినిధి-తిరుమల:** "కొండలలో నెల కొన్న కోనేటిరాయుడు వాడు...అంతర్యామి అలసితి సొలసితి....అలర చంచలమైన ఆత్మలందుండ నీ యలవాటు చేసే నీ ఉయ్యాల...హరినామము కడు ఆనందకరము"వంటి ఆధ్యాత్మిక సంకీర్తనలతో సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామిని మెప్పించిన తొలి తెలుగువాగ్గేయకారుడు "తాళ్ళపాక అన్నమాచార్య పేరుతో నెలకొల్పిన ప్రాజెక్టు" కళాకారులు చాలీచాలని జీతంతో కొట్టు మిట్టాడుతున్నారు. ఏళ్లతరబడి ఆ దేవదేవునిపై భక్తివిశ్వాసాలతో కళాకారులు సేవలందిస్తున్నా నెలనెలా చెల్లించాల్సిన అరకొర జీతాలు కూడా సక్రమంగా ఇవ్వకపోతుండటంతో మా మొర వినే దెవరు "గోవిందా"అంటూ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత మూడునెలలుగా ప్రాజెక్టు కళాకారులకు జీతాలు లేవని వాపోతున్నారు. కనీస సదుపాయాలు కూడా నోచుకోలేక పోతున్నామని అంతర్మథనం చెందుతున్నారు. తమ కన్నీటిగాథలపై అధికారులకు మొర పెట్టుకుంటే తమ ఉనికికే ప్రమాదకరంగా మారుతుందని చెబుతున్నారు. కడపజిల్లా తాళ్ళపాకకు చెందిన తొలి తెలుగువాగ్గేయకారుడు అన్నమాచార్యులు కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిపై 32వేల సంకీర్తనలు రచించారు. కాలిబాటన నడచుకుంటూ శేషాచలాన్ని అధిరోహించి స్వామిసన్నిధికి చేరాడు. అంతటి మహానుభావుడు తాళ్ళపాక అన్నమాచార్య పేరున 1978లో తిరుపతిలో అన్నమాచార్యప్రాజెక్టును తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటు చేసింది. తత్త్వం.. మహత్యం.. మధురభక్తి శరణాగతి విషయాలు తెలియజేసేలా కళాకారులు ముందుకు వచ్చారు. అన్నమాచార్యరచించిన 32వేల సంకీర్త నలలో కొన్నిటిని కళాకారులు నేటికీ దేశవ్యాప్తంగా అనేకఆధ్యాత్మిక భక్తికార్యక్రమాల్లో వీనుల సొంపుగా ఆలపించి ప్రజల మన్ననలు అందుకుంటున్నారు.సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తి సంకీర్తనలు ఆలపించే కళాకారుల అవసరం టిటిడి ధార్మిక ప్రాజెక్టు,అన్నమాచార్య ప్రాజెక్టుకు ఉంది. గత మూడు దశాబ్ధాలుగా ఈ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సుమారు 350మంది కళాకారులు పనిచేస్తున్నారు. ఈ కళాకారులను ఏ+,ఏ,బి,సి గ్రేడ్‌లుగా విభజించి కార్యక్రమాలకు పంపుతారు. ఒక్కో కళాకారునికి నెలకు 15ప్రోగ్రామ్‌లు కేటాయిస్తే ఒక్కో ప్రోగ్రామ్‌కు రవాణాభత్యంతో కలిపి 1,430రూపాయలు లెక్కన 16వేల రూపాయల నుండి 25వేల రూపాయల వరకు జీతం చెల్లిస్తారు. ఏ కళాకారుడికైనా నెలకు 15 ప్రోగ్రామ్‌లు తక్కువ చేస్తే 10వేల రూపాయలు కూడా చేతికి అందదు. అలాంటిది చాలీచాలని జీతా లకు పనిచేస్తున్న కళాకారులకు గత మూడు నెల లుగా జీతాలు చెల్లించడంలేదనే ఆవేదన వ్యక్తం చేశారు.గత ఆరుసంవత్సరాల నుంచి కళాకారులకు జీతాలు పెంచిన దాఖలాలు కూడా లేవు. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న ఆల యాల్లో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ, ఆలయాల్లో నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాల్లోనూ, తెప్పోత్స వాలు, వసంతోత్సవాల్లో అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనలు మాధుర్యంగా ఆలపించడం, హరికథ తదితర ప్రోగ్రామ్‌లుఇస్తుంటారు. చిత్తూరు జిల్లా వెలుపలకు వెళ్ళే కళాకారులకు చెల్లించే టిఎ, డిఏ అలవెన్స్‌లు చాలా తక్కువని చెబుతున్నారు. ఇప్పటికే పలు దఫాలుగా అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు సమస్యలపై పాలకమండలికి, టిటిడి అధికారులకు మొరవినిపించారు. అయినా తమ బాధ అర్థంచేసుకోవడం లేదని ఆవేదన వెలిబుస్తు న్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల దుస్థి తిని మానవతా దృక్పథంతో పరిశీలించి ప్రోగ్రా మ్స్‌కు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పిం చాలని కళాకారుల వైపు రాయలసీమ పోరాట సమితికన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కళాకారులు ప్రోగ్రామ్స్ చేయడానికికూడా సౌకర్యాలు లేక వెళ్లడానికి ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు.

## టిడిపి పార్టీ ఉన్నంత వరకు పేదల పక్షాన పోరాడుతూనే ఉంది

### కరీంనగర్‌లో టిడిపి శంఖారావం సభలో కాసాని జ్ఞానేశ్వర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్12:** తెలుగుదేశం పార్టీ ఉన్నంత వరకు పేదల పక్షాన పోరాడుతూనే ఉందని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లాలో తెలుగుదేశం పార్టీ శంఖారావం సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ పేదలకు కూడు,గూడు,నీడ కల్పించాలనే ఉదాత్తమైన ఉద్దేశంతోనే తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించారని, 9 నెలల కాలంలోనే





కరీంనగర్‌లో జరిగిన సభలో మాట్లాడుతున్న కాసాని జ్ఞానేశ్వర్

పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చి పేద బడుగు,బలహీన వర్గాల కోసం వినూత్న పథకాలు ప్రవేశపెట్టి అమలు పర్చారన్నారు. అందులో భాగంగానే రెండు రూపాయలకు కిలోబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించారని ఆయన కొనియాడారు. ప్రతి ఇంట్లో కడుపునింపుకునే భాగ్యం పేదలకు లేకుండా పోవడం ఎన్టీఆర్‌ను ఎంతగానో కలచివేసిందని,అందుకే ఆ మహనీయుడు పేదల కడుపు నింపేందుకే ఈ పథకం తెచ్చారన్నారు. ఎన్టీఆర్‌ను ఇప్పటికీ పేదల గుండెల్లో పెట్టుకుని కొలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే బీసీ వర్గానికి చెందిన నాకు రాజకీయంగా అనేక అవకాశాలు వచ్చాయన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్దే ఇప్పుడు ప్రతి పల్లెలో కనిపిస్తోందన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీల భూమిక పోషిస్తుందన్నారు. పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకే జిల్లాల వారీగా సభలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపికి చెందిన దాదాపు 3వేల మంది వరకు టిడిపిలో చేరినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. నూతనంగా పార్టీలో చేరిన వారికి కాసాని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సభకు కరీంనగర్ పార్లమెంట్ టిడిపి అబ్జర్వర్ వంచే శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించారు. కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయాన్ని కాసాని ప్రారంభించారు.



రాజగోపురం వద్ద మంత్రికి స్వాగతం పలుకుతున్న అధికారులు

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఎపి మంత్రి ఉషాశ్రీచరణ్

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్ 12 , ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను బుధవారం నాడు మహిళ అభివృద్ధి, చిన్నపిల్లల సంక్షేమశాఖ మంత్రి కె.వి.ఉషాశ్రీచరణ్ కుటుంబ సమేతంగా శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ దర్శనార్థం చేరుకున్న వారికి రాజగోపురం వద్ద సహాయ కార్య నిర్వహణాధికారులు, మోహన్, హరిదాసు, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు,వేదపండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందజేసారు.తదుపరి ఇఒ లవన్న శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.



## ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం

**తిరుమల,ఏప్రిల్ 12 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు దాతలు విరాళాలందిస్తూనే ఉన్నారు. బుధవారం ఉదయం భువనేశ్వర్‌కు చెందిన శివం కాండెవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు 10లక్షల రూపాయలు విరాళం అందించారు. ఈ విరాళాలడిడిని ప్రతినిధి వై.రాఘవేంద్ర టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

# భారతదేశ ప్రజాస్వామ్య దిక్సూచి బాబాసాహెబ్ అంబేద్కర్

## రాజ్యాంగ హక్కుల సాధనలో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం అవసరం

### ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వల్లవన్

### ఎఎన్‌యులో డా॥అంబేద్కర్ జయంతి వేడుకలు



సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వల్లవన్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్12, ప్రభాతవార్త:** ఆధునిక భారత ప్రజాస్వామ్య దిక్సూచిగా భారతరత్న డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ నిలిచారని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్. కరికాల్ వల్లవన్ పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ డా॥అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ 132వ ముందస్తు జయంతి వేడుకలు అట్టహాసంగాజరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిధిగా కీలకోపన్యాసం చేసిన కరికాల్ వలివేన్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వెలుగొందుతున్న అంబేద్కర్‌ను ఒక వర్గానికి కేటాయించకూడదన్నారు. అయన అందరివాడ న్నారు. ఆయన రాసిన రాజ్యాంగం నేడు ప్రపంచ వ్యాప్తంగా అందరి మన్ననలు పొందుతుందన్నారు. రాజ్యాంగ పీఠికలో పొందుపర్చిన విధంగా ప్రతీ ఒక్కరికి సామాజిక ప్రజాస్వామ్యం, రాజకీయ స్వాతంత్ర్యం, ఆర్థిక సమానత్వం, సమన్యాయం దక్కినపుడే అంబేద్కర్ ఆశించిన సమసమాజ స్థాపన సాధ్యమౌతుందన్నారు. పీఠికను నేటితరం యువత అధ్యయనం చేయాలని సూచిం చారు. దేశ భవిష్యత్ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువత చేతుల్లో ఉందని సామాజిక స్వేచ్ఛా, ప్రజాస్వామ్యంకై నడుంబిగించాలని తద్వార సామాజిక మార్పుకు నాంధి పలకాలని పేర్కొన్నారు. గౌరవఅతిధిగా పాల్గొన్న వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్‌ను అధ్యయనం చేస్తే దేశాన్ని, ప్రపంచాన్ని అధ్యయనం చేసినట్లేనని అన్నారు. ప్రత్యేకవక్తగా పాల్గొన్న మద్రాస్ యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగం ప్రొఫెసర్ ఎస్.ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లా డుతూ అంబేద్కర్ ఆశించిన ఆధునిక భారత సమాజస్థాపనకు విద్య ఒక్కటే ఆయుధమన్నారు.ముఖ్యంగా అంబేద్కర్ ఆశించిన హిందూకోడ్ బిల్ నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు. కులం, మతం, వర్గం, వర్ణంలేని సమాజాన్ని స్థాపించడంలో నేటితరం చొరవ చూపాలన్నారు. ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఓఎస్‌డి సునీత, ప్రిన్సిపాల్స్ స్వరూపరాణి, గంగాధరరావు, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, డీన్‌లు, సిడిసి డీన్ మధుబాబు, సిడిఇ డైరెక్టర్ బట్టు నాగరాజు, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥కనపర్తి అబ్రహాం లింకన్‌లు ప్రసంగించారు. అంబేద్కర్ చైర్ నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, డిబేట్ పోటీల విజేతలకు బహుమతులు అందచేశారు.

# డిఎస్సీ98 అభ్యర్థులకు న్యాయం చేయాలి

## ఎపిలో సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన ఇరువురు అభ్యర్థులు



**మంగళగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** డీఎస్సీ 98 అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఆ బ్యాచ్‌కు చెందిన ఇరువురు అభ్యర్థులు సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన ఘటన గుంటూరు జిల్లా మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకానిలో బుధవారం చోటుచేసుకుంది. పులివెందులకు చెందిన రమేష్,నెల్లూరు జిల్లాకు చెందిన శ్రీనివాస్ అనే ఇద్దరు డిఎస్సీ అభ్యర్థులు సెల్‌టవర్ ఎక్కి నిరసన చేపట్టారు.గత అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లు 5887మందికి ఉద్యోగాలు ఇస్తున్నట్లు ప్రకటించారు.కానీ ఈనెల 7వ తేదిన 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ టీచర్ల షెడ్యూల్,కౌన్సిలింగ్ తేదీల్లో 4072ఉద్యోగాలు మాత్రమే ప్రకటించారు.దీంతో దాదాపు 1800 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు రానిపరిస్థితి నెల కొంది. గత ఏడాది జూన్ నెల 17వ తేదిన సర్టిఫి. కేట్లు పరిశీలన పూర్తి చేసుకున్న 6852మందిలో ప్రతి ఒక్క అభ్యర్థికి ఉద్యోగం ఇస్తానన్న సిఎం జగన్మోహనరెడ్డి చివరకు 4072పోస్టులు కేటా యించారు. కడపలో 540అభ్యర్థులకు గాను 172 మందికి,కర్నూల్‌లో 579మందికిగాను 209 మందికి, గుంటూరులో 700మందికిగాను 229 మందికి,కృష్ణాజిల్లాలో 480మందికిగాను 196 మందికి, ప్రకాశంలో 730 మందికిగాను 165 మందికి, నెల్లూరులో 440మందికిగాను 239 మందికి, ఈస్ట్ గోదావరిలో 486మందికిగాను 285 మందికి,వెస్ట్ గోదావరి 437మందికి గాను 254మంది అభ్యర్థులను ఎంపిక చేశారు.దీంతో 2853మంది ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు. మాటిచ్చి మడమ తిప్పని సీఎం జగన్ ఇలా కొందరి అభ్యర్థులను తొలగించడాన్ని 1998 డిఎస్సీ క్వాలి ఫైడ్ అభ్యర్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. అప్పటి నుండి సీఎం జగన్మోహనరెడ్డికి పలుమార్లు విన్నవిం చినా ఫలితం లేకుండా పోయింది.ఈ నేపథ్యంలో నిరసనచేపట్టి అయినా తమ సమస్యను పరిష్కరిం చుకోవాలనే ఉద్దేశ్యంతో పులివెందులకు చెందిన రమేష్,నెల్లూరుకు చెందిన శ్రీనివాస్ అనే ఇరువురు అభ్యర్థులు బుధవారం చినకాకాని వద్ద ఉన్న సెల్ టవర్ పైకి ఎక్కి ముఖ్యమంత్రి జగనో మ్హనరెడ్డి ప్లెక్సీని చేతబట్టుకొని నిరసనకు దిగారు.రోస్టర్ పద్ధతి ప్రకారం పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థు లను ఎంపిక చేయాలని,ఆర్డర్ ఆఫ్ మెరిట్‌వల్ల ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.

# విక్టరీ వెంకటేష్ 'సైంధవ్' కీలక షెడ్యూల్ కంప్లీట్



విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్ మార్క్ చిత్రం సైంధవ్..కు టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. విహారికి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ శరవేగం గా జరుగుతోంది.. ఈచిత్రం ఇప్ప టికే హైదరాబాద్‌లో చాలా ముఖ్యమైన షెడ్యూల్‌ను పూర్తిచేసు కుంది.. ఓ పాట చిత్రీకరణ కోసం భారీసెట్ వేశారు.. మొదటి షెడ్యూ ల్‌లోప్రదాన నటులపై కీలకమైన సన్నివేశాలను , ఫైట్ సీక్వెన్స్‌ను గ్రాండ్‌గా రూపొందించారు. సినిమా రూపుదిద్దుకుంటున్న తీరుపట్ల చిత్రం యూనిట్ సంతోషంగా ఉంది.. సినిమా టైటిల్‌పోస్టర్, గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందనతో ఆసక్తిని పెంచాయి.. సైంధవ్ భారీ బడ్జెట్‌లో భారీస్థాయిలో రూపొందుతోంది.. వెంకటేష్‌కెరీర్ లోనే ఇది అత్యంత కాస్ట్లీమూవీ కానుంది. బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. అలాగే పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.. పాన్‌ఇండియా మూవీగా అన్నిదక్షిణాది భాషలులతోపాటు హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది.

# టీజర్ బాగుంది సినిమా ఇంకా బాగుంటుంది: రానా

శ్రీసింహా కోడూరి, కావ్యా కళ్యాణ్‌రామ్ హీరోహీరోయిన్లుగా వారాహి చలనచిత్రం, క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఫణిదీప్ దర్శకత్వంలో రజనీ కొర్రపాటి, రాకేష్‌రెడ్డి గడ్డం, హిమాంక్‌రెడ్డి దువ్వూరి నిర్మిస్తున్నచిత్రం ఉస్తాద్.. ఈసినిమా టీజర్‌ను బుధవారం ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు. శ్రీ సింహా సహా ఈ టీమ్‌లో దాదాపు అందరితో నాకు అనుబంధంఉందన్నారు. రాకేష్ నాతో నెంబర్ వన్ యారి చేశాడని అన్నారు. హిమాంక్ నా టాలెంట్ ఏజెన్సీ నడిపాడని అన్నారు.. ఇక సింహా అయితే బాహుబలి



సమయంలో ఐదేళ్లపాటు,నాతో ట్రావెల్ చేశాడని అన్నారు. టీజర్ చాలా బాగుందని అందరూ మంచి సినిమా చేసుంటారని అనుకుంటున్నానని అన్నారు. నాకు బైక్ నడపటం రాదన్నారు.. అయితే ఎవరైతే బాగా వెహికల్ నడుపుతుంటారో వారిని బాగా ఇష్టపడుతుంటానని అన్నారు.. డైరెక్టర్ ఫణిదీప్‌ను రీసెంట్‌గానే కలిశానని అన్నారు.. పవన్‌కల్యాణ్ టైటిల్ లాంటిదే ఓ మోటార్ బైక్‌కు పెట్టాశాడంటే అతని గట్స్ వేరే స్థాయి అని అర్ధమవుతుందన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. హీరో శ్రీసింహా మాట్లాడుతూ, ఈ సినిమా కథ విన్నాను అపుడు అందులో హీరోకి బైక్ బాగా నడపటం రావాలి. నాకేమో అంతంతమాత్రమే వచు ... అందుకని ముందే చెబితే హీరోని ఎక్కడ మార్చేస్తారో అని చెప్పకుండా రేపు షూటింగ్ ఉందనంగా చెప్పానని అన్నారు. తనకు గుండెల్లోరాయి పడ్డట్లయ్యింది..ఈసినిమాలో హీరోకి బైక్‌ఎలాగైతే ఉస్తాద్ అయ్యిందో నాకు కూడ అలాగే అయ్యిందన్నారు. హిమాంక్ రెడ్డి దువ్వూరు,, డైరెక్టర్ ఫణిదేవ్, వెంకటేష్ మహా,యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# 'బిచ్చగాడు 2' నుంచి సాంగ్



బిచ్చగాడు మూవీతో బెస్ట్ హిట్ అందుకున్నారు విజయ్ అంతోని.. తెలుగులోనూ ఈచిత్రంచాలా పెద్ద విజయంసాధించింది.. ఈ చిత్రానికి సీక్వెల్‌గా స్వీయ దర్శకత్వంలో బిచ్చగాడు 2తో వస్తున్నారు విజయ్.. బిచ్చగాడు 2 నుంచి ఆ మధ్య విడుదల చేసిన ఫస్ట్ లిరికల్ సాంగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ మూవీ నుంచి సెకండ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. చెల్లి వినవే.. నా తల్లీ వినవే.. నీ అన్నను కానూ అమ్మను నేను.. చిట్టీ వినవే.. అంటూ సాగే ఈ గీతాన్ని భాష్యశ్రీ రాయగా అనురాగ్ కులకర్ణి ఆలపించారు... విజయ్ అంతోనీ సంగీతం అందించారు.. అనాధలైన హీరో, అతని సోదరి చిన్నతనంలో అను భవించిన కష్టాలు,సమస్యల నేపథ్యంలోసాగే గీతంలా కన్పిస్తోంది.. ఇప్పటికే ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈ సమ్మర్‌కుమంచి రిజల్ట్ అందుకుంటుందనిఅంటున్నారు...

# ఎన్టీరామా శతకావిష్కరణ

ఎన్టీఆర్ మీద అమిత అభిమానంతో ఎన్టీరామా.. అనే మకుటంతో శతకం రాసి అక్కిరాజుగారు తన అభిమానాన్నిచాటుకున్నారని తెలంగాణ ఎమ్మెల్సీ, తొలి శాసన సభాపతి మధుసూదనాచారి అన్నారు. ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ప్రముఖ రంగస్థల నటుడు, పద్యకవి అక్కిరాజు సుందర రామకృష్ణ రచించిన ఎన్టీరామా శతక ఆవిష్కరణను వనస్థలిపురం హిల్‌కాలనీలో నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథి మధుసూదనాచారి



మాట్లాడారు.. రంగస్థలనటుడుగా ఎంతో ఘనంగా రాణించిన సుందర రామకృష్ణ పద్యకవిగా తన ప్రతిభను కనబర్చారన్నారు. సులభమైన శైలిలో ఈ శతకం అందరికీ అర్థం అవుతుందన్నారు. కవి సుందర రామకృష్ణ ప్రతిస్పందిస్తూ.. చిన్నతనం నుంచే ఎన్టీఆర్ అభిమానిగా ఆయన్ని సినిమాల్లో చూస్తూ పెరిగానని అన్నారు.. శ్రీ కృష్ణరాయబారం నాటకం ఢిల్లీలో ఆయన పివి ముందు ప్రదర్శించి వారి ప్రశంసలనుఅందుకోవటం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం అన్నారు. అలాగే జమునతో కలిసి 1983 నుంచి 93 వరకు రంగస్థలంపై కలిసి నటించారని వివరించారు. శతకం లోని పద్యాలన్నీ ఆలపించి వీనుల విందు చేశారు.. ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గాయని ప్రసన్న విశ్వకర్మ సంఘ నాయకులు మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ మూవీపై తాజ్ అప్‌డేట్

టాలీవుడ్ లెజండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్‌గా దర్శకుడు మెహర్‌రమేష్ తెరకెక్కిస్తున్న మాస్ చిత్రం భోళాశంకర్.. అందరికీ తెలిసిందే. మరి వాల్తేరు వీరయ్య లాంటి సాలిడ్ హిట్ తర్వాత రీమేక్ అయినప్పటికీ కూడ ఈసినిమాపైమంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమా రిలీజ్ అయితే ఆల్‌రెడీ వాయిదా పడిన సంగతి తెలిసిందే.. అందులో భాగంగా కాస్త గ్యాప్ తీసుకుని మేకర్స్ షూటింగ్‌ను అయితే ఇపుడు



స్టార్ట్‌చేస్తున్నారు. మరి లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం ఈసినిమాకు ఇంకా నెలరోజులు షూటింగ్ బ్యాలెన్స్ ఉన్నట్టుగా తెలుస్తోంది.. దీంతో షూటింగ్ అంతా కంప్లీట్ చేసుకుని ఈసినిమా ఆగ్టు రిలీజ్‌కు సిద్ధంకానుంది.. ఇక ఈసినిమాలో కీర్తి సురేష్ చిరుసోదరి పాత్రలోనటిస్తోంది.. మహతి సాగర్ సంగీతం అందిస్తున్నారు. ఏకెఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ బడ్జెట్‌తోఈసినిమాను నిర్మిస్తోంది.




# ఇప్పటి అమ్మాయిలకు అప్పటి శకుంతల కనెక్ట్ అవుతుంది:



ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ దర్శకత్వంలోరూపొందుతున్న పౌరాణిక ప్రేమకథా చిత్రం 'శాకుంతలం' . ఈ ఎపిక్ లవ్‌స్టోరీలో సమంత , దేవ్‌మోహన్ జంటగా నటించారు. ఈ విజువల్ వండర్ ప్రపంచ వ్యాప్తగా ఏప్రిల్ 14న రిలీజ్‌కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు గుణశేఖర్ మీడియాతో మాట్లాడారు.. ఆయ న మాటల్లోనే... మనల్ని ఎగ్జయిట్ చేసే కథలను మనంజనాలకు ఇంకా ఎగ్జయిటింగ్‌గా చెప్పొచ్చు అనే ఆలచనతో ముందు హిరణ్య కశ్యప స్క్రిప్టు మీద 5 ఏళ్లు వర్క్‌చేశాను. అందులో రెండేళ్లు స్క్రిప్టు మీద, 3 ఏళ్లు ప్రీప్రొడక్షన్ మీద వర్క్‌చేశాను.. అంతా పని పూర్తయ్యింది.. ఇక సినిమాను తెరకెక్కించటం మాత్రమే మిగిలిందను కున్న తరుణంలో కోవిడ్ వచ్చిది. అదే సమయంలోమాతో ఉన్న ఓ హాలీవుడ్ సంస్థ మరో వర్క్‌పై ఫోకస్‌పెట్టింది..దీంతో ఆ ప్రాజెక్టును హోల్డ్‌లోపెట్టాం.. లాక్‌డౌన్ సమయంలో కాంపాక్ట్‌గా ఓ లవ్‌స్టోరీ చేద్దామనిపించింది.. లవ్‌స్టోరీ అన్నపుడు కొన్నిపురాణాలు, ఇతిహాసాలు, రిఫర్ చేశాను.. ఆ క్రమంలో అభిజ్ఞాన శాకుంతలం నన్నెంతోఎట్రాక్ట్ చేసింది.. దీన్ని సోషలైజ్ చేయటమెందుకు? అలాగే తీస్తే బెటర్ అని మొదలుపెట్టాను. సమంత మంచి నటికాబట్టి శకుంతల పాత్రలో రొమాంటిక్ యాంగిల్‌ను నేను సెకండ్రీ చేశాను. పెర్ఫార్మర్‌గా క్యారెక్టర్‌ను డిజైన్ చేశాను.. తన ఆత్మాభిమానం కోసం అప్పట్లో నిలబడిందనేది కథాంశం... ఇపుడు మహిళలు, అన్ని రంగాల్లో ఫైట్‌చేస్తూ తమ గుర్తింపు సంపాదించుకుం టున్నారు.. అందుకనే నేటితరం అమ్మాయిలకు అప్పటి శకుంతల కనెక్ట్ అవుతుంది. కాగా శకుంతలకు జంతువులే స్నేహితులు కాబట్టి జంతువులను క్యారెక్టర్స్‌గా చిత్రీకరించాలి.. కాబట్టి నేను సీజీ మీద ఆధారపడాల్సి వచ్చింది. ఇపుడు ఆడియెన్స్ చాలా అడ్వాన్స్‌గా ఉన్నారు. కాబట్టి వాటిని స్క్రీన్‌పై చూపించాలంటే మంచి బడ్జెట్ కావలి.. లేదా తీయటం మానేయాలి.. సీజీ వర్క్‌కోసం 14స్టుడియోస్‌తో కలిసి పనిచేశాం.. త్రీడీని రెగ్యులర్ స్క్రీన్స్‌లోచూడలేమనే సంగతి తెలిసిందే.. దాన్ని బయటి థియేటర్‌లోనే చూడాలి.. అందువల్ల రీసెంట్‌గా ప్రసాద్ ఐమ్యాక్స్‌లో నేను ఆడియెన్స్‌తోకలిసి ఈసినిమా చూశాను. చిన్నచిన్న టెక్నికల్ ఎర్రర్స్‌ను ఐడెంటిఫై చేశాను.. ఇపుడు దాన్నికరెక్ట్ చేస్తున్నాను.. ప్రీమియర్స్‌కు అంతా బయటివాళ్లు వచ్చారు. వారి నుంచి కంటెంట్ మీద సూపర్ రెసా ్పన్స్ వచ్చింది.. శకుంతల పాత్రలోరెండు షేడ్స్ ఉంటాయి. ఒకటి శృంగార శకుంతల, రెండోది ఆత్మాభిమానం గల శకుంతల... మణిశర్మగారు ఎప్పటి నుంచో పీరియాడిక్ సినిమాచేయాలనుకుంటున్నారు. అపుడునేను శాకుంతలం కోసం అప్రోచ్ అయ్యాను. ఆయన తనదైన శైలిలో అద్భుతమైన సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు.

# గోపీచంద్ 'రామబాణం' సెకండ్ సింగిల్

మ్యాచోస్టార్ హీరో గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కలిసి రెండు బ్లాక్‌బస్టర్లను అందించారు. ఇపుడు వారి మూడో చిత్రం రామబాణం. హ్యాట్రిక్ పూర్తిచేయనున్నారు. పీపుల్ మీడియాఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. యాక్షన్ అంశాలతో కూడిన ఫ్యామిలీ



ఎంటర్‌టైనర్‌గా రూపొందుతుంది.. ఫస్ట్‌సింగిల్ ఐఫోన్ సాంగ్‌కు మంచిస ్పందన వచ్చింది..తాజాగా ఈచిత్రం సెకండ్ సింగిల్ దరువెయ్యరా..పాటను ఏప్రిల్ 14న కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జరిగే గ్రాండ్ ఈవెంట్‌లో లాంచ్ చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. గోపీచంద్, డింపుల్ హయతి పండగ వాతావరణంలోసంప్రదాయ దుస్తుల్లో గ్రేస్‌ఫుల్‌గా డ్యాన్స్‌చేస్తున్న అనౌన్‌మెంట్ పోస్టర్ ఆకట్టుకుంది.. భూపతిరాజా ఈచిత్రానికి కథను అందించారు.. మిక్కీ జేమేయర్ సంగీతం అందిస్తున్నారు.. జగపతి బాబు, ఖుష్బూ ముఖ్యతారాగణంగా నటిస్తున్నారు. సమ్మర్‌కానుకగా ఈచిత్రం మే5న విడుదలకు సిద్ధమవుతోంది.

# వెన్నెల పాత్రకి కీర్తిసురేష్ డబ్బింగ్ వీడియో వైరల్

నాచురల్‌స్టార్ నానిహీరోగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దసరా.. ఈ చిత్రంలో కీర్తి సురేష్ నాని సరసన హీరోయిన్‌గా నటించింది. వెన్నెల పాత్రతో కీర్తి సురేష్ ఎంతోమంది హృదయాలను గెలుచుకుంది.. ఈ మేరకు కీర్తి సురేష్ తన పాత్ర వెన్నెలకి డబ్బింగ్




చెబుతున్నవీడియోను మేకర్స్ తాజాగా విడుదల చేశారు.. ఈ పాత్రకి వెన్నెల వేరే స్థాయిలోడబ్బింగ్ చెబుతోంది.. .ఈవీడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారుతోంది.. సముద్రఖని, సాయికుమార్, పూర్ణ, దీక్షిత్‌శెట్టి తదితరులు కీలక పాత్రల్లో నటించారు.. ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. ఈచిత్రం బాక్సాఫీసువద్ద మంచి వసూళ్లను రాబడుతోంది.

# ఓటిటి లోకి రాబోతున్న 'ఓ కల'

దీపక్ కొలిపాక దర్శకత్వంలో లక్ష్మీ నవ్యమోటూరు, రంజిత్ కుమార్ కొడాలి నిర్మిస్తున్నచిత్రం ఓ కల.. ఈచిత్రం ట్రైలర్‌ను తాజాగా ప్రముఖ నిర్మాత దిల్‌రాజు విడుదల చేశారు. ఏప్రిల్ 13 నుంచి ఈచిత్రం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానుంది.. ఎటిర్నిటి ఎంటర్‌టైన్‌మెంట్, అహం అస్మి ఫిల్మ్స్ బ్యానర్‌పై గౌరీశ్ యేలేటి, రోషిణి, ప్రాచీ ఠక్కర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.



ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు దీపక్ కొలిపాక మాట్లాడుతూ, ఓకల చిత్రం అనేది ఓ సోషియో లవ్ డ్రామా అన్నారు. ఈచిత్రంలోని సన్నివేశాలు చాలా మంది నిజ జీవితాలకు దగ్గరగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరికీ ఈచిత్రం గుర్తుండిపోతుందన్నారు. ఇది తొలి చిత్రమన్నారు. గతంలో నేను కొన్ని షార్ట్‌ఫిల్మ్స్‌కి దర్శకత్వం వహించినట్టు తెలిపారు. అలాగే దర్శకత్వంలో తాను ప్రత్యేక శిక్షణ పొందానని తెలిపారు. ప్రొడ్యూసర్ మహేష్ మాట్లాడుతూ, ఓ కల చిత్రం ఏప్రిల్ 13న విడుదల అవుతుందన్నారు. ఈచిత్రాన్నిఆదరించటానికి వచ్చిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు. ఇది తన తొలి చిత్రమని, రెండో చిత్రం కూడ షూటింగ్‌పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, హీరోగౌరీశంకర్, హీరోయిన్ రోషిని తదితరులుమాట్లాడారు.

# 'మేమ్ ఫేమస్' ఫస్ట్‌సింగిల్ ముచ్చట్లు



రైటర్ పద్మభూషణ్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్, ఛాయ్ బిస్కెట్ ఫిల్ ్మ్స కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు మేమ్‌ఫేమస్..సుమంత్ ప్రభాస్ ప్రధాన పాత్ర పోషించటంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. మణి ఏగుర్ల, మౌర్యచౌదరి, సార్య, సిరిరాసి ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు. అనురాగ్‌రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సినిమా ఫస్ట్‌లుక్, టీజర్‌కు మంచిస్పందన వచ్చింది.. ఇపుడు మేమ్ ఫేమస్ మ్యూజికల్ జర్నీ ప్రారంభం కానుంది.త్వరలోనే ఈసినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయనున్నారు.. రైటర్ పద్మ భూషణ్‌కు అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ అందించిన కళ్యాణ్ నాయక్ మూ ్యజికల్ ఎంటర్‌టైనర్ మేమ్ ఫేమస్ కోసం 9 పాటలను కంపోజ్ చేశారు. ఆస్కార్ వేదికపై తెలుగు పతాకాన్ని ఎగురవేసిన కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ ఒక్కో పాటను పాడారు. ప్రముఖ గాయని మంగ్లీ మరో పాటను ఆలపించారు. మిగిలిన పాటలను ప్రముఖ సింగర్స్ ఆలపించారు.. ఈచిత్రం ఫస్ట్ సింగిల్ ' అయ్యయ్యో ..పాటను ఏప్రిల్ 14న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.

# దేశంలోనే మొదటి మహిళా బౌన్సర్‌గా..



బురఖా లేనిదే అడుగు బయట పెట్టకూడదు. మగవాళ్లను కన్నెత్తి చూడ్డానికీ వీల్లేదు. చదువైనా కాస్త మంచి సంబంధం వస్తుందనే ఇలాంటి సంప్రదాయ ముస్లిం కుటుంబం నుంచి వచ్చింది మెహరున్నీసా. వీటన్నింటినీ దాటి దేశంలోనే మొదటి మహిళా బౌన్సర్‌గా ఎదగడమే కాదు. తన బాటలోనే మరి కొందరు అమ్మాయిలను నడిపిస్తోంది. ఇందుకు తను చేసిన పోరాటాలెన్నో !

అమ్మాయి బాగా చదువుకొని మాట వినకపోతే ? తనకు నచ్చినవాడినే చేసుకుంటానని ఇంట్లోంచి వెళ్లిపోతే.. పరువు పోదూ' ఇలాగే ఉండేవి మెహరున్నీసా షౌకత్ అలీ నాన్న ఆలోచనలు. అందుకే సాయంత్రం కాగానే ఇంట్లో కరెంట్ తీసేసేవాడు. నలుగురు అమ్మాయిల్లో మూడోది తను. అక్కలిద్దరికీ 12 ఏళ్లకే పెళ్లిళ్లు చేశారు. చదువుకోవాలనుందని ఎంత బతిమాలినా వాళ్ల నాన్న వినలేదు. పెళ్లయ్యాక వాళ్లెంత చిత్రహింసలు అనుభవిస్తున్నారో చూసీ నోరు మెదపలేని స్థితి వాళ్లమ్మది. కనీస అక్షరజ్ఞానం ఉంటే భవిస్యత్తులో అక్కరకొస్తుందని ఆరో తరగతి వరకూ చదివించేలా ఇంట్లో ఒప్పించడం వరకూ చేయగలిగింది. మెహరున్నీసాకేమో చిన్నతనం నుంచీ ఆర్మీ లేదా పోలీసు శాఖలో చేరాలనే కోరిక. తన ఈడు అమ్మాయిలందరూ ఎండ కన్నెరగకుండా పెరుగుతోంటే తను మాత్రం ఆ ఎండలో నిలబడి ఆర్మీ వాహనాలను చూస్తూ ఉండేది. ఇంట్లో చెప్పకుండానే ఎన్‌సిసిలో చేరింది. కరాటే, మార్షల్ ఆర్ట్స్‌నీ నేర్చుకొంది. వీళ్లది ఉత్తరాఖండ్ సరిహద్దులోని సహరాన్‌పూర్. మెహరున్నీసా ఆరోతరగతిలోకి వచ్చింది. తనకీ పెళ్లి చేద్దామనుకుంటున్నప్పుడు వాళ్ల నాన్న వ్యాపారం దెబ్బతింది. అప్పులు తీర్చడానికి ఉన్న ఇంటినీ అమ్మేయాల్సి వచ్చింది. ఇక అక్కడ ఉండలేక వీళ్ల కుటుంబం పొట్ట చేతపట్టుకొని ఢిల్లీ చేరుకుంది. చిన్న చిన్న పనులు చేస్తూ అమ్మానాన్నకి సాయంగా ఉంటూనే పది వరకూ చదివింది. మెహరున్నీసా. 2004లో ఒక కేఫ్‌లో బౌన్సర్ అవసరముందంటే వెళ్లింది. ఎన్‌సిసి అనుభవం, మార్షల్ ఆర్ట్స్‌లో ప్రవేశం ఉండటంతో చేర్చుకున్నారు. 'పనంతా ఒకటే! కానీ పిలవడానికొచ్చేసరికి గార్డ్ అనేవారు. నాకు కోపమొచ్చేది. బౌన్సర్ హోదా దక్కించుకోవడానికి చాలా పోరాడా. వాదించో, అరిచో లాభం లేదని చేతల్లో చూపించా. ఓసారి ఓ సినిమా స్టార్ ప్రోగ్రామ్ జరుగుతోంది. ఇలాంటి చోట్ల గొడవలు, మగ బౌన్సర్లతో అమ్మాయిలు ఇబ్బంది పడటం సాధారణమే. నేను గొడవలు జరగకుండా చూడటమే కాదు. అమ్మాయిలకూ ఇబ్బంది కలగకుండా చూసుకున్నా. అలా క్రమంగా నాపై నమ్మకం వచ్చి బౌన్సర్‌గా మార్చారు. అలా 2014లో దేశంలోనే మొదటి బౌన్సర్‌నయ్యానంటోంది. ఇన్నేళ్లలో స్టార్ల కాన్సర్ట్‌లంటే మెహరున్నీసా ఉండాల్సిందే అన్నంతగా పేరు తెచ్చుకుంది. వేళకాని వేళల్లో ను చేసే పని, బురఖా లేకుండా బయటకు వెళ్లడం చూసి చుట్టుపక్కల వాళ్లు మానేయమనేవాళ్లు. అవమానించేవారు కూడా. వాళ్ల నాన్న వేరే పని చూసుకోమన్నా అవేమీ తను పట్టించుకోలేదు. గత ఏడాది నవంబరులో మర్దానీ బౌన్సర్ అండ్ డాల్ఫిన్ సెక్యూరిటీ సర్వీస్' ప్రారంభించి 2500 మందికి ఉపాధినీ కల్పిస్తోంది. అమ్మాయిలకు ప్రత్యేక శిక్షణిస్తున్న తను భర్త వదిలేసిన తన చెల్లెల్ని ఆదరించింది. ఆమె ముగ్గురు పిల్లల్ని ఉన్నత చదువులు చదివిస్తోంది. అమ్మాయిలు ఏదైనా చేయగలరు. ప్రోత్సాహమిచ్చారా.. సరే! లేదంటే పోరాడైనా సాధించాలంటోంది 35 ఏళ్ల మెహరున్నీసా.





# ఒత్తిడిని తగ్గించే సబ్జా

నల్లగా.. నువ్వుల్లా ఉండే సబ్జా గింజలు చేసే లాభాలు చాలా ఎక్కువే. బరువును తగ్గించడం నుంచి ఒత్తిడిని మాయం చేయడం వరకు వీటి వల్ల కలిగే ప్రయోజనాలు బోలెడు..

- సబ్జా విత్తనాల్లో విటమిన్ ఎ,ఇ మెండుగా ఉంటాయి. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు కూడా. ఈ విత్తనాలు యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి.
- జీవక్రియలను మెరుగుపరుస్తాయి.
- బరువునే కాదు రక్తపోటునూ నియంత్రిస్తాయి.
- వీటిలోని పీచు మలబద్ధకం సమస్యను నివారించడంతోపాటు కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది.
- జలుబు, దగ్గులను తగ్గించడంలో ముందుంటాయి.
- ఒత్తిడి, ఆందోళనలను నియంత్రించి గుండె జబ్బులు రాకుండా చూస్తాయి.
- రక్తాన్ని శుద్ధి చేస్తాయివి.
- ఈ విత్తనాలను నిమ్మ రసం, పండ్ల రసాలు, ఫ్రైట్ సలాడ్లు, మజ్జిగ, మిల్క్ షేక్స్‌లో కలిపి తీసుకుంటారు. వీటిని తాగడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది.
- రాత్రంత నానబెట్టి ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో కలిపి తీసుకుంటే తక్షణ శక్తి లభిస్తుంది. రోజంతా చురుగ్గా ఉంటారు. శారీరక శ్రమ చేసేవారు, క్రీడాకారులు వీటిని తమ ఆహారంలో చేర్చుకుంటే చాలా మంచిది.
- ఈ గింజల్లో యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇన్ని లాభాలున్న వీటిని తీసుకోవడం వెంటనే మొదలు పెట్టాండి మరి. ఈ గింజలను నీళ్లలో నానబెట్టిన తర్వాతే తీసుకోవాలి. తలనొప్పిగా అనిపించినప్పుడు ఈ నీళ్లను తాగితే ఉపశమనంగా ఉంటుంది. ❑

# వారిని నేర్చుకోనివ్వండి..



ఎదిగే పిల్లలు.. భవిష్యత్తులో తమని తాము మలుచుకోవడానికి పునాది చిన్నప్పుడే పడుతుందంటారు మానసిక నిపుణులు. అందుకే, ఇంటిపనులు, వ్యక్తిగత అవసరాలను స్వయంగా పూర్తి చేసుకోవడం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు.

వయసుకి చిన్నవారే అయినా.. ఏ విషయాన్నైనా పెద్దలకంటే సులువగా నేర్చుకోగలుగుతారు. అందుకే ఇంటిపనిలో వారినీ భాగస్వాముల్ని చేయండి. దీనివల్ల రోజువారీ పనులు తమంతటతాముగా చేసుకోగలుగుతారు. ఆలోచనా శక్తి మెరుగుపడుతుంది.

- తమ పిల్లలకు అపజయం అనేదే తెలియకుండా పెంచాలని కొంతమంది తల్లిదండ్రులు తాపత్రయపడు తుంటారు. ఇలా పెంచడం వల్ల భవిష్యత్తులో దాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తే జీర్ణించుకోలేక చిన్నారులు కుంగుబాటుకు గురయ్యే ప్రమాదముంది. అందుకే కొన్ని పనుల విషయంలో వారికి నిర్ణయాధికారం కూడా ఇవ్వాలి. జరిగే పొరపాట్లకు బాధ్యత తీసుకోవడమూ నేర్పాలి.
- పనిలో పొరబాట్లు సహజం. చిన్న తప్పు జరగ్గానే.. నీకేం రాదనేయొద్దు. ఎందుకు ఆ పనిచేయలేపోయారో గమనించుకోమనండి. మరో విధంగానైనా దాన్ని పూర్తి చేయగలరేమో ఆలోచించమని ప్రోత్సహించండి. అప్పుడు కొత్త కొత్త టెక్నిక్‌లు కూడా కనిపెట్టగలరు. సొంతంగా పనులు పూర్తి చేయగలిగినప్పుడు వారిలో ఆత్మవిశ్వాసమూ పెరుగుతుంది. ❑





# అందమైన పూల గడ్డి బ్యాగులు

వాతావరణ మార్పుల పుణ్యమా అని ప్రపంచం అంతా వ్యర్థాలను తగ్గించడం, పునర్వినియోగించడంపై దృష్టి పెట్టింది. ఈ విషయంలో మేమూ ఏ మాత్రం తగ్గేదిలే అంటోంది ఈ తరం. పర్యావరణహిత ఉత్పత్తుల వాడకంలో పోటీపడుతోన్న వీరికోసమే ఈ ఎంబ్రాయిడరీ స్ట్రా బ్యాగ్ ట్రెండ్ వచ్చేసింది. కౌనా, సబాయి గడ్డి రకాలతో చేసే ఈ బ్యాగులపై రంగు రంగుల ఊలు దారాలతో వేసిన డిజైన్లు ఆదరహో అనిపిస్తున్నాయి. ఓ సారి వీటిపై ఓ లుక్కేయండి.









## చెలి చిట్కా

అరటి, బంగాళదుంప ముక్కల మీద ఉప్పునీళ్లు చల్లి పావుగంటయ్యాక వేపుడు చేస్తే.. ముక్కలు బాగా వేగుతాయి. ❑



## టొమాటో, అటుకుల వడియాలు



కావలసినవి : నువ్వులు - 50 గ్రాములు, టొమాటోలు-పావు కేజి, అటుకులు- ఒక కప్పు, మిరప్పొడి-టీ స్పూన్ , ఉప్పు- టీ స్పూన్ , జీలకర్ర- టీస్పూన్, పచ్చిమిర్చి-3, ఉల్లి పాయలు-3, కరివేపాకు-నాలుగు రెమ్మలు.

**తయారీ :** నువ్వులను కడిగి వడపోసి ఆరబెట్టాలి. టొమాట్లోను శుభ్రంగా కడిగి మెత్తగా గ్రైండ్ చేసి వెడల్పుగా ఉన్న పాత్రలో వేయాలి. పచ్చిమిర్చి, జీలకర్ర, మిరప్పొడి, ఉప్పు కలిపి మెత్తగా రుద్ది టొమాటో ప్యూరీలో కలపాలి. ఇందులో కరివేపాకు, ఉల్లిపాయ ముక్కలు, అటుకులు కలిపి పది నిమిషాల సేపు నాననివ్వాలి. చివరగా నువ్వులు వేసికలిపి ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న గోళీలుగా చేసుకోవాలి. తడి వస్త్రం మీద లేదా పాలిథిన్ పేపర్ మీద ఒక్కో గోళీని వడల్లా వత్తి ఎండబెట్టాలి. రెండు రోజు ఎండిన తర్వాత మూడవ రోజు ఉదయం క్లాత్ నుంచి ఒలిచి రెండవ వైపు ఎండబెట్టాలి. ❑

# మనసు విప్పి మాట్లాడుకోండి !

**వ్యథ**



**ప్రశ్న:** నాకు చేతినిండా డబ్బు ఉంది. అయితే మనశాంతి వెదికినా దొరకడం లేదు. ఇల్లు, కారు, డ్రైవరు, పనిమనుషులు అన్ని సౌకర్యాలు ఉన్నాయి. అయితే సంతోషం, సుఖం, ఏ మాత్రం పొందలేక పోతున్నాను. మంచి ఆహారం తింటున్న ప్పటికి నీరసం, నిస్సత్తువ వదలడం లేదు. ఖరీదైన పరుపుపై పడుకున్నా నిద్ర పట్టడం లేదు. ఏదో తెలియని బాధ, ఆందోళన, వ్యాకులత మనసును పట్టి పీడిస్తున్నాయి. గుడికి వెళ్ళినా మనసుకు ప్రశాంతత చేకూరడం లేదు. సమాజంలో అందరి మధ్య ఉన్నప్పటికి ఒంటరి తనం వెంటాడు తున్నది. నా వయస్సు 62 సంవత్సరాలు నా భర్త ప్రభుత్వ అధికారిగా పనిచేస్తూ పదేళ్ళక్రితం చనిపోయారు. అయినా నేను ధైర్యంగా నిలబడి కుటుంబాన్ని సమర్థవంతంగా నిర్వహించాను. అప్పటికీ చదువులు పూర్తయిన కొడుకు, కూతురికి మంచి సంబంధాలు చూసి పెళ్ళి చేశాను. వారిద్దరూ మంచి ఉద్యోగం చేస్తూ లక్షల్లో జీతాలు తీసుకుంటు హాయిగా ఉన్నారు. అయితే ఉద్యోగాల వల్ల వేరు వేరు నగరాలలో ఉన్నారు. నేను నా భర్త కట్టించిన ఇంటిలోనే ఉంటూ ఆయన సంపాదించిన ఆస్తులను కాపాడుకుంటున్నాను. నెలకు రెండు లక్షలపైగా ఇంటి అద్దెలు వస్తాయి. 50 కోట్లకుపైగా స్థిరాస్తులు ఉన్నాయి. నా కొడుకుకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారికి నేనంటే ఇష్టమే. అయితే కోడలి తీరు, ప్రవర్తన నచ్చకపోవడం వల్ల వారి ఇంటికి వెళ్లినా రెండు మూడు రోజులకు మించి ఉండలేకపోతున్నాను. నా కోడలు నాతో అంటీ ముట్టనట్టు ప్రవర్తిస్తుంది. ఆస్తులన్నీ నా భర్త సంపాదించినవే కాబట్టి అవన్నీ ఎక్కువగా నాపేరు మీద ఉన్నందున ఆమె దృష్టి వాటి మీదనే ఉంటుంది. నేను ఇంకెన్నాళ్లో బ్రతకనని ముందుగానే ఆస్తులను కొడుకుపేరు మీద రాసి పెడితే మంచిదని అడుగుతుంటుంది. నేను నా కూతురికి ఆస్తి మొత్తం రాసిస్తానని ఆమెకు అనుమానం. ఒకవేళ నేను చనిపోతే కూతురు సగం వాటా కావాలంటుందని భయం. నేను ఇంకా పది, ఇరవై యేళ్ళు బ్రతుకుతానని, తన తదనంతరం అంతా కొడుకుకే ఉంటుందని చెప్పినా వినడం లేదు. నా కూతురి కుటుంబం వారు సంపన్నులు కాబట్టి మా ఆస్తులను ఆశించరంటే నమ్మడం లేదు. మా అమ్మాయికి విషయం చెపితే వేలునామా రాసి వారి ముఖాన కొట్టి, తన వద్దకు వచ్చేయమంటున్నది. అయితే బ్రతికి ఉండగానే ఆస్తులన్నీ నా కొడుకు పేర రాసివ్వడానికి, మనస్కరించడం లేదు. అలాగే కూతురి పంచన బ్రతకడం ఇష్టం లేదు. కొడుకు, కోడళ్లను నమ్మి ఆస్తులు రాసిచ్చి ఆఖరి రోజుల్లో అవస్థలు పడుతున్న చాలమంది నాకు తెలుసు చేతిలో ఉన్న సంపద, డబ్బు పోగొట్టుకున్న జీవితం చాలా వ్యర్థం అంటారు. కాబట్టి నేను కొడుకు, కూతురిపై ఆధారపడకుండా నా భర్త సంపాదించిన ఇంటిలో ఒంటరిగా ఉన్నాను. ఇంట్లో పని, వంట చేయడానికిపని మనుషులు ఉన్నారు. గుళ్ళు, గోపురాలు, బయటి పనులకు తీసుకెళడానికి డ్రైవరు ఉన్నారు. అయితే ఎందురో మనశాంతి సుఖం సంతోషాలు నాకు దూరమవుతున్నాయి. నిరాశ, నిస్పృహ, నీరసం, నిస్సత్తువ నన్ను వెంటాడుతున్నాయి.ఈ నేపథ్యంలో బ్రతికినన్నాళ్లు సంతోషంగా, సుఖంగా, ఉల్లాసంగా ఉండటానికి మార్గాలు చెప్పండి. **- ఒక సోదరి, విజయవాడ**

**జవాబు:** అమ్మా, మీ మానసిక స్థితి అర్థమయ్యింది. ఆధునిక సమాజంలో చాలామంది పరిస్థితి ఇలాగే వుంది. మనుషులు మానవసంబంధాలను విస్మరించి, డబ్బు, సంపాదన చుట్టూ తిరగడమే ఇందుకు ప్రధాన కారణం. పేదవారికంటే సంపన్నుల్లోనే ఈ సమస్య ఎక్కువగా డబ్బు, సంపాదనకే ప్రాధాన్యత ఇస్తున్నారు. మనసు, మమత, ప్రేమ అనుబంధం, త్యాగం, ఆత్మీయత, అనురాగం లాంటి మానవీయ అంశాలను మరిచిపోతు న్నారు. దీనివల్ల సంపద, సౌకర్యాలు ఎన్ని ఉన్నా ఎవరికి వారు ఒంటరి తనం అనుభవిస్తున్నారు. దీనికి కారణం మానవ సంబంధాలు దెబ్బ దినడమేనని సామాజిక వేత్తలు అంటూన్నారు. హార్వర్డు యూనివర్సిటీ చేసిన పరిశోధనలోను మానవ సంబంధాలు బాగున్న వారే ఎక్కువ సుఖ, సంతోషా లను అనుభవిస్తున్నారని వెల్లడయ్యింది. బంధాలు పెంచుకుని, భావాలు పంచుకునే వారిలో మానసిక ఒత్తిళ్లు చాల తక్కువగా ఉంటాయి. అంటే ప్రభావం చూపలేని తక్కువ స్థాయిలో ఉంటాయి. మీరు అందించిన వివరాలను విశ్లేషిస్తే మీరు కూడ మానవ సంబంధాలను పట్టించు కోకుండా అన్నీ ఉండి ఒంటరి తనాన్ని అనుభవిస్తున్నారని అనిపిస్తుంది. భర్త లేకపోవడం, కోడలితో పడకపోవడం వల్ల మీరు దాదాపు కుటుంబ సంబంధాలకు దూరంగా ఉన్నారని చెప్పవచ్చు. కాబట్టి ముందు కుటుంబ సంబంధాలు మెరుగుపరచుకోండి. కొడుకు కూతురితో మాట్లాడి సాను కూలంగా సమస్యను పరిష్కరించుకోండి. కూతురికి కొంత ఆస్తి రాసిచ్చి, మిగిలిన ఆస్తిపై హక్కు విడుదల రాయించవచ్చు. అప్పుడు మీరు చనిపోయిన తరువాత ఆస్తి మొత్తం కొడుకుకే చెందుతుంది. లేదా వీలు నామా రాసిపెట్టవచ్చు. ఏదీ కాకున్నా కూతురికి సగంవాటా పోయినా పాతిక కోట్ల ఆస్తి వస్తుందన్న సంతృప్తి కలిగేలా కోడలికి నచ్చచెప్ప వచ్చు. ఏమి చేయాలన్నా అందరు కలిసి మనసువిప్పి మాట్లాడితే సమస్య పరిష్కారం అవుతుంది. కాగా మీరు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అర్థం అవుతున్నందున వాటి నుంచి ఉపశమనం పొందడానికి ప్రయత్నించండి. స్నేహ సంబంధాలు పెంచుకోవడానికి ప్రయత్నించండి. రోజు చక్కని వ్యాయామానికి సమయం కేటాయించండి. అభిరుచులు పెంచుకోండి. ఇష్టమైన పనులు చేస్తూ స్వీయగౌరవాన్ని కాపాడుకోండి. పరిస్థితులను బట్టి మార్పుకు సిద్ధపడండి. మానవ సంబంధాలు మెరుగు పరచు కోండి. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

# కదిలింది పల్లకి

**ఆధ్యాత్మికం**



ఇది మేఘుడి చివరి ఆరతి' అన్నారు సాయి. ఆ విషయాన్ని చాలామంది గ్రహించలేక పోయారు. సాయి భక్తుడు నార్కే, కాకా సాహెబ్ దీక్షిత్‌కు మార్చి 2,1918 రాత్రి జరిగిన చావడి ఉత్సవం గురించి, ఆ నాటి కొన్ని సంఘటనలను గురించి వ్రాశాడు. ఆ దినం ఫాల్గుణ షష్టి, ఆనాడే 'పైఠాన్ బ్రాహ్మణుడు' అని సాయిబాబా పిలిచే ఏకనాథ్ మహారాజ్ పుణ్యదినం. ఏకనాథుల వారి మహాసమాధి ఉత్సవాలు మూడు దినాలపాటు ఎంతో వైభంగా జరుగుతాయి. ఆనాడు ఆజీబాయిని పురాణం చెప్పమని సాయి పంపారు. ఆమె తన మధురమైన కంఠస్వరంతో ఏకనాథుల వారి జీవితాన్ని గూర్చి గానం చేసింది. ఇక సాయం కాలమైంది. ఆనాడు సాయిబాబ చావడిలో పడుకునే దినం కనుక పల్లకి ఉత్సవం జరుగుతుంది. సాయి ఆ సాయంత్రం తన ఉగ్రరూపాన్ని చూపారు. అడ్డ వచ్చిన తాత్యాపై కోపగించుకున్నారు. అతనిని కొట్టటానికి రెండు రాళ్లు తీసాడు సాయి. తాత్యాకు కూడా కోపం వచ్చింది. చావడి ఉత్సవం జరగటం లేదు. సాయి చాలా సేపటికి శాంతించారు. ఈలోగా భజనతో ఆ ప్రదేశమంతా మారుమోగింది. అయినా సాయిబాబా 'నేను రాను' అంటు మొండికేసారు. కాసేపయినాక మహల్సాపతితో సాయి 'మనం తకియాకి వెళదాం' అన్నారు. తాత్యా భక్తులందరినీ పిలచాడు రారండని. ద్వారకామాయిలో గంట కొట్టారు అందరిని ఆహ్వానిస్తూ అప్పటికి రాత్రి 12 గంటలైంది. ఇక అందరూ వచ్చారు. యథాప్రకారం చావడి ఉత్సవంలో పల్లకీ చావడి చేరింది. ఏకనాథుని మహాసమాధి (రాత్రి) 12 గంటల తర్వాత పల్లకి గోదావరిన బయలుదేరు తుంది. తెల్లవారిని తరువాత తిరిగి ఏకనాథుని మందిరం చేరుతుంది. ఇప్పుడు కూడా పల్లకి12 గంటల తర్వాత చావడి చేరింది. ఉదయాన ద్వారకామాయి చేరింది. ఈ సామ్యాన్ని (పోలికను)కొందరు గుర్తించారు. సాయి తన పల్లకిని, అక్కడ ఏకనాథుని పల్లకి కదిలేవరకు లేవనీయ లేదని కొందరు గ్రహించారు. మరిసటి రోజు సాయి నిన్నెందుకు ఉత్సవం ఆలస్యం అయింది అన్నారు. అప్పుడు గ్రహించారు చాలమంది అసలు విషయాన్ని. అంతవరకే తెలుసు. అదే సాయినాథుడు ఫాల్గుణ బహుళ షష్టినాడు ఏకనాథునికి ఇచ్చే చివరి నివాళి అని ఎవరికి తెలియదు అప్పుడు.

**- యం.పి.సాయినాథ్**




# సూర్య ఔట్.. రహానె ఇన్!

## ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ జట్టుకు కసరత్తులు

**న్యూఢిల్లీ:** పేలవమైన ఫామ్‌తో ఫాన్స్‌ను, బిసిసిఐ అంచనాలను తల్లకిందులు చేస్తున్న సూర్యకుమార్‌యాదవ్‌కు ఈసారి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ టోర్నీలో అవకాశం ఛాన్స్ కొనితెచ్చుకున్నాడని తెలుస్తోంది. పేలవమైన బ్యాటింగ్‌తో తీవ్రమైన ఒత్తిడితో సతమతం అవుతున్నట్లు కనిపిస్తోంది. అంతేకాకుండా నాలుగుసార్లు గోల్డెన్ డక్‌గా వెనుదిరగడాన్ని బిసిసిఐ తీవ్రంగాపరిగణిస్తోంది. ఈనేపథ్యంలోనే వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌కు గాయంతో స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ దూరం కావడంతో ఆతనిస్థానంలో సూర్య తుదిజట్టులో ప్లేస్ దక్కించుకుంటాడని అందరూ అంచనావేసారు.

అయితే పేలవమైన ఫామ్‌తో ఆతడిని సెలక్టర్లు పక్కనపెట్టే అవకాశం లేకపోలేదు. ఇక వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానె చెన్నై సూపర్‌కింగ్స్ తరపున చెలరేగుతుండటంతో ఆతడిని మళ్లీ జట్టులోకి తీసుకుంటారని అంచనా. బ్యాకప్‌గా తెలుగు ఆటగాడు హనుమ విహారీపేరుపరిశీ లస్తున్నారు. ఛతేశ్వర్‌పుజారా తన వైస్‌కెప్టెన్సీని నిలబెట్టుకోగలడని వాదనలున్నాయి. జస్‌ప్రీత్‌బుమ్రా, రిషబ్‌పంత్‌లు జట్టుకు దూరం అయిన క్రమంలో పుజారా వైస్‌గా జట్టులో ఉంటాడని బిసిసిఐ అధికారులు చెపుతున్నారు. సూర్యను పక్కనపెడతారని ఇప్పుడే చెప్పలేమని, సెలక్టర్లదే తుదినిర్ణయమని చెపుతున్నారు. 15 మంది ఆటగాల్లతోకూడిన జట్టుతోపాటు ఇద్దరురిజర్వ్‌ప్లేయర్లను మాత్రమే డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఎంపికచేయాల్సి ఉంటుంది. జట్టులో పెద్దగా మార్పులుండే అవకాశం లేదు. మయాంక్, సర్ఫరాజ్, అజింకాయ రహానె అద్భుతంగా రాణించినా ఎవరిని ఆడించాల న్నది సెలక్టర్లనిర్ణయం అని బిసిసిఐ అధికారి చెప్పారు. ఐసిసి డెడ్‌లైన్‌ప్రకారంమే ఏడో తేదీలోపు జట్లనుప్రకటించాలి.

మార్పులుచేర్పులకు మే 22వరకూ అవకాశం ఉంది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆడిన జట్టునే బిసిసిఐ దాదాపు కొనసాగిస్తుంది. ఐపిఎల్ సీజన్‌ముగిసిన వెంటనే టీమిండియా ఇంగ్లండ్ వెళుతుంది. లండన్‌లోని ఓవల్‌వేదికగాజరిగే ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైన ల్‌లో ఆస్ట్రేలియాతోభారత్‌తలపడుతుంది. తుదిజట్టు అంచనాగా రోహిత్‌శర్మ, కెఎల్‌రా హుల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, శుభ్‌మన్‌గిల్, రవీంద్రజడేజా, శ్రీకర్‌భరత్, అక్షర్‌ప టేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌సిరాజ్, మహ్మద్‌షమీ, ఉమేష్‌యాదవ్, ఇషాన్‌కిషన్, జయదేవ్‌ఉనద్కట్, సూర్యకుమార్‌యాదవ్/హనుమ విహారిలు ఉంటారని అంచనా.

# పేసర్లకు తరచూ గాయాలేంటి?

## మాజీ చీఫ్‌కోచ్ రవిశాస్త్రి



**న్యూఢిల్లీ:** టీమిండియా పేసర్లపై మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసాడు. వరుసగా గాయాల పాలుకావడం సరైన పద్ధతి కాదన్నాడు. గత సెప్టెంబరునుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు దూరం అయిన జస్‌ప్రీత్‌బుమ్రా ఐపిఎల్ 16వ సీజన్లోనూ ఆడటంలేదు. చెన్నై జట్టు సూపర్ ఫాస్ట్‌బౌలర్ దీపక్‌చాహర్‌కూడా గాయంతో దూరం అయ్యాడు. భారత పేస్‌దళం తరచూ గాయాలు పాలుకావడం భవిష్యత్తులో తీవ్ర ప్రభావం చూపుతుందని రవిశాస్త్రి అన్నాడు. బిసిసిఐ, ఐపిఎల్‌ఫ్రాంచైజీలు తప్పనిసరిగా దృష్టిసారించా లనిసూచించారు. లేకపోతే ఇరువురికీ నష్టమని అన్నాడు. గడచిన మూడునాలుగేళ్లుగా కొంతమంద ఇజాతీయ క్రికెట్ అకాడమీలో శాశ్వత నివాసితులుగా ఉన్నారని, వారికి త్వరలోనే రెసిడెంట్‌పర్మిట్‌కూడా వస్తుందేమోనని ఛలోక్తులు విసిరాడు. ఇది భారత క్రికెట్‌కు మంచిది కాదని, వరుసగా గాయపడుతుంటే ఎక్కువ క్రికెట్ ఆడటం కష్టం అన్నాడు. కనీసం నాలుగు మ్యాచ్లఉ కూడా ఆడలేకపోతే ఎన్సీఎకు వెళ్లి లాభం ఏమిటన్నాడు. ఐపిఎల్‌లోనూ గాయాల బెడద ఎక్కువైందని దీనివల్ల అందరికీ నష్టంచేకూరుతుందని, ప్రతిమూడు మ్యా చ్‌లకు ఎన్‌సిఎకువెళ్లి వస్తుంటే ఇంకేం ఆడతారని ప్రశ్నించాడు. బౌలర్లు ఫిట్‌గా ఉన్నట్లు భావిస్తేనే ఆడాలని, లేనిపక్షంలో జట్టుకు, బిసిసిఐ, ఫ్రాంచైజీలకు తీవ్ర నిరాశను కలిగిస్తుందని రవిశాస్త్రి అన్నాడు.




# మీరు కర్మను నమ్మితే మేం శర్మను నమ్మాం!

## ఆర్సీబీపై ముంబయి ఫ్రాంచైజీ ట్వీట్ వైరల్

**ముంబయి:** ఢిల్లీకేపిటల్స్‌పై ముంబయి ఇండియన్స్ విజయం సాధించి ఐపిఎల్ 16వ సీజన్లఓ తొలి విజయం నమోదుచేసింది. మ్యాచ్ గెలిచాక స్వయంగా ముంబయి ఫ్రాంచైజీ తన ట్విట్టర్‌లోఆర్సీబీని ట్రోల్‌చేస్తూ ఒక పోస్టు పెట్టింది. మీరు కర్మను నమ్ముకున్నారు. మేం మాత్రం శర్మని నమ్మాం అని ట్వీట్‌చేసింది. ముంబయి ఇండియన్స్ ఇంత ఆవేశంగా పోస్టుచేయడానికి వెనుక ఒక కారణం కూడా లేకపోలేదు. సీజన్‌లో తొలిమ్యాచ్ ఆర్సీబీతో ఆడింది. ఆమ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 8 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. కోహ్లీ డుప్లెసిస్‌లు చెలరేగడంతో ఆర్సీబి 172 పరుగుల లక్ష్యాన్ని 17 ఓవర్లలోనే అందుకుంది. ఈమ్యాచ్ఆర్సీబీ హోంగ్రౌండ్ బెంగళూరులోజరిగింది. మ్యాచ్‌లో అభిమానులు హద్దుమీరి ప్రవర్తించారు. ముంబయి ఇండియన్స్ ఇన్నింగ్ సమయంలో రోహిత్ బ్యాటింగ్‌చేస్తుంటే రోహిత్ వడాపావ్ అంటూ హేళనచేసారు. పలుమార్లు ముంబయి ఆటగాల్లను కించపరిచేలా నినాదాలుచేసారు. ఇవన్నీ ముంబయి ఫ్రాంచైజీకి నచ్చలేదు. తాజాగా ముంబయి గెలవడంతో ఫ్రాంచైజీ ఆర్సీబీకి వార్నింగ్ ఇస్తూ ఈపోస్టుపెట్టింది. ముంబయి ఇండియన్స్‌పై గెలిచిన ఆర్సీబీ తర్వాత వరసగా రెండుమ్యాచ్లల్ల ఓడింది. ఇకలక్నోతో జరిగిన మ్యాచ్‌లో అయితేఆర్సీబీ ఓడిన తీరు అందరికి తెలిసిందే. చివరి ఓవర్‌వరకూ థ్రిల్లింగ్‌గా సాగి మ్యాచ్‌లో ఆర్సీబీ ఓటమి పాలయింది. మొదట నికొలస్‌పూరన్, మార్కస్ స్టొయినిస్‌లు ఆర్సీబీనుంచి మ్యా చ్‌నులాగేసుకునే విధంగా ఆడారు. చివరి ఓవర్‌లో ఆర్సీబీ పుంజుకుంది. కర్మఫలితం ఇలాగే రాసి ఉంటే ఓటమిని మాత్రం ఎవరూ తప్పించలేదు. ఆరోజు లక్నోచేతిలో ఆర్సీబీ ఓడిపోవాలని రాసి ఉన్నట్లుంది. ఇక హర్షల్‌పటేల్‌వేసిన చివరి ఓవర్‌లో రెండు వికెట్లు పడినప్పటికీ మన్కడింగ్‌చేసినప్పటికీఆర్సీబీకి కలిసి రాలేదు. అందుకే మ్యాచ్ ఓడిపోయింది. అందులోభాగంగానే ముంబయి ఇండియన్స్ ఈరోజు ఆర్సీబీని హెచ్చరిస్తూ తనశైలిలో ట్వీట్‌చేసింది. ఇపుడు ఈ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది.

# ఆరు ఇన్నింగ్స్‌లో నాలుగుసార్లు డకౌట్

## నిరాశపరుస్తున్న సూర్య ఫామ్



**ముంబయి:** టి20ల్లో అత్యధిక పరుగులుచేసిన ఆటగాడిగానిలిచిన సూర్యకుమార్ యాదవ్ ఐసిసి ర్యాంకింగ్స్‌లోకూడా టాప్‌లో ఉన్నాడు. కానీ 2023లో సీన్‌పూర్తిగా రివర్స్ అయింది. ఎవరూ ఊహించనిరీతిలో ఆరు ఇన్నింగ్స్‌లోసూర్య నాలుగుసార్లు గోల్డెన్‌డక్‌గా పెవిలియన్‌చేరాడు. ఆస్ట్రేలియాతోజరిగిన మూడు వన్డేల్లో వరుసగా గోల్డెన్‌డక్ అయిన సూర్య తనకు ఎంతో ఇష్టమైన టి20 ఫార్మాట్‌లో సత్తా చాటతాడని అందరూ భావించారు. కానీ ఐపిఎల్ తొలిమ్యాచ్‌లో ఆర్సీబీపై 15 పరుగులుచేసిన సూర్యచెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఒక్కపరుగు మాత్రమేచేసి ఔట్ అయ్యాడఉ. ఢిల్లీఓజరిగినమ్యాచ్‌లో ఎదుర్కొన్న తొలిబంతికే మిస్టర్ 360 ఔట్ అయ్యాడు. ఒకప్పుడు జట్టును ఒంటిచేత్తో గెలిపించిన సూర్య పేలవమైన రీతిలో ఔట్ అవుతుండటం ఫ్యాన్స్‌నునిరాశపరుస్తోంది. వరుసగా విఫలం అవుతున్న సూర్యకు మాజీక్రికెటర్లు అండగా ఉన్నారు. ఢిల్లీ, ముంబై మ్యాచ్ తర్వాత ఢిల్లీక్యాపిటల్స్‌కఓచ్ రిక్కీపాంటింగ్ సూర్యతో మాట్లాడాడు. భారత వరల్డ్‌కప్‌జట్టులో సూర్యకు స్థానం కల్పించాలని పాంటింగ్‌సూచించాడు. ఢిల్లీతోమ్యాచ్‌లోమూడు వికెట్లు తీసి ముంబయి విజయంలో కీలకపాత్రపోషించిన పియూష్‌చావ్లా సైతం సూర్యకు అండగా నిలిచాడు. సూర్య మళ్లీ టచ్‌లోకి రావడానికి పెద్ద సమయం పట్టదన్నాడు. సూర్య ఫామ్ మాకు ఎప్పటికీ ఆందోళన కరంకాదు. ఈ ఫార్మాట్‌లో మళ్లీ లయను అందుకోడానికి పది బంతులు చాలు. నాలుగు ఫోర్లు కొడితేచాలు ఫామ్‌లోకి వస్తాం. సూర్య ఫస్ట్‌బాల్‌కే ఔట్ అయ్యాడు. కొన్నిసార్లు జరుగుతుంది. సూర్యకు విశ్వాసం మెండు. ఆతడు ఫామ్‌లోకిరావడానికి పదిబంతులు చాలు అని చావ్లా అన్నాడు. టీమిండియా మాజీ కోచ్‌కూడా సూర్యకు అండగా నిలిచాడు. త్వరలోనే ఛాన్సులు అందుకుంటాడని, ఇది టి20 క్రికెట్ అయిన ఆకుదురుకోడానికి కొంతసమయం తీసుకో అని రవిశాస్త్రి సలహా ఇచ్చాడు.

# ఓటమిలోనూ డేవిడ్ వార్నర్ అరుదైన రికార్డు



**న్యూఢిల్లీ:** ముంబయి ఇండియన్స్‌తో ఢిల్లీస్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్ ఓటమి పాలయినప్పటికీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ అరుదైన రికార్డుసాధించాడు. ఐపిఎల్‌లో మొత్తం 600 ఫోర్లు బాదిన రికార్డుసాధించాడు. ముంబయి ఇండియన్స్‌పై మ్యాచ్‌లో 47 బంతుల్లో ఆరుఫోర్లతో 51 పరుగులుచేసాడు ఈ ఆరు ఫోర్లతో ఆతడు 600 బౌండరీల మార్కును దాటేసాడు. ఐపిఎల్‌మ్యాచ్‌ల్లో ఇప్పటివరకూ ఆతడు చేసిన బౌండరీలసంఖ్య 604కు చేరింది. అక్కడితో ఆగేది కాదని కూడా ఆతడు చెపుతున్నాడు. ముస్ముందు మరిన్న భౌండరీలు కురిపిస్తాడని ఫ్యాన్స్ జోస్యం చెపుతున్నారు. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరును ఢీకొట్టాల్సి ఉంది. ఢిల్లీకేపిటల్స్‌కు పరాజయాల బాట పట్టిన నేపథ్యంలో ఈమ్యాచ్ అటు ఆర్సీబీకి కూడా అత్యంతకీలకమైనదే. తొలిమ్యాచ్‌లో గెలిచిన తర్వాత ఆర్సీబీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌ను గెలిచి తీరాల్సిన పరిస్థితిలో ఉంది. ఢిల్లీకిప్రతిష్టాత్మకమైనదే. నాలుగు మ్యాచ్‌లు ఆడినా ఇంకా ఢిల్లీజట్టు బోణీకొట్టలేదు. దీనికితోడు కెప్టెన్సీ తీసుకున్నాక వార్నర్ మ్యాచ్ గెలవాల్సిన అవసరం కూడా ఎంతో ఉంది.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఏప్రిల్ 12:** బులియన్ మార్కెట్లో ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్న విషయం విదితమే. తాజాగా బంగారం, వెండి ధరలు పెరిగాయి. బుధవారం దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.300 పెరిగి హైదరాబాద్‌లో రూ.55,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.330 పెరిగి రూ.60,760గా ఉంది. వెండి కిలో రూ.80,400లుగా ఉంది. అదేవిధంగా కిలో వెండి ధర కూడా రూ.300 మేర పెరిగి రూ.76,600లుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,850గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.60,910గా ఉంది. కిలో వెండి రూ.76,600లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10గ్రాముల బంగారంధర రూ.55,700 లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.60,760లుగా ఉంది. వెండి కిలోకు రూ.76,600. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 56,300 లుగా



ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.61,420 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.80,400లుగా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.56,300, 24 క్యారెట్లు రూ.60,760లుగా ఉండగా, కిలో వెండి ధర రూ.76,600లుగా కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,750, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.60,810లుగా ఉంది. కిలో వెండి ధర రూ.80,400లుగా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700, 24 క్యారెట్లు 10 గ్రాములు రూ.60,760గా ఉండగా, కిలో వెండి ధర రూ.80,400లుగా ఉంది. విశాఖపట్నంలో22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700, 24 క్యారెట్లు 10 గ్రాములు రూ.60,760గా ఉండగా, కిలోవెండి ధర రూ. 80,400 లుగా ఉంది.

# ఎంఅండ్ఎం మాజీ చైర్మన్ కన్నుమూత

**ముంబై, ఏప్రిల్ 12:** మహీంద్రా అండ్ మహీంద్రా ఎమెరిటస్ చైర్మన్ కేషుబ్ మహీంద్రా (99)బుధవారం కన్నుమూశారు. ఇన్‌స్పేస్ చైర్మన్ పవన్ కె.గోయెంకా తన ట్విట్టర్ ద్వారా ఈ విషయాన్ని ధృవీకరించారు. పారిశ్రామిక ప్రపంచం నేడు అత్యంత ఉన్నతమైన వ్యక్తిని కోల్పోయింది. వ్యాపారం, ఆర్థిక శాస్త్రం, సామాజిక విషయాల్లో స్ఫూర్తి దాయకమైన వ్యక్తి అంటూ సంతాపాన్ని ప్రకటించారు. 1947లో మహీంద్రా గ్రూప్‌లో చేరిన కేషుబ్ 48 సంవత్సరాల పాటు కంపెనీకి చైర్మన్‌గా నాయకత్వం వహించారు. కేషుబ్ మహీంద్రా పరోపకారి. దేశంలో నైతిక సంస్థలను నిర్మించడంలో దోహపడ్డారు. అనేక



ప్రతిష్ఠాత్మక సంస్థలు, కమిటీల్లో భాగమై తన వంతు సేవలను అందించారు. కంపెనీ లా అండ్ ఎంఆర్‌టిపిపై సచార్ కమిషన్, పరిశ్రమల సెంట్రల్ అడ్వైజరీ కౌన్సిల్ వంటి కమిటీల్లో పనిచేయడానికి ఆయనను ప్రభుత్వం నియమించింది. 2004-2012 మధ్య కాలంలో న్యూఢిల్లీలోని వాణిజ్యం అండ్ పరిశ్రమల ప్రధాన మంత్రి మండలిలో సభ్యుడిగా ఉన్నారు. ఆయన సెయిల్, టాటా స్టీల్, టాటా కెమికల్స్, ఇండియన్ హోటల్స్, ఐఎఫ్‌సి, ఐసిఐసిఐతో సహా ప్రైవేట్ అండ్ పబ్లిక్ డొమైన్‌లో అనేక బోర్డులు, కౌన్సిల్‌లలో కూడా పనిచేశారు. పరిశ్రమకు చేసిన కృషిని గుర్తించిన ఫ్రెంచ్ ప్రభుత్వం 1987లో అవార్డుతో సత్కరించింది. ప్రస్తుత ఎంఅండ్ఎం చైర్మన్ ఆనంద్ మహీంద్రాకి మేనమామ కేషుబ్. తన తండ్రి స్థాపించిన మహీంద్రా గ్రూప్‌లో 1963 నుంచి 2012 వరకు చైర్మన్‌గా విశేష సేవలందించారు. ఆయన పదవీ విరమణ తర్వాత, వారసుడిగా మేనల్లుడు ఆనంద్ మహీంద్రాను గ్రూప్ చైర్మన్‌గా ఎంపికయ్యారు.

# ఇన్వెస్టర్లకు ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి గైడ్‌లైన్స్

**ముంబై, ఏప్రిల్ 12:** దేశంలోని యువ ఎంటర్ ప్రెన్యూర్స్, స్టార్టప్ వ్యవస్థాపకులతో ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి తన అనుభవాలను పంచుకుంటారు. దీనికి తోడు విద్యార్థులతో కూడా కలుస్తుంటారు. ఈ క్రమంలో వారికి కొన్ని చిట్కాలు, సూచనలు ఇస్తుంటారు. కంపెనీల వ్యవస్థాపకులకు ఇటీవల ఎఆర్ నారాయణ మూర్తి ఒక విలువైన సలహాను ఇచ్చారు. వ్యాపార ఆలోచనలో వైఫల్యాలను ప్రారంభంలోనే గుర్తించడం చాలా ముఖ్యమని అన్నారు. ఎల్లప్పుడూ ఒకే ఆలోచనకు అతుక్కుని ఉండకూడదని నొక్కి చెప్పారు. స్నాప్‌డీల్ సహ వ్యవస్థాపకుడు కునాల్ బహ్ల్ మాట్లాడుతూ, వ్యవస్థాపకులు తమ ఆలోచనలో 'నిర్మాణ బలహీనత' అని కనుగొంటే, ఆ ఆలోచనను వదులుకోవాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తించాలని అన్నారు. అయితే దానిని ఎప్పుడు వదులుకోవాలి లేదా ఎలాంటి పరిస్థితుల్లో పోరాడాలనేది ఎలా నిర్ణయించుకోవాలని కునాల్ ప్రశ్నించారు. దీనికి బదులిస్తూ నారాయణ మూర్తి 1976లో సాఫ్ట్రానిక్స్ అనే కంపెనీని స్థాపించిన సమయాన్ని గుర్తుచేసుకున్నారు.




సాఫ్ట్రానిక్స్‌లో తన వైఫల్యానికి కారణాలను, తొమ్మిది నెలల్లో దానిని ఎందుకు మూసేసిన కాలానికి వెళ్లారు. ఆ సమయంలో దేశంలో ఐటి సర్వీసెస్ మార్కెట్ లేదని తాను గుర్తించానని గ్రహించినట్లు మూర్తి తెలిపారు. చాలా తక్కువ మంది వద్ద, కొన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద కంప్యూటర్లు ఉండడం అదుకు కారణమని వెల్లడించారు.

# వాణిజ్యం

# గీతా గోపీనాథ్‌తో నిర్మలా సీతారామన్ భేటీ

**వాషింగ్టన్, ఏప్రిల్ 12:** అమెరికా పర్యటనలో ఉన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఐఎంఎఫ్ ప్రపంచబ్యాంకు వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పెరుగుతున్న వడ్డీరేట్లు, పెరిగిన రుణాలు, ఆర్థిక రంగానికి ఉన్న ప్రతికూల పరిస్థితులు, ద్రవ్యోల్బణం, భౌగోళిక, రాజకీయ అంశాలు, చైనాలో ఆర్థిక క్షీణత వంటి అంశాలపై చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్‌తో సీతారామన్ మంగళవారం భేటీఅయ్యారు. ఈ భేటీలో రుణ సమస్యలు, ఇతర అంశాలపై చర్చించారు. ఆర్థిక మంత్రితో మంచి చర్చలు జరిగాయి. జి20కి ప్రాతినిధ్యం వహిసుతన్న భారతదేశం రుణ సమస్యలు, క్రిప్టో సంబంధిత సవాళ్లపై పురోగతిని సాధిస్తోంది అని గోపీనాథ్ ట్వీట్ చేశారు.



# పెరిగిన విమాన ప్రయాణికుల రద్దీ


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** గత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానయాన పరిశ్రమ రికవరీ బాటలో పయనించిందని ప్రముఖ పరిశోధనా సంస్థ ఇక్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. గత యేడాది 60 శాతం వృద్ధితో పరిశ్రమలో ప్రయాణికుల రద్దీ 13.60 కోట్లకు పెరిగింది. అయినప్పటికీ, 14.15 కోట్లతో కరోనాకు ముందు నాటి కంటే 4శాతం కంటే తక్కువగా ఉందని ఇక్రా వెల్లడించింది. ఇక్రా తాజా గణాంకాల ప్రకారం, గత యేడాది మార్చితో ముగిసిన సంవత్సరంలో మొత్తం 8.52 కోట్ల మంది ప్రయాణికులు దేశీయ రూట్లలో ప్రయాణించారని భారత విమానయాన సంస్థలు తెలిపాయి. అలాగే ఈ యేడాది మార్చిలో దేశీయ విమాన ప్రయాణికుల రద్దీ 1.30



కోట్లుగా ఉంది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే ఇది 22శాతం అధికమని ఇక్రా వైస్ ప్రెసిడెంట్ సుప్రియో బెనర్జీ చెప్పారు. దేశీయ విమానయాన ప్రయాణికుల రద్దీ విషయంలో పరిశ్రమ మెరుగైన వృద్ధిని చూసినప్పటికీ, ఏవియేషన్ టర్బైన్ ఇంధనం ధరలుపెరగడం, అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి మారకం బలహీనపడడం వంటి సవాళ్లు పరిశ్రమను వెంటాడుతున్నాయని ఇక్రా అభిప్రాయపడింది. తమ ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదలకు అనుగుణంగా ఛార్జీల పెంపు ఉండేలా విమానయాన సంస్థలు చేస్తున్న ప్రయత్నాలు లాభదాయకతను పెంచేందుకు దోహదపడవచ్చని సుప్రియో బెనర్జీ పేర్కొన్నారు.

## ఆండ్రాయిడ్ యూజర్లకు కొత్త ఫీచర్

**ముంబై, ఏప్రిల్ 12:** ఆండ్రాయిడ్ పరికరాల కోసం గూగుల్ సరికొత్త ఫీచర్‌ను తీసుకొస్తోంది. ఫోన్లలో స్టోరేజ్ సమస్యకు పరిష్కారంగా 'ఆటో ఆర్కైవ్' అనే ఫీచర్‌ను తీసుకొస్తున్నట్లు తన బ్లాగ్ పోస్ట్‌లో గూగుల్ పేర్కొంది. ఈ ఫీచర్ వల్ల యూజర్లకు సంబంధించిన ఎలాంటి డేటా తొలగిపోదు. ఇది కేవలం తక్కువగా వాడిన యాప్‌ల డేటాను మాత్రమే ఆర్కైవ్ చేస్తుంది. ఆ యాప్‌లకు సంబంధించిన క్లౌడ్ ఐకాన్ ఫోన్‌లలో అలాగే ఉంటుంది. ఆటో ఆర్కైవ్ అనేది యాప్‌ను పూర్తిగా అన్‌ఇన్‌స్టాల్ చేయాల్సిన అవసరం లేకుండానే ఆండ్రాయిడ్ యూజర్లు తమ ఫోన్లు, ఇతర పరికరాల్లో స్టోరేజ్ స్పేస్‌ను ఖాళీ చేయడానికి రూపొందించిన కొత్త ఫీచర్. ఈ ఫీచర్‌ను యూజర్లు ఎంచుకుంటే వారి ఫోన్లు, ఇతర ఆండ్రాయిడ్ పరికరాల్లో



తక్కువగా వినియోగించే యాప్‌లు పాక్షికంగా తొలగిపోతాయి. దీంతో ఈ మేరకు స్టోరేజ్ స్పేస్ ఖాళీ అవుతుంది. అయితే తమకు సంబంధించిన ముఖ్యమైన డేటా తొలగిపోతుందని యూజర్లు కంగారు పడాల్సిన పనిలేదు. యూజర్ల డేటా, పాక్షికంగా తొలగించిన యాప్ ఐకాన్‌లు కూడా ఫోన్‌లో అలాగే ఉంటాయి. కాబట్టి ఒకవేళ యూజర్లు తొలగించిన యాప్‌ను మళ్లీ ఉపయోగించాలనుకున్నప్పుడు దాన్ని మరోసారి డౌన్‌లోడ్ చేసుకుని ఎక్కడి నుంచి యాప్ డేటా తొలగిపోయిందో తిరిగి అక్కడి నుంచి కొనసాగించవచ్చు. అయితే ఆ యాప్ గూగుల్ ప్లేస్టోర్ అందుబాటులో ఉన్నంతవరకే.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఎనిమిదో రోజూ లాభాల్లోనే ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఔషధ, ఆరోగ్య సంరక్షణ




రంగ షేర్లు రాణించాయి. ఉదయం సెన్సెక్స్ 60,180.20 వద్ద లాభాల్లో ప్రారంభమై, చివరికి 235.05 పాయింట్లు పెరిగి 60,392.77 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,759.55 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 90.10 పాయింట్లు పెరిగి 17,812.40 పాయింట్ల వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి, టిసిఎస్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎస్‌బిఐ, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, ఎల్‌అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మ్యాక్స్ హెల్త్‌కేర్ లిమిటెడ్ షేరు బుధవారం 5.87 శాతం పెరిగివ రూ.477.35 వద్ద నిలిచింది. నెస్లే ఇండియా 10 రూపాయల ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై 27 రూపాయల మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఈ షేరు 1.09 శాతం క్షీణించి 19,460 రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.